PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 44 సంచిక : 165 | విజయవాడ, శుక్రవారం 17 జనవరి 2025 | 8 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Friday 17 January 2025 | Rs

ప్రతి 3వ శనివారం 'స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్'

- 18న మైదుకూరులో ప్రారంభించనున్న సిఎం
- సిఎస్ విజయానంద్

2

సిపిఐ(ఎం) 24వ అఖిల భారత మహాసభ

లోగో ఆవిష్కరణ

7

భూములపై కార్పొరేట్ రాబందులు

• పాలసీల రెక్కల చప్పుడు • విజన్ 2047 లోగుట్టు

రాష్ట్రంలో భూములపై కార్పొరేట్ రాబందులు కన్నేశాయి. సర్కారు అండదండలతో భూములను దిగమింగడమే లక్ష్యంగా దుర్భిణీ వేసి గాలిస్తున్నాయి. ప్రభుత్వ, పోరంబోకు, ఊరుమ్మడి, అటవీ, చివరకు ఉప్పు భూములు, మడ అడవులను సైతం స్వాహా చేయడానికి సిద్ధమౌతున్నాయి. కొండలమీద గిరిజనులు, సముద్ర తీరాల్లోని మత్స్యకారులు, పల్లెసీమల్లోని వ్యవసాయదారులు, నగరాలు, పట్టణాల్లోని పేద,మధ్యతరగతి బడుగుజనం వీరంతా ఈ భూ యజ్ఞంలో సమిధలే! ఆర్థిక, పారిశ్రామిక, పర్యాటక, క్రీడలు... పేరేదైనా చివరన చేర్చే అభివృద్ధి అర్థం ఒక్కటే! అదే.. భూములను కొల్లగొట్టడం! అదాని, అంబానీల అడుగులకు మడుగులొత్తే నరేంద్రమోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వ కన్నుసన్నల్లో రాష్ట్రాన్ని, కార్పొరేట్ల పరం చేయడం!! నమ్మశక్యం కావడం లేదా...! అయితే రాష్ట్ర ప్రభుత్వం అట్టహాసంగా ప్రకటించిన పాలసీల రెక్కల చప్పుడు వినండి!!

స్వర్ణాంధ్ర @ 2047 విజన్ పాలసీలు పరిశీలన 1

వి. రాజ గోపాల్

'వెల్తీ, హెల్తీ, హ్యాపీ ఆంధ్ర' ...ఇది కేంద్ర ప్రభుత్వపు అడుగుజాడల్లో టిడిపి నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రకటించిన 'స్వర్ణాంధ్ర విజన్ 2047' డాక్యుమెంట్ లక్ష్యం! అయితే, 'వెల్తీ..హెల్తీ..హ్యాపీ' ఎవరికి దక్కనున్నాయన్నదే అసలైన ప్రశ్న! విజన్ డాక్యుమెంట్‌కు అనుబంధంగా విడుదల చేసిన వివిధ పాలసీలను పరిశీలిస్తే ప్రభుత్వం చెబుతున్న అభివృద్ధి సంగతేమో కానీ, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న భూములపైన కార్పొరేట్ల దృష్టి పడిందన్నది అర్థమవుతుంది.వారి కన్ను పడిన ప్రతి ఎకరాన్ని కట్టబెట్టడానికి ప్రభుత్వం జీ..హుజార్ అంటున్న విషయం స్పష్టమౌతుంది! పాలసీల అమలులో భాగంగా ఐదేళ్లలో భూ పందారాన్ని పూర్తిచేస్తారు! అభివృద్ధి అంటారా... అది 2047 నాటి మాట!!

ఎంత భూమి .....?

రాష్ట్రంలో పారిశ్రామిక అవసరాలకు ఎంత భూమి కావాలి? ఈ ప్రశ్నకు సమాధానం చెప్పడం కష్టం! రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ విషయమై స్పష్టత ఇవ్వడం లేదు. అయితే, 'ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ పాలసీ'లో ఇప్పటి వరకు ఎంత భూమి అందుబాటులో ఉందో ప్రభుత్వం వివరించింది. 'రాష్ట్రంలోని మూడు జాతీయ పారిశ్రామిక కారిడార్లు (విశాఖపట్నం-చెన్నై, చెన్నై-బెంగళూరు, హైదరాబాద్ బెంగళూరు)కు అదనంగా 20 క్లస్టర్లలో 14,093 ఎకరాల భూమి ఇప్పటికే అందుబాటులో ఉంది.' అని ఈ పాలసీలో ప్రభుత్వం పేర్కొంది. 'ఇది కాకుండా మరో 30 క్లస్టర్లకోసం 1.30 లక్షల ఎకరాల భూమిని గుర్తించాం. దీనిలో 54,781 ఎకరాలు పోర్టు ఆధారిత భూమి. మిగిలిన 75,683 ఎకరాలు పోర్టులతో సంబంధం ఉన్న లోతట్టు భూములు(హింటర్‌ల్యాండ్) అని ప్రభుత్వం పేర్కొంది. ఇలా గుర్తించిన భూమిలో 44,777 ఎకరాల భూమి ఇప్పటికే ప్రభుత్వ ఆధీనంలో ఉన్నట్లు పాలసీలో పేర్కొన్నారు.' ఇంతటితో కార్పొరేట్లకు భూ పందేరం ఆగిందనుకుంటే పొరపాటే! ఇవి పాక్షిక లెక్కలే! ఆ పాలసీలోనే ఇండస్ట్రియల్ పార్కు కోసం ప్రైవేటు వ్యక్తులు సొంతగా భూమిని సమకూర్చుకోవచ్చని పేర్కొంది. అలా సమకూర్చుకునే భూమికి అన్ని రకాల మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయడంతో పాటు, రాయితీలను ఇస్తామని పేర్కొంది. ఇలా ప్రైవేటు వ్యక్తులు సమకూర్చుకునే భూమికి ఎటువంటి పరిమితి పెట్టలేదు. పైగా 'సొంతగా సమకూర్చుకోవాలి' అని చెబుతున్నప్పటికీ ప్రభుత్వం నుండి అన్ని రకాల సహాయ,సహకారాలు లభిస్తాయన్నది బహిరంగ రహస్యమే! ఇప్పటికే రాష్ట్రంలో 211 ఇండస్ట్రియల్ పార్కులు ఉన్నాయి. వీటిలో అధికభాగం పారిశ్రామిక కార్యక్రమాలకు దూరంగానే ఉన్నాయి. వాటికి కొత్తగా ఏర్పాటు కానున్న పార్కులు అదనం! ఇది కాకుండా, టూరిజం, క్రీడలు, మారిటైమ్ వంటి పాలసీలకు అదనంగా భూమిని సేకరించాల్సిఉంది!

తీరంలో మిగిలేదేమిటి?

పోర్టులు, పోర్టు ఆధారిత పరిశ్రమల పేరుతో ప్రకటించిన 'మారిటైం పాలసీ' అమలు కోసం ఎంత భూమి అవసరమౌతుందన్న విషయం కూడా ప్రభుత్వం స్పష్టంగా చెప్పడం లేదు. నెల్లూరు జిల్లా రామాయపట్నం పోర్టు వద్ద 9 వేల ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే సేకరించింది. తాజాగా మరో 10 వేల ఎకరాలను సేకరించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఇదిగాక, భారత్ పెట్రోలియం కార్పొరేషన్‌కు 6 వేల ఎకరాలను కేటాయించనున్నారు. ఈ జిల్లాలో మిగతా 7లో

పి4తో గేమ్ ఛేంజ్

- మార్చి నుండి అమలు
- మిట్టల్ స్టీలు ప్లాంటుకు 7ఎంటిల ఇనుప గనులు
- 2047 నాటికి 2.74ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యం
- విలేకరుల సమావేశంలో చంద్రబాబు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పబ్లిక్-ప్రైవేట్-పీపుల్స్-పార్టనర్‌షిప్(పి 4) విధానం రాష్ట్రంలో గేమ్ ఛేంజర్‌గా మారుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. జిఎస్‌డిపి పై సచివాలయంలో గురువారం ఆయన సమీక్ష నిర్వహించారు. అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో తాను అమలు చేసిన పి3 (పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్) విధానం సంపదను సృష్టించడంలో గేమ్ ఛేంజర్‌గా నిలిచిందని, ఇప్పుడు ప్రజలను ఆర్థికంగా పైకి తేవడానికి పి4 గేమ్ ఛేంజర్ అవుతుందని అన్నారు. అత్యంత ధనికులుగా ఉన్నవారు పేదరికంలో ఉన్నవారిని నిరంతరం ఆదుకొని ఆర్థిక అసమానతలు తగ్గించాలని చెప్పారు. తొలిదశలో అత్యంత నిరుపేదలుగా ఉన్న 12 లక్షల మందికి పి4 విధానం అమలు చేస్తామని చెప్పారు. విశాఖపట్నంలో రానున్న మిట్టల్ స్టీల్ ప్లాంట్‌కు 12 నుంచి 14 మిలియన్ మెట్రిక్(ఎంటి) మిగతా 7లో

ఎనిమిదో వేతన సంఘం ఏర్పాటు

- రూ.3,985 కోట్లతో మూడో లాంచ్ ప్యాడ్
- కేంద్ర మంత్రివర్గం నిర్ణయాలు
- స్టీల్‌ప్లాంట్‌పై చర్చ!

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు ఎనిమిదో వేతన సంఘం ఏర్పాటుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. గురువారం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన కేంద్ర కేబినెట్ సమావేశమైంది. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ మంత్రివర్గ నిర్ణయాలను వెల్లడించారు. నరేంద్ర మోడీ నేతృత్వంలోని ప్రభుత్వం జనవరి 2016లో అమలులోకి తీసుకొచ్చిన 7వ వేతన సంఘం సిఫార్సులు ఈ ఏడాది డిసెంబర్ 31తో ముగియనున్నాయి. ఎనిమిదో వేతన సంఘం సిఫారసులు వచ్చే ఏడాది జనవరి 1 నుంచి అమలులోకి రావాల్సి ఉంది. వేతన సంఘం సిఫారసుల మేరకు ఉద్యోగులకు వేతనాలు పెరగాల్సి ఉంది. వేతనం సంఘం ఏర్పాటుకు కేంద్రం ఆమోదం తెలిపిన నేపథ్యంలో త్వరలోనే కమిషన్ ఛైర్మన్‌తోపాటు ఇద్దరు సభ్యులను నియమించనున్నది. ఉద్యోగులు, పెన్షనర్లు, ట్రేడ్ యూనియన్లు కేంద్ర ప్రభుత్వం ఎనిమిదో వేతన సంఘం కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నాయి. వచ్చే నెల ఒకటో తారీఖున కేంద్ర బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంటులో ప్రవేశపెట్టనున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే కేంద్ర కేబినెట్ సమావేశమైన పలు కీలక నిర్ణయాలు తీసుకుంది.

రూ.3,985 కోట్ల వ్యయంతో శ్రీహరికోటలో మూడో లాంచ్ ప్యాడ్ ఏర్పాటుకు అలాగే రోదసిలోకి మానవుడిని పంపే ప్రాజెక్టుకూ కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిందన్నారు. ఎన్‌జిఎల్‌వి రాకెట్లు భారీ శాటిలైట్లను కక్ష్యలోకి మోసుకెళ్లగల సామర్థ్యం కలిగివున్నాయని ఆయన తెలిపారు.

స్టీల్‌ప్లాంట్‌పై కేంద్ర మంత్రివర్గంలో చర్చ..!

వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌పై కేంద్ర మంత్రివర్గంలో చర్చ జరిగినట్లు తెలిసింది. స్టీల్‌ప్లాంట్ పునరుద్ధరణకు ఆర్థిక మద్దతు ఇచ్చే విషయమై చర్చ జరిగిందని, అది అప్పు రూపంలోనే ఇస్తారని తెలిపింది. అయితే, ఈ చర్చ గురించి కేంద్ర ప్రభుత్వం అధికారికంగా ఎటువంటి ప్రకటన చేయలేదు. మంత్రివర్గ నిర్ణయాలు వెల్లడించిన కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ దీనిపై మౌనం వహించారు. కేంద్ర ఉక్కు శాఖ మంత్రి కుమారస్వామి విలేకరుల సమావేశం పెట్టాలని మొదట అనుకున్నా, అది జరగలేదు. బహుశా శుక్రవారం ఆయన పత్రికా గోష్టి నిర్వహించవచ్చని విశ్వసనీయవర్గాల సమాచారం.

సిపిఎం నేత వి.జి.కె మూర్తి కన్నుమూత

- నేడు శ్రీకాకుళం రిమ్స్ ఆస్పత్రికి భౌతికకాయం అప్పగింత

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి

సిపిఎం శ్రీకాకుళం జిల్లా సీనియర్ నేత వి.జి.కె మూర్తి (74) గురువారం ఉదయం కన్నుమూశారు. ఈనెల 15వ తేదీన తీవ్ర అస్వస్థతకు గురికావడంతో కుటుంబసభ్యులు ఆయన్ను శ్రీకాకుళం నగరంలోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించారు. పరిస్థితి విషమించడంతో తుదిశ్వాస విడిచారు. శుక్రవారం రిమ్స్ వైద్య కళాశాలకు భౌతికకాయాన్ని అప్పగించనున్నారు. పార్టీ, ప్రజాసంఘాల నాయకులు సంతాపం తెలిపారు.

బీజాపూర్‌లో భారీ ఎన్‌కౌంటర్

- 12 మంది మావోయిస్టుల కాల్చివేత
- నెత్తురోడుతున్న దండకారణ్యం

కాంకేర్ : వరుస ఎన్‌కౌంటర్లతో దండకారణ్యం నెత్తురోడుతోంది. గురువారం ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లా ఉసూర్ బ్లాక్‌లోని పూజారి కాంకేర్, మరుద్‌బాక అడవుల్లో గురువారం చోటు చేసుకున్న భారీ ఎన్‌కౌంటర్‌లో ఇప్పటివరకు అందిన సమాచారాన్ని బట్టి 12 మంది మావోయిస్టులు చనిపోయారు. భద్రతా దళాల సిబ్బంది ఎవరూ గాయపడినట్లు సమాచారం లేదు. దక్షిణ బీజాపూర్ అడవుల్లో ఉదయం 9 గంటలకు మొదలైన ఎన్‌కౌంటర్ సాయంత్రం బాగా పొద్దుపోయేదాకా కొనసాగింది. అంతకు ముందు మందు పాతర పేలి ఇద్దరు జవాన్లు గాయపడ్డారు. ఈ ఘటన జరిగిన కాసేపటికే ఎన్‌కౌంటర్ చోటుచేసుకుంది. బీజాపూర్, తెలంగాణ సరిహద్దులోని మూడు జిల్లాల్లో భద్రతా బలగాలు ముమ్మరంగా గాలింపు చర్యలు (ఆపరేషన్) నిర్వహిస్తున్నాయి.

బీజాపూర్, దంతేవాడ, సుక్మా జిల్లాలకు చెందిన డిఆర్‌జి, కోబ్రా 204, 205, 206, 208, 210, సిఆర్‌పిఎఫ్ 229 బెటాలియన్‌ల సంయుక్త పోలీసులు వెయ్యి మంది అడవులను జల్లెడ పట్టారు. ఈ క్రమంలో మావోయిస్టులు ఎదురుపడగా ఇరువురి మధ్య భారీగా కాల్పులు జరిగాయి. ఘటన స్థలం నుంచి పెద్దఎత్తున ఆయుధాలు, పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నట్టు బస్తర్ ఐజి పి.సుందర్‌లాల్ తెలిపారు. 12 మంది మావోయిస్టులు మరణించారని, వారి మృతదేహాలు లభ్యమయ్యాయని ప్రకటించారు.

16 రోజుల్లోనే 26 మంది మృతి

ఈ నెలలోనే ఇప్పటివరకూ ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన వేర్వేరు ఎన్‌కౌంటర్లలో 26 మంది మావోయిస్టులు చనిపోయారు. ఈ నెల 3న గరియాబాద్ జిల్లాలో జరిగిన ఎదురుకాల్పుల్లో ఐదుగురు మావోయిస్టులు చనిపోయారు. 9న సుకుమా జిల్లా పాలగూడా ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు, 12న బీజాపూర్ జిల్లా మద్దెడు బందే పారాలో జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో ఐదుగురు మావోయిస్టులు హతమయ్యారు. ఇదిలా ఉంటే ఈ నెల 6న బీజాపూర్ జిల్లా నయమేడు అడవుల్లో భద్రత బలగాలు ప్రయాణం చేస్తున్న స్కార్పియో వాహనాన్ని మావోయిస్టులు భారీ మందు పాతర పెట్టి పేల్చడంతో 9 మంది పోలీసులు, డ్రైవర్ అక్కడికక్కడే మృతిచెందిన విషయం విదితమే. 2024లో ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన వేర్వేరు ఎన్‌కౌంటర్లలో 219 మంది మావోయిస్టులు మరణించారు.

ఆదాయం పెంచండి

- 'వనరుల' శాఖల అధికారులకు సిఎం ఆదేశం
- బడ్జెట్ ప్రతిపాదనలపైనా కసరత్తు

బంగారం ధర భగభగ

- 10 గ్రాముల ధర రూ.81,300

3

సైఫ్ అలీఖాన్‌పై కత్తితో దాడి

- గుర్తు తెలియని దుండగుడి చర్య
- నటుడికి ఆరుచోట్ల గాయాలు
- ప్రాణాపాయం లేదన్న వైద్యులు
- దర్యాప్తు కొనసాగిస్తున్న ముంబయి పోలీసులు

ముంబయి : బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్‌పై దాడి జరిగింది. ఒక గుర్తు తెలియని వ్యక్తి ముంబయిలోని నటుడి ఇంట్లోకి చొరబడి కత్తితో దాడి చేశాడు. ఈ ఘటనలో గాయపడిన సైఫ్‌ను చికిత్స కోసం ఆయన కుటుంబీకులు వెంటనే లీలావతి ఆస్పత్రికి తరలించారు. ఆయనకు చికిత్స జరిపిన వైద్యులు.. ఆయన క్షేమంగానే ఉన్నారని ప్రకటించారు. ఈ దాడి ఘటనపై సైఫ్ అలీఖాన్ టీమ్ ఒక అధికారిక ప్రకటనను విడుదల చేసింది.

పోలీసులు, కుటుంబీకుల సమాచారం ప్రకారం.. ముంబయిలోని బాంద్రాలో గల తన ఇంట్లో గురువారం తెల్లవారుజామున 2.30 గంటలకు ఈ ఘటన చోటు చేసుకున్నది. ఇంట్లోకి చొరబడిన ఆగంతకుడు దొంగతనానికి యత్నించాడు. ఇది గమనించిన సైఫ్ అడ్డుకునే ప్రయత్నం చేశారు. దీంతో ఆ దుండగుడు నటుడిపై దాడి చేసి అక్కడి నుంచి పారిపోయాడు. ఈ దాడిలో సైఫ్‌కు ఆరుచోట్ల కత్తి గాయాలయ్యాయి. ఈ విషయం గురించి తెలుసుకున్న పోలీసులు వెంటనే అక్కడికి చేరుకున్నారు. దుండగుడిని పట్టుకునేందుకు ఏడు బృందాలను ఏర్పాటు చేసినట్టు నగర పోలీసులు తెలిపారు. ముంబయి పోలీసులతోపాటు క్రైమ్ బ్రాంచ్ దర్యాప్తును సాగిస్తున్నాయి. దుండగుడిని అడ్డుకునే క్రమంలో సైఫ్‌కు గాయాలయ్యాయా? లేదా దుండగుడే కావాలని దాడి చేశాడా? అన్నదానిపై స్పష్టత రావాల్సి ఉన్నది.

రెండు చోట్ల లోతుగా గాయాలు

సైఫ్ శరీరంపై కత్తి పోట్లకు సంబంధించిన ఆరు గాయాలను వైద్యులు గుర్తించారు. రెండుచోట్ల లోతుగా గాయమైనట్లు తెలిపారు. దాడిలో మిగతా 7లో

పాత పద్ధతిలో పెన్ను, పేపర్‌తోనే!

- ఒకే రోజు, ఒకే షిఫ్ట్‌లో నీట్

న్యూఢిల్లీ : అండర్ గ్రాడ్యుయేట్ మెడికల్ కోర్సులకు నిర్వహించే నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రెన్స్ టెస్ట్ (నీట్)ను పెన్ను, కాగితం తరహాలోనే నిర్వహించనున్నట్లు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టిఎ) తెలియజేసింది. పైగా పరీక్ష ఒకే రోజు, ఒకే షిఫ్ట్‌లో నిర్వహిస్తామని కూడా వెల్లడించింది. అన్ని వైద్య సంస్థల్లో అండర్ గ్రాడ్యుయేట్ కోర్సులైన బిఎఎంఎస్, బియుఎంఎస్, బిఎస్ఎంఎస్‌ల్లో ప్రవేశాలకు నీట్ (యుజి) నిర్వహించబడుతుందని ఎన్‌టిఎ విడుదల చేసిన నోటిఫికేషన్ పేర్కొంది. జాతీయ హోమియోపతి కమిషన్ ఆధ్వర్యాన బిహెచ్ఎంఎస్ కోర్సులో ప్రవేశానికి కూడా నీట్ యుజి వర్తిస్తుందని పేర్కొంది. వీటికి తోడు 2025 సంవత్సరానికి సాయుధ బలగాలకు చెందిన మెడికల్ సర్వీసెస్ ఆస్పత్రుల్లో నిర్వహించే బిఎస్‌సి నర్సింగ్ కోర్సుల్లో ప్రవేశానికి ఎంఎన్ఎస్ (మిలటరీ నర్సింగ్ సర్వీస్) అభ్యర్థులు కూడా నీట్ యుజిలో అర్హత సాధించాల్సి వుంటుంది. నాలుగేళ్ల బిఎస్‌సి నర్సింగ్ కోర్సులో ఎంపికకు నీట్ యుజి స్కోర్లను ఉపయోగిస్తారు.

హిండెన్‌బర్గ్ మూత

- నాథన్ అండర్సన్ సంచలన నిర్ణయం
- లక్ష్యం పూర్తయ్యిందని ప్రకటన
- ఎవరికీ బెదరలేదని వెల్లడి
- 2017లో పది మందితో న్యూయార్క్‌లో ప్రారంభం
- అదానీ అక్రమాలను ఎండగట్టిన సంస్థ

న్యూఢిల్లీ : అదానీ గ్రూపు అక్రమాలు, డొల్ల కంపెనీలపై సంచలన రిపోర్ట్‌ను విడుదల చేసిన అమెరికన్ షార్ట్ సెల్లర్ రీసెర్చ్ సంస్థ హిండెన్‌బర్గ్ అనూహ్య నిర్ణయం తీసుకుంది. తమ సంస్థ కార్యకలాపాలను మూసివేస్తున్నట్లు హిండెన్‌బర్గ్ వ్యవస్థాపకుడు నాథన్ అండర్సన్ ఒక లేఖలో స్పష్టం చేశారు. దీనిని కంపెనీ అధికారిక వెబ్‌సైట్‌లో ఉంచారు. "గతేడాది నుంచి నేను నా కుటుంబం, స్నేహితులు, మా బృందంతో చర్చించి, హిండెన్‌బర్గ్ రీసెర్చ్ కార్యకలాపాలు మూసివేయాలని నిర్ణయం తీసుకున్నాను. మేము చేస్తోన్న పనులకు సంబంధించిన ఐడియాలు, లక్ష్యం పూర్తి కావటంతో ఈ నిర్ణయానికొచ్చాం. దీని వెనక ఎలాంటి బెదిరింపులు, ఆరోగ్య కారణాలు, వ్యక్తిగత అంశాలు లేవు" అని అండర్సన్ వివరించారు. తన బృందం మంచి స్థాయికి చేరుకునేందుకు సాయపడతానన్న ఆయన.. ఇక తన భవిష్యత్తు కార్యాచరణపై దృష్టి పెడతానని చెప్పారు.

హిండెన్‌బర్గ్ సంస్థను 2017లో పది మంది ఉద్యోగులతో అండర్సన్ ప్రారంభించారు. అమెరికాలోని న్యూయార్క్ కేంద్రంగా ఇది పని చేస్తోంది. ఆర్థిక రంగంలో మానవ నిర్మిత కృత్రిమ విపత్తులను గుర్తిస్తామని తెలిపింది. అప్పటి నుంచి ప్రపంచవ్యాప్తంగా పలు ప్రముఖ కంపెనీలలో జరిగే అవకతవకలు, మోసాలను గుర్తించటం, పెట్టుబడులు, రుణాలు, డెరివేటివ్‌లను మిగతా 7లో

నేడు కేబినెట్ సమావేశం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్ర మంత్రివర్గ సమావేశం నేడు (శుక్రవారం)జరగనుంది. సచివాలయంలో ఉదయం 11 గంటలకు ప్రారంభం కానున్న ఈసమావేశంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, అన్నదాత సుఖీభవ, ఇతర సంక్షేమ పథకాల అమలుపై చర్చించనున్నట్లు సమాచారం. రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు వచ్చిన పలు సంస్థలకు భూ కేటాయింపులు కూడా చేయనున్నట్లు అధికారులు వెల్లడించారు.

ఇన్‌క్యాప్ బోర్డు పునర్నియామకం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఆంధ్రప్రదేశ్ మౌలిక సదుపాయాల సంస్థ (ఇన్‌క్యాప్) బోర్డును పునర్ నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల (ఐ అండ్ ఐ) శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇన్‌క్యాప్ ఛైర్మన్‌గా ఐ అండ్ ఐ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి / ముఖ్య కార్యదర్శి, డైరెక్టర్లుగా ఇన్‌క్యాప్ విసి అండ్ ఎండి, రవాణా శాఖ, ఆర్థిక శాఖ స్పెషల్ సిఎస్‌లు / ముఖ్య కార్యదర్శులు, మారిటైం బోర్డు సిఇఒ, ఎపిఎడిసి ఎండి, ఎపిఎస్ఎఫ్ఎల్ ఎండి, ఐ అండ్ ఐ అదనపు కార్యదర్శి / సంయుక్త కార్యదర్శిలను నియమిస్తున్నట్లు పేర్కొన్నారు.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయింత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే..

స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ,
ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ,
అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి,
గుంటూరు జిల్లా - 522 501కు కానీ
editorprajasakthi@gmail.comకు పంపవచ్చు.

12వ వేతన కమిషన్‌ను నియమించాలి

- ఎపిటిఎఫ్ డిమాండ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ప్రభుత్వ ఉద్యోగులకు 12వ వేతన కమిషన్‌ను నియమించాలని ఎపిటిఎఫ్ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జి హృదయరాజు, ఎస్ చిరంజీవిలు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. కేంద్రప్రభుత్వం 8వ పే కమిషన్‌ను ఏర్పాటు చేసేందుకు నిర్ణయం తీసుకున్నందున రాష్ట్ర ప్రభుత్వం కూడా 12వ పిఆర్‌సి నియమించాలని వారు కోరారు. అది అమలయ్యే వరకు 30శాతం మధ్యంతర భృతిని ప్రకటించాలని డిమాండ్ చేశారు. 11వ పిఆర్‌సి గడువు 2023 జులై 1వ తేదితో ముగిసినా కొత్త కమిషన్ ఏర్పాటుకు మీనమేషాలు లెక్కించడం సరైంది కాదని పేర్కొన్నారు.

కామేపల్లి బెయిల్ కేసులో రఘురామకృష్ణరాజు పిటిషన్

ప్రజాశక్తి, అమరావతి

పోలీసు కస్టడీలో వేధింపులకు గురి చేశారన్న కేసుకు సంబంధించి అరెస్టు అయిన కామేపల్లి తులసి బాబుకు బెయిల్ మంజూరు చేసే విషయంలో తన వాదనలు కూడా వినాలని శాసనసభ డిప్యూటీ స్పీకర్ కనుమూరి రఘురామకృష్ణమరాజు హైకోర్టును ఆశ్రయించారు. అతనికి బెయిల్ మంజూరు చేస్తే సాక్ష్యాల తారుమారు, సాక్షులను బెదిరింపు, ప్రలోభాలకు గురిచేసే అవకాశం ఉందని పిటిషన్‌లో పేర్కొన్నారు. కాగా కామేపల్లి పిటిషన్‌పై శుక్రవారం హైకోర్టు విచారణ చేయనుంది.

పిజి వైద్య విద్య ప్రవేశాలకు నిబంధనలు మార్పు సబబే : హైకోర్టు

ప్రజాశక్తి, అమరావతి

రాష్ట్ర వైద్యశాఖలో సివిల్ అసిస్టెంట్ సర్జన్లుగా చేరిన వారికి పిజి వైద్య విద్యను అభ్యసించేందుకు వీలుగా నిబంధనలను మార్చుడాన్ని హైకోర్టు సమర్థించింది. పిజి మెడికల్ విద్య చదివేందుకు వీలుగా ఇన్ సర్వీస్ కోటా నిబంధనలను మార్పు చేస్తూ గతేడాది జులై 20న ప్రభుత్వం జిఒ 85ను జారీ చేసింది. ఇన్ సర్వీస్ కోటా కింద రిజర్వేషన్ సీటు పొందాలంటే నీట్ పిజి, సూపర్ స్పెషాలిటీ పరీక్ష నోటిఫికేషన్ జారీ అయ్యే నాటికి వయసు 50 సంవత్సరాలు మించకూడదంటూ నిబంధనలు సవరించారు. దీనిపై జోక్యం చేసుకునేందుకు హైకోర్టు నిరాకరించింది. పిజి కోర్సు పూర్తి చేశాక రాష్ట్రంలో పదేళ్ల పాటు సేవలు అందించాలనే నిబంధనను ఆమోదించింది. ఇన్ సర్వీసు కోటా ఒప్పందాన్ని ఉల్లంఘిస్తే జరిమానాను రూ.25 లక్షల నుంచి రూ.50 లక్షలకు పెంచడాన్ని సైతం సమర్థిస్తూ ప్రధానన్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, జస్టిస్ రావు రఘునందనరావు ధర్మాసనం ఇటీవల తీర్పు చెప్పింది వెలువరించింది. ఇన్ సర్వీస్ కోటాను తగ్గిస్తూ (వయో పరిమితి, సర్వీసు కాల వ్యవధి, జరిమానా మొత్తం పెంపు వంటి సవరణలు) రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జిఒ 85ను సవాల్ చేస్తూ మేదరమెట్ల ప్రైమరీ హెల్త్ సెంటర్లో సివిల్ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ జి.చిట్టిబాబు హైకోర్టులో వ్యాజ్యాన్ని వేశారు. దీనిపై హైకోర్టు, ఇన్ సర్వీసు కోటాను తగ్గించారన్న కారణంతో జిఒ 85ను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లను గతంలోనే కొట్టేసినట్లు హైకోర్టు గుర్తు చేసింది.

ప్రతి 3వ శనివారం

'స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్'

- 18న మైదుకూరులో ప్రారంభించనున్న సిఎం
- సిఎస్ విజయానంద్



ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో ప్రతి నెలా 3వ శనివారం 'స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్' కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ తెలిపారు. సచివాలయం నుంచి కలెక్టర్లతో గురువారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈ నెల 18వ తేదీన కడప జిల్లా మైదుకూరులో ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని చెప్పారు. ప్రతి నెలా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను ఆయన ఆదేశించారు. ఈ నెల నుంచి 12 నెలల పాటు నెలకో థీమ్‌తో ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ నెలలో న్యూ ఇయర్ - క్లీన్ స్టార్ థీమ్‌తోను, ఫిబ్రవరిలో సోర్సు - రిసోర్సు, మార్చిలో అవైడ్ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ - ప్రమోట్ రీయూజబుల్స్ వంటి థీమ్‌లను అమలు చేయాలన్నారు. కార్యక్రమ నిర్వహణలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖలు కీలక భూమిక పోషించాలని చెప్పారు. ఈ సమావేశంలో వర్చువల్‌గా పాల్గొన్న రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి నారాయణ మాట్లాడుతూ... క్యాంపెయిన్ మోడ్‌లో కార్యక్రమంపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. అందుకు తగ్గట్టుగా కలెక్టర్లు తగిన ఆదేశాలు జారీ చేయాలని సూచించారు. సమావేశంలో పిఆర్ అండ్ ఆర్డీ ముఖ్య కార్యదర్శి శశిభూషన్, సిఎం కార్యదర్శి ప్రద్యుమ్న, స్వచ్ఛాంధ్ర కార్పోరేషన్ ఎండి అనిల్ కుమార్ రెడ్డి, పురపాలక శాఖ కార్యదర్శి కన్నబాబు, పిఆర్ అండ్ ఆర్డీ కమిషనర్ కృష్ణ చైతన్య తదితరులు పాల్గొని ప్రసంగించారు.

గణతంత్ర దినోత్సవానికి విస్తృత ఏర్పాట్లు

విజయవాడలో ఈ నెల 26న నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు విస్తృత ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ అధికారులను ఆదేశించారు. సచివాలయం నుంచి ఈ అంశంపై సంబంధిత అధికారులతో వర్చువల్‌గా సమీక్షను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో ఈ నెల 26న ఉదయం 9 గంటలకు ప్రారంభమయ్యే ఈ వేడుకల్లో గవర్నర్ జస్టిస్ ఎస్ అబ్దుల్ నజీర్ ముఖ్యఅతిథిగా పాల్గొని జెండాను ఆవిష్కరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ కూడా విచ్చేసే ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తులు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు, ప్రజలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరవుతారని చెప్పారు. హాజరయ్యే ప్రముఖులతోపాటు ప్రతి ఒక్కరికీ తగిన సీటింగ్, ఇతర సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

గణతంత్ర దినోత్సవ వేడుకల నేపథ్యంలో రాజ్‌భవన్, హైకోర్టు, అసెంబ్లీ, సచివాలయం, ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం సహా ఇతర ముఖ్య భవనాలను విద్యుత్ దీపాలతో అలంకరించాలని సూచించారు. ముఖ్య కార్యదర్శి (పొలిటికల్) సురేష్ కుమార్ మాట్లాడుతూ... వివిధ శాఖల వారీగా చేపట్టాల్సిన ఏర్పాట్లును వివరించారు. స్టేడియం లోపల, వెలుపల బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ వంటి ఏర్పాట్లను పోలీసు శాఖ చేయాలన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు వీలుగా కనీసం 14 శాఖలకు సంబంధించిన శకటాల ప్రదర్శనకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమీక్షలో విజయవాడ ఎన్‌సిసి వింగ్ కమాండర్ ఎఎస్ రాథీ, ప్రోటోకాల్ డైరెక్టర్ మోహనరావు, అదనపు కార్యదర్శి కాళీకుమార్, సమాచార శాఖ అదనపు డైరెక్టర్ ఎల్ స్వర్ణలత తదితరులు ప్రత్యేక్షంగా పాల్గొన్నారు. ఇదే సమావేశంలో వర్చువల్‌గా ఐజి శ్రీకాంత్, రాజకుమారి, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశా, విజయవాడ పోలీసు కమిషనర్ రాజశేఖర్ తదితరులు హాజరయ్యారు.

ఏలూరు ఆస్పత్రిలో స్పెషాలిటీ చికిత్సలకు చర్యలు : మంత్రి నాదెండ్ల మనోహర్

ప్రజాశక్తి - ఏలూరు

రోగితో మాట్లాడుతున్న మంత్రి మనోహర్

రాబోయే రోజుల్లో ఏలూరు ప్రభుత్వ ఆస్పత్రిలో అన్ని ప్రాథమిక వైద్య సేవలతోపాటు స్పెషాలిటీ చికిత్స ఉండేలా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర పౌర సరఫరాల మంత్రి, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. ఏలూరు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని ఆయన గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. రోగులకు అందిస్తున్న వైద్య సేవలపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పలు రికార్డులను పరిశీలించారు. సకాలంలో రోగులకు వైద్యం అందికపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ సమయపాలన పాటించి రోగులకు సేవలందించాలని తెలిపారు. బ్లడ్‌బ్యాంక్‌ను పరిశీలించి బోర్డులో వివరాలు తప్పుగా ఉండటాన్ని గమనించి సంబంధిత సెంటర్ ఇన్‌ఛార్జిని మంత్రి నిలదీశారు. అనంతరం మంత్రి మనోహర్ విలేకరులతో మాట్లాడుతూ.. ఆస్పత్రిలో గుండెకు సంబంధించిన వైద్యుడిని నియమించేందుకు అన్ని చర్యలూ చేపడతామని తెలిపారు. ఆస్పత్రిలో సమస్యల పరిష్కారానికి చేపట్టాల్సిన చర్యలపై ప్రత్యేకంగా ఒక సమావేశం నిర్వహిస్తామని తెలిపారు.

ఏనుగు బీభత్సం

- పంటలు, ఇల్లు ధ్వంసం

ఏనుగు దాడిలో ధ్వంసమైన ఇల్లు

ప్రజాశక్తి- పలమనేరు (చిత్తూరు జిల్లా)

చిత్తూరు జిల్లా పలమనేరు రూరల్ మండలంలో ఏనుగు బీభత్సం సృష్టించింది. ఇందిరానగర్ గ్రామ సమీపంలోని పంట పొలాలను నాశనం చేయడంతోపాటు ఓ ఇంటిని ధ్వంసం చేసింది. స్థానికుల వివరాల మేరకు.. చంద్రయ్య అనే రైతు గుడియాత్తం రోడ్డు పక్కన ఉన్న తన వ్యవసాయ పొలానికి సమీపంలోనే ఇంటిని నిర్మించుకుని ఉంటున్నారు. గురువారం తెల్లవారుజామున ఓ ఏనుగు చంద్రయ్య పొలంలోని అరటి, కూరగాయల పంటలను ధ్వంసం చేసింది. అనంతరం పక్కనే ఉన్న ఇంటిపై దాడి చేసింది. భారీ శబ్దానికి ఇంట్లో ఉన్న వారంతా భయాందోళనకు గురై అక్కడి నుంచి తప్పించుకుని ప్రాణాలను కాపాడుకున్నారు. స్థానికులు వెంటనే అటవీశాఖ అధికారులకు సమాచారం తెలిపారు. అటవీ శాఖ అధికారులు భారీ శబ్దాలు చేస్తూ, బాణా సంచా పేల్చుతూ ఏనుగును అటవీ ప్రాంతంలోకి దారి మళ్లించారు. అనంతరం పంట, ఇంటి నష్టాన్ని పరిశీలించారు. ప్రభుత్వానికి నివేదికను పంపి ఆర్థిక సాయం అందేలా చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ ఏనుగులు తరచూ గ్రామాల్లోకి వస్తున్నాయని, పంటలతోపాటు ఆవులు, మేకలు వంటి జీవాలను సైతం తొక్కి చంపేస్తున్నాయని వాపోయారు. ఏనుగులు గ్రామాల్లోకి రాకుండా నివారణ చర్యలు చేపట్టాలని, సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని కోరారు.

ఐపిఎల్ స్థాయికి కోడి పందేలు

- వైసిపి నేత పోతిన మహేష్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

కూటమి ప్రభుత్వం సంక్రాంతి సంబరాలను ఆర్గనైజింగ్ క్రైమ్‌గా మార్చిందని వైసిపి నాయకులు పోతిన వెంకట మహేష్ అన్నారు. తాడేపల్లిలోని ఆ పార్టీ కేంద్ర కార్యాలయంలో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఐపిఎల్ మాదిరి అన్ని నియోజకవర్గాలలో కోడి పందేల ప్రీమియర్ లీగ్‌లు పెట్టారన్నారు. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న రాఘురామకృష్ణంరాజు కోడిపందాల్లో పాల్గొనడాన్ని తప్పుబట్టారు. మహిళా బౌన్సర్లను ఏర్పాటు చేసి విష సంస్కృతికి శ్రీకారం చుట్టారని చెప్పారు. భీమవరంలో క్యాసినో సెంటర్ పెట్టారని, రూ.1.25 కోట్లుతో ముహూర్తం పెట్టి మరీ కోడిపందెం ఆడించారన్నారు. ఈ విషయంపై సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ సమాధానం చెప్పాలని కోరారు. బరులకు టిడిపి, జనసేన నాయకులు ట్యాక్స్ కట్టించుకున్నారని తెలిపారు. గోదావరి జిల్లాలకు ధీటుగా కృష్ణా జిల్లాలో 320కిపైగా కోడి పందాల బరులు ఏర్పాటు చేశారని వెల్లడించారు.

పశ్చిమగోదావరి జిల్లా ఇరగవరం మండలం కొత్తపాడులో వైసిపి బరి వద్ద పందేలు నిర్వహించకుండా మోహరించిన పోలీసులు (ఫైల్‌ఫొటో)

పందేల మాటున ఆధిపత్య పోరు

ప్రజాశక్తి - పశ్చిమగోదావరి డెస్క్

గోదావరి జిల్లాల్లో మూడు రోజులపాటు యథేచ్ఛగా సాగిన కోడి పందేలు బుధవారం రాత్రి ముగిశాయి. ఈ సారి కోడి పందేల్లో ఆధిపత్య పోరు చోటుచేసుకోవడం చర్చనీయాంశంగా మారింది. గతంలో అధికార, ప్రతిపక్ష పార్టీల నేతలంతా ఒక తాటిపైకి వచ్చి అధికారులపై ఒత్తిళ్లు తీసుకొచ్చేవారు. బరుల నిర్వహణను సైతం పంచుకునేవారు. ఈ సారి దానికి భిన్నంగా సాగింది. రాజకీయ ప్రత్యర్థులను తమదారికి తీసుకొచ్చేందుకు దీనిని ఒక అవకాశంగా అధికారపార్టీ నేతలు వాడుకున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. దీనికి అంగీకరించని వారి బరుల్లో పందేలు జరగనీయకుండా అడ్డుకున్నారని చెబుతున్నారు. పశ్చిమగోదావరి జిల్లాలోని తణుకు నియోజకవర్గంలో ఇరగవరం మండలం కొత్తపాడులో చోటుచేసుకున్న ఘటనలే దీనికి ఉదాహరణ. ఇక్కడ కొన్ని బరులపట్ల చూసీ చూడనట్లు వ్యవహరించిన పోలీసులు మరికొందరు ఏర్పాటు చేసిన బరులను అడ్డుకున్నారు. దీంతో మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు రంగంలోకి దిగి రోడ్డుపై బైఠాయించారు. ఈ ఆందోళనతో ఆ రోజుకు అనుమతిచ్చిన పోలీసులు మరుసటిరోజైన మంగళవారం మళ్లీ అడ్డుకున్నారు. చివరకు ఆ గ్రామంలో రెండు గ్రూపులకు చెందిన బరులను నిలిపివేసేంతవరకు ఉద్రిక్త పరిస్థితులు కొనసాగాయి. ఇదే పరిస్థితి మరికొన్ని నియోజకవర్గాల్లోనూ కొనసాగింది.

కోడిపందేల ప్రోత్సాహకునిగా పేరుపొందిన ఒక ఒక నేత తన నియోజకవర్గంలో ప్రత్యర్థులు బరులు ఏర్పాటు చేయాలంటే తనను కలిసితీరాలని చెప్పినట్లు ప్రచారం జరుగుతోంది.

క్రీడా వికాసం ప్రభుత్వ లక్ష్యం

- ఎపి స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ రవినాయుడు, ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి (తిరుపతి జిల్లా)

క్రీడలు..క్రీడాకారుల వికాసానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తోందని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, ఎపి స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ రవినాయుడు తెలిపారు. తిరుపతి జిల్లా శ్రీకాళహస్తిలోని క్రీడావికాస కేంద్రాన్ని గురువారం పున్ణప్రారంభించారు. క్రీడావికాస కేంద్రంలో ఏర్పాటు చేసిన బ్యాడ్మింటన్, యోగా హాల్, మల్టీపర్పస్ జిమ్, క్రీడాపరికరాలను వినియోగంలోకి తెచ్చారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి, రవినాయుడు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా అసంపూర్తిగా నిలిచిపోయిన క్రీడా వికాస కేంద్రాన్ని క్రీడాకారులు వినియోగించుకోలేదని తెలిపారు. తాము పరిశీలించిన తక్షణమే ఈ కేంద్రాన్ని వినియోగంలోకి తీసుకొచ్చే విధంగా చర్యలు తీసుకున్నామని చెప్పారు. క్రీడాంధ్రప్రదేశ్ లక్ష్యంగా ఎపి స్పోర్ట్స్ పాలసీని అమలు చేస్తున్నామనీ, ప్రభుత్వ ఉద్యోగాల్లో స్పోర్ట్స్ కోటాను 2 నుంచి 3 శాతానికి పెంచామని తెలిపారు. 2027లో రాష్ట్రంలో జాతీయ క్రీడలు నిర్వహించే దిశగా ప్రభుత్వం కసరత్తు చేస్తోందని వివరించారు.

ఘనంగా ఎన్‌టిఆర్ వర్ధంతి

- టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

టిడిపి వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు 29వ వర్ధంతి కార్యక్రమాన్ని ఈ నెల 28వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నిర్వహించాలని టిడిపి రాష్ట్రఅధ్యక్షులు పల్లా శ్రీనివాస్ యాదవ్ పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. వర్ధంతి రోజు సేవా కార్యక్రమాలు, రక్తదాన శిబిరాలు నిర్వహించాలని కోరారు.

గ్రీవెన్స్ జాబితా విడుదల

టిడిపి కార్యాలయంలో గ్రీవెన్స్ నిర్వహించనున్న మంత్రులు, నాయకుల జాబితాను పార్టీ కార్యాలయం గురువారం విడుదల చేసింది. ఈ నెల 17 నుంచి 25వ తేది వరకు గ్రీవెన్స్ నిర్వహించి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించే వారి పేర్లను ప్రకటించింది.

కోటి దాటిన టిడిపి సభ్యత్వం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

నందమూరి తారకరామారావుతో మొదలైన టిడిపి ప్రయాణం నేడు కోటి మంది సభ్యులతో అతిపెద్ద కుటుంబంగా మారిందని ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్ తెలిపారు. టిడిపి సభ్యత్వం 1,00,52,598కు చేరుకున్న సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి ఆయన గురువారం ఒక లేఖ రాశారు. సభ్యత్వం స్వీకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ గ్రామాన పండుగలా నిర్వహించారని వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్‌తో పాటు తెలంగాణ, అండమాన్‌తో సహ అనేక ప్రాంతాల్లోని తెలుగువారు, ప్రవాసాంధ్రులు కూడా సభ్యత్వ నమోదులో భాగస్వాములయ్యారని పేర్కొన్నారు. గత రికార్డులు తిరగరాస్తూ కోటి సభ్యత్వాలతో సరికొత్త చరిత్ర సృష్టించారని తెలిపారు. 11 నియోజకవర్గాల్లో లక్ష సభ్యత్వాల మార్కును, 105 నియోజకవర్గాల్లో 50 వేల సభ్యత్వాల మార్కును దాటాయని వెల్లడించారు. పార్టీ కార్యకర్తల సంక్షేమ నిధి సమన్వయకర్తగా కూడా బాధ్యతలు నిర్వహిస్తున్న ఆయన ఇప్పటివరకు 2,500 మందికి పైగా కార్యకర్తల పిల్లల చదువులకు సహాయం అందించామని తెలిపారు.

లారీ ఢీకొని తండ్రీ కొడుకు మృతి

ప్రజాశక్తి - పార్వతీపురం రూరల్

మృతి చెందిన రాంబాబు, మోక్షిత్ (ఫైల్)

పండగపూట విషాదం నెలకొంది. రోడ్డు ప్రమాదంలో తండ్రి, కొడుకు ప్రాణాలు కోల్పోయారు. ఈ సంఘటన పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రమైన నర్సిపురం-మరిపివలస మధ్య రహదారిపై గురువారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జియ్యమ్మవలస మండలం అల్లువాడకు చెందిన లోలుగు రాంబాబు 108 వాహనంలో అత్యవసర వైద్య సహాయకుడిగా పనిచేస్తున్నారు. రామభద్రపురం మండల కేంద్రంలో నివాసముంటూ బాడంగిలో విధులు నిర్వహిస్తున్నారు. సంక్రాంతి పండుగకు తన సొంతూరైన అల్లువాడకు తన భార్య, ఇద్దరు కుమారులతో కలిసి వెళ్లారు. పండుగ అనంతరం రామభద్రపురానికి ద్విచక్ర వాహనంపై తిరుగు ప్రయాణమయ్యారు. పార్వతీపురం మండలం నర్సిపురం దాటిన తర్వాత అధిక లోడుతో వెళ్తున్న లారీ రాంబాబు ప్రయాణిస్తున్న బైక్‌ను ఓవర్‌టేక్ చేస్తూ ఢీకొంది. ఈ ప్రమాదంలో రాంబాబు (42), ఆయన కుమారుడు మోక్షిత్ (6) లారీ చక్రాల కింద చిక్కుకొని అక్కడికక్కడే మృతి చెందారు. ఈ ప్రమాదంలో రాంబాబు భార్య, చిన్న కుమాడికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు క్షతగాత్రులను ప్రభుత్వాసుపత్రికి తరలించారు. రూరల్ సిఐ గోవిందరావు ఘటనా స్థలానికి చేరుకొని కేసు దర్యాప్తు చేస్తున్నారు.

దీక్షలనుద్దేశించి మాట్లాడుతున్న రెడ్డి వెంకటరావు

ప్రభుత్వ రంగ సంస్థల ప్రయివేటీకరణకు మోడీ కంకణం

- డిఫెన్స్ కో-ఆర్డినేషన్ కమిటీ నాయకులు రెడ్డి వెంకటరావు

ప్రజాశక్తి- కలెక్టరేట్ (విశాఖపట్నం)

దేశంలోని అన్ని ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటీకరించేందుకు ప్రధాని నరేంద్ర మోడీ కంకణం కట్టుకున్నారని డిఫెన్స్ కో-ఆర్డినేషన్ కమిటీ నాయకులు రెడ్డి వెంకటరావు విమర్శించారు. స్టీల్‌ప్లాంట్, ఇతర ప్రభుత్వ రంగ సంస్థల ప్రయివేటీకరణను వ్యతిరేకిస్తూ జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద కార్మిక సంఘాల జెఎసి ఆధ్వర్యాన చేపట్టిన దీక్షలు గురువారం నాటికి 1388వ రోజుకు చేరాయి. ఈ దీక్షా శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడుతూ తెల్లారితే దేశం, దేశభక్తి అని ప్రగాల్భాలు పలికే మోడీ.. ఆఖరికి రక్షణ రంగాన్ని కూడా ప్రయివేటీకరించడానికి పూనుకున్నారని తెలిపారు. ఉక్కు ప్రయివేటీకరణ ప్రకటన వచ్చినప్పటి నుంచి నిర్విరామంగా కార్మిక, రైతు, ప్రజా సంఘాలు విశాఖ ఉక్కు రక్షణ పోరాటంలో పాల్గొంటున్నాయని తెలిపారు. మోడీ ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సృష్టించినా స్టీల్‌ప్లాంట్‌కు సొంత గనులు కేటాయించి సెయిల్‌లో విలీనం చేసి, కార్మికులకు బకాయి జీతాలు చెల్లించేంతవరకు ఈ పోరాటం కొనసాగుతుందని స్పష్టంచేశారు.

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె లోకనాథం మాట్లాడుతూ విశాఖ ఉక్కు పోరాటంలో భాగంగా ఈ నెల 19వ తేదీన పాత గాజువాకలో చేపట్టే నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ సెక్టర్ కో-ఆర్డినేషన్ కమిటీ నాయకులు కుమారమంగళం, డిఫెన్స్ యూనియన్ నాయకులు గోపాలకృష్ణ, జగన్నాథం, ప్రజానాట్యమండలి సీనియర్ నాయకులు ఎన్‌వి రమణ, జివిఎంసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు గొలగాని అప్పారావు, జివిఎన్ చలపతి, కె కుమారి, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రిని కలిసిన క్రికెటర్ నితీష్‌కుమార్ రెడ్డి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

టీమిండియా క్రికెట్ ప్లేయర్ కె నితీష్‌కుమార్ రెడ్డి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును కలిశారు. ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు(ఎసిఎ), విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్, రాజ్యసభ సభ్యులు సానా సతీష్‌లతో కలిసి గురువారం సచివాలయంలో సిఎంను ఆయన కలిశారు. ఎసిఎ తరపున నితీష్‌కు చంద్రబాబు రూ.25లక్షల చెక్కును అందించారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున త్వరలో ఇంటి స్థలం కేటాయిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎసిఎ ఉపాధ్యక్షులు పి వెంకటరామ ప్రశాంత్, కోశాధికారి దండమూడి శ్రీనివాస్, కౌన్సిలర్ దంతు గౌరు విష్ణుతేజ్, కె ముత్యాల రెడ్డి పాల్గొన్నారు.

డిజిటలైజేషన్ పున్ణప్రారంభించాలి

- ఎపి వక్ఫ్‌బోర్డు ఛైర్మన్ అబ్దుల్ అజీజ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

వక్ఫ్ బోర్డు డిజిటలైజేషన్ ప్రక్రియను పున్ణప్రారంభించాలని ఎపి వక్ఫ్ బోర్డు ఛైర్మన్ అబ్దుల్ అజీజ్ ఎపి ఆన్‌లైన్ అధికారులను కోరారు. గత వైసిపి ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడంతో ఈ ప్రక్రియ నిలిచిపోయిందన్నారు. గురువారం విజయవాడలోని వక్ఫ్‌బోర్డు కార్యాలయం నుంచి ఎపి ఆన్‌లైన్ అధికారులతో వర్చువల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గతంలో అభివృద్ధి చేసిన అసెట్, లీగల్, లీజు, రెంట్, ఈ టెండరింగ్, గవర్నమెంట్ పథకాల మాడ్యూల్స్ గురించి చర్చించారు. వాటిని మరింత అభివృద్ధి చేసి జిఐఎస్/జిపిఎస్ మ్యాపింగ్ సౌకర్యం కల్పించి వక్ఫ్ ఆస్తులకు జియో ఫెన్సింగ్ చేసే అవకాశం కల్పించాలని కోరారు. పాత బకాయిల విషయంలో సిఎం చంద్రబాబుతో చర్చించనున్నట్లు తెలిపారు. ఈ సమీక్షలో వక్ఫ్ బోర్డు సిఇఒ అబ్దుల్ ఖాదిర్, తదితరులు పాల్గొన్నారు.

లక్షద్వీప్‌లో శిక్షణకు వెళ్లి గుండెపోటుతో ఐఎఫ్ఎస్ అధికారి మృతి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

శిక్షణ కోసం లక్షద్వీప్‌కు వెళ్లిన అటవీ శాఖ ప్రధాన సంరక్షణ అధికారి(పిసిసిఎఫ్)((బడ్జెట్)) రమేష్‌కుమార్ సుమన్ గుండెపోటుతో గురువారం అక్కడే మృతి చెందారు. ఈ విషయం తెలియడంతో అధికారవర్గాలు దిగ్భ్రాంతికి గురయ్యాయి. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సిఎం ఆదేశాలతో ఆయన మృత దేహాన్ని రాష్ట్రానికి తీసుకువచ్చేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. 1993 ఐఎఫ్ఎస్ బ్యాచ్‌కు చెందిన రమేష్ అటవీశాఖలో వివిధ స్థాయిల్లో పనిచేశారు. ఉమ్మడి రాష్ట్రంలో దేవాదాయ శాఖ డిప్యూటీ సెక్రటరీగా, విభజన తరువాత ఎపి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఎండిగా కూడా పనిచేశారు. ప్రస్తుతం పిసిసిఎఫ్‌తో పాటు మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక కార్యదర్శిగా కూడా ఆయన బాధ్యతలు నిర్వహిస్తున్నారు. రమేష్‌కుమార్ అంకిత భావంతో రాష్ట్రప్రభుత్వంలో 32 ఏళ్లుగా ఆదర్శవంతంగా సేవ చేశారని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. ఆయన కుటుంబానికి రాష్ట్రప్రభుత్వం తోడుగా ఉంటుందని తెలిపారు.

విశాఖలో నేడు ఎపిఇఆర్‌సి సలహామండలి కమిటీ భేటీ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి(ఎపిఇఆర్‌సి) రాష్ట్ర సలహా మండలి కమిటీ(ఎస్‌ఎసి) సమావేశం శుక్రవారం విశాఖపట్నంలో జరగనుంది. ఎపిఇఆర్‌సి క్యాంపు కార్యాలయంలో జరగనున్న ఈ సమావేశంలో ఛైర్మన్ ఠాకూర్ రామసింగ్‌తో పాటు 18 మందితో కొత్తగా ఏర్పాటైన కమిటీ సభ్యులు, విద్యుత్ పంపిణీ సంస్థల సిఎండిలు పాల్గొంటారు. విద్యుత్ రంగ అభివృద్ధికి అవసరమైన సూచనలు, సలహాలు సభ్యులు ఈ సమావేశంలో అందజేస్తారు.

ఇసుక టెండర్లలో బాహాబాహీ

- టిడిపి ప్రజాప్రతినిధుల అనుచరుల హల్‌చల్

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

కడప జిల్లాలోని ఇసుకరీచ్‌ల టెండర్ల దాఖలు వ్యవహారంలో అధికార పార్టీకి చెందిన ప్రజాప్రతినిధుల అనుచరుల మధ్య ఘర్షణ వాతావరణం చోటుచేసుకుంది. పులివెందుల నియోజకవర్గ పరిధిలోని చక్రాయపేట మండలంలోని గండికొవ్వూరు, రాజంపేట నియోజకవర్గ సిద్ధవటం మండల పరిధిలోని గుండ్లామూల ఇసుక రీచ్‌లకు ఆఫ్‌లైన్‌లో గనులశాఖ టెండర్లు పిలిచింది. ఇసుక రీచ్‌ల టెండర్లలో పాల్గొనేందుకు పులివెందులకు చెందిన ఎమ్మెల్సీ, మాజీ ఎమ్మెల్సీ అనుచరులు అలాగే కడప, కమలాపురం ఎమ్మెల్యేల అనుచరులు వచ్చారు. రెండు రీచ్‌లకు టెండర్లు దాఖలు చేసేందుకు మాజీ ఎమ్మెల్సీ బి.టెక్ రవి అనుచరులు పెద్దఎత్తున టెండర్ గదిలోకి చొచ్చుకుపోయారు. అనంతరం గదిలోకి ఎవ్వరూ రాకుండా తలుపులు మూసివేసేందుకు ప్రయత్నించారు. ఇదే సమయంలో కడప, కమలాపురం నియోజకవర్గ ప్రజాప్రతినిధుల, సిద్ధవటం మండలానికి చెందిన జనసేన నాయకులు పెద్దఎత్తున కార్యాలయం లోపలికి వెళ్లేందుకు చొచ్చుకువచ్చారు. దీంతో ఘర్షణ వాతావరణం నెలకొంది. ఇసుక రీచ్‌ల టెండర్ల దాఖలు వ్యవహారం దాదాపుగా స్తంభించిపోయింది. పోలీసుల రంగప్రవేశం అనంతరం వ్యవహారం కొలిక్కి వచ్చింది.కలెక్టర్ ఆదేశాల ప్రకారం తదుపరి షెడ్యూలు ప్రకారం వెళ్తామని గనులశాఖ డిడి పేర్కొన్నారు.

పాకల తీరంలో నలుగురు గల్లంతు

మృతదేహాల వద్ద విలపిస్తున్న కుటుంబ సభ్యులు

- మూడు మృతదేహాలు వెలికితీత
- మరొకరి కోసం గాలింపు

ప్రజాశక్తి-శింగరాయకొండ (ప్రకాశం జిల్లా)
సముద్రతీరానికి వచ్చిన పర్యాటకులను అలల రాకాసి కబళించింది. ఒక్కసారిగా వచ్చిన అలలకు నలుగురు గల్లంతయ్యారు. వీరిలో ముగ్గురి మృతదేహాలను వెలికి తీశారు. వీరికి కూతవేటు దూరంలోనే ఓ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ గల్లంతయ్యారు. ఈ ఘటన ప్రకాశం జిల్లా శింగరాయకొండ మండలం, పాకల తీరంలో జరిగింది.

పొన్నలూరు మండలం, శివన్నపాలెం గ్రామానికి చెందిన నాసిన మాధవ (26), ఆయన సతీమణి నవ్య, మాధవ సోదరి నాసిన జోషిక (16), మాధవ బంధువు కొండా బత్తిన యామిని (19) కలిసి సరదాగా పాకల సముద్ర తీరానికి వచ్చారు. నలుగురూ సముద్రం ఒడ్డున ఆడుకుంటుంగా అలల తాకిడికి ఒక్కసారిగా కొట్టుకుపోయారు. వీరిలో మాధవ, జోషిక, యామిని అక్కడికక్కడే మృతిచెందారు. మాధవ సతీమణి నవ్యను మెరైన్ పోలీసులు, మత్స్యకారులు కాపాడారు. ముగ్గురి మృతదేహాలను కందుకూరు ఏరియా ఆసుపత్రికి తరలించారు.

పెళ్లయిన మూడు నెలలకే..

పొన్నలూరు మండలం, శివన్నపాలెం గ్రామానికి చెందిన నాసిన మాధవ (26), ఆయన సతీమణి నవ్యకు వివాహమై మూడు నెలలైంది. సంక్రాంతి సందర్భంగా మాధవ దంపతులు శివన్నపాలెం గ్రామం నుంచి అత్తగారి ఊరైన కొల్లగుంట గ్రామానికి వచ్చారు. సరదాగా సముద్ర తీరానికి వెళ్లారు.కళ్ల ముందే భర్తను కోల్పోవడంతో నవ్య కన్నీటి పర్యంతమయ్యారు.

కూతవేటు దూరంలోనే..

ఈ నలుగురు గల్లంతైన ప్రాంతానికి కూత వేటు దూరంలోనే సముద్రంలో మునుగుతున్న శింగరాయకొండ గ్రామపంచాయతీలోని శ్రీరాంనగర్‌కు చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి తమ్మిశెట్టి పవన్ (21) అలల తాకిడికి కొట్టుకుపోయారు. గల్లంతైన వ్యక్తి ఆచూకీ కోసం పోలీసులు, మత్స్యకారులు గాలిస్తున్నారు. మంత్రి బాల వీరాంజనేయ స్వామి, ఒంగోలు ఎస్‌పి ఎ ఆర్ దామోదర్, ఒంగోలు ఆర్‌డిఒ ప్రసన్నలక్ష్మి, ఒంగోలు డిఎస్‌పి రాయపాటి శ్రీనివాసరావు ఘటనాస్థలికి చేరుకుని వివరాలు అడిగి తెలుసుకున్నారు.

భౌతికకాయానికి నివాళులర్పిస్తున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు లోకనాథం, తదితరులు

విజికె మృతి కమ్యూనిస్టు ఉద్యమాలకు తీరని లోటు

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి
సిపిఎం సీనియర్ నేత విజికె మూర్తి మృతి కమ్యూనిస్టు ఉద్యమాలకు తీరని లోటని పలువురు నాయకులు పేర్కొన్నారు. ఆయన మృతికి సంతాపం వ్యక్తం చేసి, కుటుంబసభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మూర్తి మరణం అభ్యుదయ ఉద్యమాలకు తీరని లోటు అని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి. రాఘవులు, కేంద్ర కమిటీ సభ్యులు ఎస్. పుణ్యవతి, రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై. వెంకటేశ్వరరావు, బి.తులసీదాస్, పూర్వ రాష్ట్ర కార్యదర్శి పి మధు, అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బి. వెంకట్, ఎంబివికె బాధ్యులు పి మురళీకృష్ణ , పాటూరు రామయ్య పేర్కొన్నారు.

విజికె మూర్తి 1972లో ఎల్ఐసిలో ఉద్యోగిగా చేరారు. 1985లో సిపిఎం సభ్యుడిగా చేరారు. 1992లో సిఐటియు జిల్లా వ్యవస్థాపక అధ్యక్షునిగా పనిచేశారు. 1991లో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులుగా బాధ్యతలు నిర్వర్తించారు. జ్యూట్, శ్యామ్‌పిస్టన్స్ కార్మికుల సుదీర్ఘ పోరాటాల్లో కీలకపాత్ర పోషించారు. ఆయన మరణించే నాటికి గరిమెళ్ళ విజ్ఞాన కేంద్రం అధ్యక్షునిగా, ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక ఉపాధ్యక్షులుగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. విజికె మొదటి భార్య లక్ష్మి 1991లో మరణించారు. తర్వాత ప్రసూనాంబను వివాహం చేసుకున్నారు. ఆయనకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. మూర్తి రెండు కళ్లను రెడ్‌క్రాస్‌కు దానం చేశారు. మరణాంతరం తన భౌతికకాయాన్ని బోధన, పరిశోధన నిమిత్తం రిమ్స్‌కు ఇవ్వాలన్న ఆయన కోరిక మేరకు కుటుంబసభ్యులు శుక్రవారం అప్పగించనున్నారు. కత్తెరవీధిలోని ఆయన నివాసం వద్ద శుక్రవారం ఉదయం ఎనిమిది గంటలకు సంతాప సభ, అనంతరం రిమ్స్ కళాశాల వరకు ప్రదర్శనగా వెళ్లి భౌతికకాయాన్ని అప్పగించనున్నారు. పార్టీ, కార్మిక, ఉద్యోగ, ప్రజాసంఘాల నాయకులు, కవులు, రచయితలు తదితరులు వి.జి.కె మూర్తి భౌతికకాయానికి నివాళులర్పించారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.లోకనాథం, సిఐటియు రాష్ట్ర కార్యదర్శి ఆర్.కె.ఎస్ కుమార్, సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి.కృష్ణమూర్తి, కె.మోహనరావు, జి సింహాచలం, పి. తేజేశ్వరరావు, నాయకులు కె.శ్రీనివాసు, ఎం.ప్రభాకరరావు, కె.నాగమణి, ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక ప్రధాన కార్యదర్శి ఎ.అజ శర్మ, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి జి.గిరిధర్, జామియా మసీదు చైర్మన్ ఖాన్, కథానిలయం కార్యదర్శి దాసరి రామచంద్రరావు, రచయితలు అట్టాడ అప్పలనాయుడు, చింతాడ తిరుమలరావు, కంచరాన భుజంగరావు తదితరులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

విహార యాత్రలో విషాదం

- మినీ ట్రావెల్ బస్సు అదుపు తప్పి ఇద్దరు మృతి
- 26 మందికి గాయాలు

ప్రజాశక్తి - ప్రత్తిపాడు (కాకినాడ జిల్లా)
విహార యాత్రలో విషాదం చోటు చేసకుంది. మినీ ట్రావెల్ బస్సు అదుపు తప్పి ఇద్దరు మృతి చెందగా 26 మందికి గాయాలైన సంఘటన కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ఒమ్మంగి వద్ద గురువారం చోటు చేసుకుంది. గాయపడిన వారిలో నలుగురు చిన్నారులు ఉన్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కాకినాడ రూరల్ మండలం తూరంగి గ్రామానికి చెందిన కోమాకుల శ్రీనివాసరావుకు ముగ్గురు కుమార్తెలు వరలక్ష్మి, శిరీష, అంజలి ఉన్నారు. ముగ్గురు కుమార్తెలు తమ భర్తలు, పిల్లలతో కలిసి సంక్రాంతి పండుగకు పుట్టింటికి వచ్చారు. పండుగ అనంతరం అందరూ కలిసి ఓ మినీ వ్యాన్‌లో దారపల్లి జలపాతానికి బయలుదేరారు. ఒమ్మంగి గోపాలుడు చెరువు మలుపు వద్దకు వచ్చేసరికి వ్యాను అదుపు తప్పి కాలువలోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో వ్యానులో ఉన్న శ్రీనివాసరావు భార్య చంద్రావతి (45), బంధువు బత్తిన లక్ష్మి సురేఖ (19) అక్కడికక్కడే మృతి చెందారు. వాహన డ్రైవర్ డొక్కాడ రాంబాబుతోపాటు 26 మందికి గాయాలయ్యాయి. స్థానికులు వీరిని కాకినాడలోని ఒక ప్రయివేటు ఆస్పత్రికి తరలించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. సిహెచ్‌సిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ పరామర్శించారు. ప్రత్తిపాడు ఎస్ఐ లక్ష్మీకాంతం కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రమాదానికి గురైన వ్యాన్

నా కూతురితో సంక్రాంతి చేసుకోనివ్వలేదు

- మంచు మనోజ్

ప్రజాశక్తి - రామచంద్రాపురం (చంద్రగిరి)
'సంక్రాంతి పండుగకు ఇంటికి రానివ్వలేదు.. ఇంట్లోకి వెళ్లకుండా.. నా కూతురితో సంక్రాంతి చేసుకోనీకుండా అడ్డుకున్నారు' అని సినీ హీరో మంచు మనోజ్ వాపోయారు. మంచు మనోజ్ గురువారం చంద్రగిరి పోలీసు స్టేషన్‌కు వెళ్లారు. తిరుపతిలోని మోహన్‌బాబు యూనివర్సిటీ వద్ద బుధవారం చోటుచేసుకున్న పరిణామాలపై డిఎస్‌పి ప్రసాద్‌రావు, సిఐ సుబ్బరామిరెడ్డిని కలిసి ఫిర్యాదు చేశారు. తనతోపాటు తన భార్య మౌనికపైనా గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. అనంతరం పోలీసు స్టేషన్ వద్ద మౌనికతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రతి ఏడాదీ వచ్చినట్లే ఈ ఏడాదీ సంక్రాంతి పండక్కి వచ్చానని, అయితే సొంతూరులో సంక్రాంతి జరుపుకునే అదృష్టాన్ని తనకు దూరం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తన కుటుంబ సమస్యను పరిష్కరించాలని సిఎం చంద్రబాబునాయుడును గానీ, మంత్రి నారా లోకేష్‌నుగానీ, ఎమ్మెల్యే పులివర్తి నానిని తాను అడగలేదన్నారు. మర్యాదపూర్వకంగానే లోకేష్‌ను కలిశానని తెలిపారు. తన కుటుంబంలో కూర్చుని మాట్లాడుకుంటే సర్దుకుపోయే సమస్యలు మాత్రమే ఉన్నాయని చెప్పారు. తన ఫొటోలు ఉన్న ఫ్లెక్సీలను తొలగించడం ఏంటని ప్రశ్నించారు. తనపై తప్పుడు ఫిర్యాదు చేశారని మండిపడ్డారు. ప్రెస్‌మీట్‌లో మాట్లాడుతుండగా మనోజ్‌కు కడుపు నొప్పి రావడంతో ఇబ్బంది పడ్డారు. మంచు మనోజ్ అనుచరులు పళణి, వినాయక మాట్లాడుతూ.. తమపై విద్యానికేతన్ వద్ద భౌతికదాడులు జరిగాయని చంద్రగిరి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. విచారించి కేసు నమోదు చేస్తామని పోలీసులు తెలిపారు.

చంద్రగిరి పోలీస్ స్టేషన్ ఎదుట మీడియాతో మాట్లాడుతున్న మంచు మనోజ్

సర్వేయర్లకు ఇతర విధులు వద్దు : డైరెక్టర్ ఆఫ్ సర్వే

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో
రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న భూముల రీ సర్వే కార్యక్రమంలో విధులు నిర్వహిస్తున్న క్షేత్ర స్థాయి సిబ్బందికి సర్వేయేతర విధులు అప్పగించవద్దని డైరెక్టర్ ఆఫ్ సర్వే ఎన్ ప్రభాకర్‌రెడ్డి కలెక్టర్లను ఆదేశించారు. ఈ మేరకు గురువారం సర్క్యులర్ జారీ చేశారు. జిల్లాల్లో సబ్ కలెక్టర్లు, ఆర్‌డిఒలు పంచాయతీ కార్యదర్శికి అప్పగించిన పనులను, విధులను గ్రామ సర్వేయర్లకు అప్పగిస్తున్నట్లు ఇటీవల నిర్వహించిన వర్క్‌షాపులో తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. రీ సర్వే పనులకు ప్రత్యేక రీసర్వే డిప్యూటీ తహశీల్దార్లు గ్రామ సర్వేయర్ల సేవలను వినియోగించుకునేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని సూచించారు.

రేవుపోలవరంలో విషాదం

- సముద్రంలో మునిగి ఇద్దరు మృతి

ప్రజాశక్తి -ఎస్.రాయవరం (అనకాపల్లి జిల్లా)
సముద్ర స్నానానికి వెళ్లి ఇద్దరు మృతి చెందిన ఘటన అనకాపల్లి జిల్లా ఎస్ రాయవరం మండలం రేవుపోలవరం తీరంలో బుధవారం చోటు చేసుకుంది. ఎస్ఐ విభీషణరావు తెలిపిన కథనం ప్రకారం.. కనుమ పండుగ సందర్భంగా పర్యాటక కేంద్రమైన రేవుపోలవరం తీరప్రాంతానికి జనం పోటెత్తారు.

కాకినాడ జిల్లా తుని మండలం, లోవకొత్తూరు గ్రామస్తులు రేవుపోలవరం తీరానికి వచ్చారు. వారిలో సముద్ర స్నానానికి దిగిన పనసబోయిన సాధ్విక్ (10) మునిగిపోతుండగా రక్షించేందుకు కాకర మణికంఠ (20) వెళ్లారు. అలల ఉధృతికి మణికంఠ కూడా మునిగిపోయారు. కొద్దిసేపటికి సాధ్విక్ అలల మధ్య కనిపించడంతో స్థానిక మత్స్యకార యువకులు వెళ్లి బయటకు తీసుకొచ్చారు. రేవుపోలవరంలో గల్లంతైన మణికంఠ మృతదేహం గురువారం నక్కపల్లి మండలం చినతినార్ల సముద్ర తీరంలో లభ్యమైనట్లు ఎస్ఐ విభీషణరావు తెలిపారు.

రవాణా శాఖ నుంచి హోంగార్డులకు వేతనాలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో
రాష్ట్ర రవాణా శాఖలో పనిచేస్తున్న హోంగార్డులకు వేతనాలు చెల్లించేందుకు ఆ శాఖ కమిషనర్‌కు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఈ మేరకు రవాణా శాఖ ముఖ్యకార్యదర్శి కాంతిలాల్ దండే గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. రవాణా శాఖలో ఎన్‌ఫోర్స్‌మెంట్, రోడ్డు భద్రత, సంబంధిత సేవలు అందించేందుకు గతేడాది నవంబరు 1 నుంచి 320 మంది హోంగార్డులను వినియోగించుకుంటున్న సంగతి తెలిసిందే. వీరికి రెండేళ్ల పాటు రవాణా శాఖ బడ్జెట్ నుంచి వేతనాలు చెల్లించేందుకు రవాణ శాఖ కమిషనర్ అనుమతి కోరారు.

ఈ విషయాన్ని పరిశీలించిన ప్రభుత్వం ఈ ఏడాది అక్టోబరు 31వ తేదీ వరకూ (ఏడాది) రవాణ శాఖ బడ్జెట్ నుంచి వేతన చెల్లింపునకు అనుమతి ఇచ్చింది.

ఊడిన ట్రాక్టర్ ట్రాలీ

- కింద పడి ఇద్దరు కార్మికులు మృతి

ప్రజాశక్తి-బేస్తవారిపేట
పనికి వెళ్తుండగా ట్రాక్టర్ ట్రాలీ ఊడిపోవడంతో ఇద్దరు కార్మికులు మృతి చెందారు. మరో ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన ప్రకాశం జిల్లా బేస్తవారిపేట మండలంలోని మల్లాపురం వెళ్లే రోడ్డులో కలగట్ల గ్రామం వద్ద గురువారం జరిగింది. మల్లాపురం గ్రామానికి చెందిన రైతు తెల్లగొర్ల గురయ్య పొలంలోని పొగాకు కొట్టేందుకు మార్కాపురం మండలం, భూపతిపల్లి గ్రామానికి చెందిన 23 మంది వ్యవసాయ కార్మికులు రైతు ట్రాక్టర్‌లో మల్లాపురానికి బయలుదేరారు. దారి మధ్యలో కలగట్ల గ్రామం వద్దకు వచ్చే సరికి ఒక్కసారిగా ట్రాక్టర్ ట్రాలీ ఊడిపోయింది. దీంతో కార్మికులందరూ రోడ్డుపై పడిపోయారు. మెండెం కాశయ్య (58), మల్లాపురం శ్రీను (47) తీవ్రంగా గాయపడ్డారు. ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మరణించారు. మరో ఐదుగురు కార్మికులు గాయపడ్డారు. పోలీసులు ఘటనాస్థలాన్ని పరిశీలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఆదాయం పెంచండి

- 'వనరుల' శాఖల అధికారులకు సిఎం ఆదేశం
- బడ్జెట్ ప్రతిపాదనలపైనా కసరత్తు

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి
ఖజానాను పరిపుష్టి చేసేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశించారు. ఆదాయ వనరుల శాఖల శాఖల అధికారులతో గురువారం ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రస్తుత ఆర్థిక పరిస్థితి, శాఖల వారీగా వస్తున్న ఆదాయం వంటి అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఆయా శాఖలకు కీలక సూచనలు చేశారు. ఆదాయానికి వ్యయానికి మధ్య అంతరం ఉన్న నేపథ్యంలో ఖజానాపై భారం పడుతున్నట్లు గుర్తించారు. ఈ నేపథ్యంలోనే ఆదాయాన్ని ఎలా పెంచాలన్న కోణంలో అధికారులతో ఆయన చర్చించినట్లు తెలిసింది. ప్రధానంగా చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న పాత బకాయిలను వసూలు చేసేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు తెలిసింది. దీనికోసం ప్రత్యేకంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ నిర్వహించాలని కూడా సూచించినట్లు సమాచారం. అదే సమయంలో వచ్చే రెండు నెలలపాటు ఆదాయం సక్రమంగా వచ్చేలా చూసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని నిర్దేశించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో కేంద్రం నుంచి రావాల్సిన నిధులపైనా ఆయన అడిగి తెలుసుకున్నారు. అవసరమైతే ఢిల్లీలోని అధికారులతో సంప్రదించి రావాల్సిన నిధులు తగ్గకుండా చూసుకోవాలని దిశా నిర్దేశం చేశారు. వచ్చే నెలలో ప్రవేశపెట్టాల్సిన వార్షిక బడ్జెట్‌పైనా అధికారులతో చర్చించారు. ప్రభుత్వ ప్రాధాన్యతలకు అనుగుణంగా ఈ బడ్జెట్‌ను సిద్ధంచేయాలని ఆర్థికశాఖకు సూచించారు. అన్ని శాఖల నుంచి వచ్చే బడ్జెట్ ప్రతిపాదనలను క్షుణ్ణంగా అధ్యయనం చేయాలని చెప్పారు. వాస్తవాలకు భిన్నంగా ప్రతిపాదనలు లేకుండా చూసుకోవాలని, ఆదాయ వ్యయాల మధ్య సమతూకంగా ఉండేలా చూడాలని ఆదేశించినట్లు తెలిసింది.

వడ్డీ రేట్లు తగ్గితేనే ఆర్థిక వ్యవస్థకు మద్దతు : డ్యూష్ బ్యాంక్

న్యూఢిల్లీ : భారత్‌లో వడ్డీ రేట్లు తగ్గితేనే ఆర్థిక వ్యవస్థకు మద్దతు లభించనుందని డ్యూషే బ్యాంక్ తెలిపింది. వడ్డీరేట్ల కోతల్ని ఆలస్యం చేసిన కొద్దీ దేశ ఆర్థిక వ్యవస్థకు నష్టం జరుగుతుందని హెచ్చరించింది. వచ్చే నెలలో జరిగే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) ద్వైమాసిక ద్రవ్యపరపతి విధాన సమీక్షలో రెపోరేటును కనీసం 25బేసిస్ పాయింట్ల వరకు తగ్గించాల్సిన అవసరం ఉందని డ్యూషే బ్యాంక్ నిపుణులు సూచించారు. ప్రస్తుతం రెపోరేటును తగ్గించకపోతే భవిష్యత్తులో జిడిపి వృద్ధి మరింత పడిపోనుందని హెచ్చరించారు. వచ్చే ఫిబ్రవరి, ఏప్రిల్ సమీక్షల్లో ఆర్‌బిఐ 0.25 శాతం చొప్పున కీలక వడ్డీ రేట్లను తగ్గించడం ద్వారా రెపోరేటు 6 శాతానికి దిగిరావొచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు.

బంగారం ధర భగభగ

ముంబయి : బంగారం ధర భగభగమంటోంది. ఫారెక్స్ మార్కెట్లో అమెరికా డాలర్‌తో రూపాయి మారకం విలువ భారీగా పతనం కావడం, అభరణాల వర్తకులు, రిటైలర్ల నుంచి డిమాండ్ పెరగడంతో బంగారం, వెండి ధరలు మరింత పెరిగాయి. గురువారం న్యూఢిల్లీ బులియన్ మార్కెట్‌లో 99.9శాతం స్వచ్ఛత గల 10 గ్రాముల బంగారం ధర రూ.500 పెరిగి రూ.81,300లకు చేరింది. ఆభరణాలను తయారు చేసేందుకు వినియోగించే 99.5శాతం స్వచ్ఛత గల బంగారంపై కూడా రూ.500 పెరిగి రూ.80,900 వద్ద నమోదయ్యింది. కిలో వెండి ధర రూ.2,300 పెరిగి రూ.94వేలకు చేరింది. ఫారెక్స్ మార్కెట్‌లో అమెరికా డాలర్‌తో రూపాయి మారకం విలువ పతనం కావడంతో ఎంసిఎక్స్‌లో బంగారం ధర రూ.79వేల ఎగువన ట్రేడ్ అవుతున్నదని ఎల్‌కెపి సెక్యూరిటీస్ కమోడిటీ అండ్ కరెన్సీ రీసెర్చ్ అనలిస్ట్ వైస్ ప్రెసిడెంట్ జతీన్ త్రివేది తెలిపారు. ముడి చమురు ధరలు పెరిగిపోవడంతో పాటు దేశీయ స్టాక్ మార్కెట్ల నుంచి విదేశీ పెట్టుబడులు ఉపసంహరించడంతో రూపాయి విలువ పతనమైంది.

రిలయన్స్‌కు రూ.18,540 కోట్ల లాభాలు

- క్యూ3లో 7 శాతం వృద్ధి

న్యూఢిల్లీ: ముకేష్ అంబానీకి చెందిన రిలయన్స్ ఇండస్ట్రీస్ అంచనాలు మించి రెవెన్యూ, నికర లాభాలు సాధించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం డిసెంబర్‌తో ముగిసిన మూడో త్రైమాసికం (క్యూ3)లో 7.4 శాతం వృద్ధితో రూ.18,540 కోట్ల నికర లాభాలు సాధించింది. అదే సమయంలో కంపెనీ రెవెన్యూ 7 శాతం పెరిగి రూ.2.43 లక్షల కోట్లుగా చోటు చేసుకుంది. రిలయన్స్ రూ.18,330 కోట్ల మేర లాభాలు, రూ.2.39 లక్షల కోట్ల రెవెన్యూ సాధించొచ్చని మార్కెట్ నిపుణులు వేసిన అంచనాల కంటే మెరుగైన ఫలితాలు ప్రకటించడం విశేషం.

జియో లాభాల జోరు..

రిలయన్స్ జియో ఇన్ఫోకామ్ 2024-25 క్యూ3లో 26 శాతం వృద్ధితో రూ.6,861 కోట్ల నికర లాభాలు ప్రకటించింది. ఇంతక్రితం ఏడాది ఇదే క్యూ3లో రూ.5,447 కోట్ల లాభాలు నమోదు చేసింది. ఇదే సమయంలో రూ.27,697 కోట్లుగా ఉన్న రెవెన్యూ.. గడిచిన క్యూ3లో 19.4 శాతం వృద్ధితో రూ.33,074 కోట్లకు ఎగిసింది. ఏడాదికేడాదితో పోల్చితే గడిచిన క్యూ3లో వినియోగదారుడి నుంచి సగటు రెవెన్యూ (ఎఆర్‌పియు) 12 శాతం పెరిగి రూ.203.3గా నమోదయ్యిందని తెలిపింది. 2024 డిసెంబర్ ముగింపు నాటికి జియో వినియోగదారుల సంఖ్య 48.2 కోట్లుగా ఉందని తెలిపింది.

ఇన్ఫోసిస్ లాభాల్లో 11.5 శాతం వృద్ధి

బెంగళూరు : ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25) డిసెంబర్‌తో ముగిసిన తృతీయ త్రైమాసికం (క్యూ3)లో దిగ్గజ ఐటి సేవల కంపెనీ ఇన్ఫోసిస్ 11.46శాతం పెరుగుదలతో రూ.6,806 కోట్ల నికర లాభాలు ప్రకటించింది. గతేడాది ఇదే త్రైమాసికంలో 6,106 కోట్ల లాభాలు నమోదు చేసింది. క్రితం క్యూ3లో కంపెనీ రెవెన్యూ 7.58 శాతం పెరిగి రూ.41,764 కోట్లకు చేరింది. ఇంతక్రితం ఏడాది ఇదే క్యూ3లో రూ.38,821 కోట్ల రెవెన్యూ ఆర్జించింది. గడిచిన క్యూ3లో కంపెనీ నిర్వహణ లాభాల్లో 21.3 శాతం వృద్ధి సాధించింది. క్లయింట్లకు దగ్గర కావడంపై దృష్టి కేంద్రీకరించామని ఇన్ఫోసిస్ సిఇఒ సలీల్ పరేఖ్ తెలిపారు. వైవిధ్యభరితమైన డిజిటల్ ఆఫరింగ్స్‌తో విజయం సాధించగలమని చెప్పడానికి తమ ఆర్థిక ఫలితాలే నిదర్శనమన్నారు. డిసెంబర్ త్రైమాసికంలో కంపెనీలో కొత్తగా 5,591 మంది ఉద్యోగులు చేరారు. దీంతో మొత్తం ఉద్యోగుల సంఖ్య 3,23,379 మందికి చేరుకుందని ఆ కంపెనీ తెలిపింది.

కొటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్
రిజిష్టర్డు ఆఫీస్: 27 బికెసి, సి 27, జి బ్లాక్, బాంద్ర కుర్ల కాంప్లెక్స్, బాంద్ర (ఈ), ముంబయి-400051
కార్పొరేట్ ఆఫీసు: కొటక్ ఇన్ఫినిటి, బిల్డింగ్ నెం.21, ఇన్ఫినిటి పార్క్, జనరల్ ఏ.కే వైద్య మార్గ్, మలాడ్ (ఈ), ముంబాయి-400097 www.kotak.com

వేలం-నోటీసు

క్రింద పేర్కొన్న ప్రకారం, దిగువ తెలిపిన రుణగ్రహీత/లు బంగారు ఆభరణాలు/వస్తువులను సెక్యూరిటీగా పెట్టి బంగారు రుణ సదుపాయం పొంది ఉన్నారు. బాకీ మొత్తాలు మరియు వాయిదాలను తిరిగి చెల్లించడంలో రుణగ్రహీత/లు విఫలమైనారు మరియు బాకీ మొత్తాలు తిరిగి చెల్లించుటకు రుణగ్రహీతలను పిలుస్తూ నోటీసులను జారీ చేయడమైనది. అయినప్పటికి, రుణగ్రహీత/లు బాకీ మొత్తాలను తిరిగి చెల్లించుట/క్లియర్ చేసుకోవడంలో విఫలమైనందున బ్యాంకు పేరునా తాకట్టుగా ఉన్న బంగారు ఆభరణాలను బ్యాంకు స్వాధీనపరుచుకొని వేలం వేస్తుంది.

దిగువ పేర్కొన్న బంగారు ఆభరణాల వేలం తేది/తర్వాత ఇక్కడ నిర్వహించబడుతుంది:-
తేది : 28-జనవరి-2025, సమయం : ఉ.11.00 గం.లకు, ప్రదేశం : సంబంధిత శాఖ ఆవరణలు

ఎపిపిఎల్ఎపిసి	కక్షిదారుని పేరు	రాష్ట్రం	ఉప ప్రదేశం	శాఖ పేరు	స్థూల బరువు	వేలం తేది
GLN2948093	చిన్నం రమాదేవి	ఆం.ప్ర	విజయవాడ	సత్యనారాయణపురం	8.50	28-01-2025 తేదిన/తరువాత
GLN2950475	ఎమ్.దాదకలందర్	ఆం.ప్ర	విజయవాడ	అనంతపురం	111.60	28-01-2025 తేదిన/తరువాత
GLN2956819	కొండ మహేశ్వరి	ఆం.ప్ర	విజయవాడ	సత్యనారాయణపురం	12.80	28-01-2025 తేదిన/తరువాత
GLN2966550	బదం దివ్య భారతి	ఆం.ప్ర	విజయవాడ	మార్కాపురం	61.50	28-01-2025 తేదిన/తరువాత
GLN2997415	అన్నవరపు రమణ వికాశ్	ఆం.ప్ర	విజయవాడ	ఒంగోలు	15.00	28-01-2025 తేదిన/తరువాత
GLN3009456	బద్దిపుడి శ్రీలత	ఆం.ప్ర	విజయవాడ	ఒంగోలు	19.00	28-01-2025 తేదిన/తరువాత
GLN3050842	ఎమ్ లక్ష్మి	ఆం.ప్ర	విజయవాడ	నల్లచెరువు	26.60	28-01-2025 తేదిన/తరువాత
GLN3070852	మల్లికార్జున ముద్దినేని	ఆం.ప్ర	విజయవాడ	రొంపిచెర్ల	176.70	28-01-2025 తేదిన/తరువాత
GLN3090839	దయాల విద్యా సాగర్	ఆం.ప్ర	విజయవాడ	లబ్బీపేట	27.20	28-01-2025 తేదిన/తరువాత
GLN3125207	కె రమాదేవి	ఆం.ప్ర	విజయవాడ	పోరుమామిళ్ల	39.45	28-01-2025 తేదిన/తరువాత
GLN3125211	కనుగల వెంకట రమణ	ఆం.ప్ర	విజయవాడ	సత్యనారాయణపురం	266.60	28-01-2025 తేదిన/తరువాత
GLN3128870	మండ్ల అల్లూరయ్య	ఆం.ప్ర	విజయవాడ	గిద్దలూరు	57.13	28-01-2025 తేదిన/తరువాత
GLN3128884	మండ్ల అల్లూరయ్య	ఆం.ప్ర	విజయవాడ	గిద్దలూరు	61.70	28-01-2025 తేదిన/తరువాత
GLN3141619	రేగన ప్రసాదరావు	ఆం.ప్ర	విజయవాడ	ద్వారకానగర్	13.00	28-01-2025 తేదిన/తరువాత
GLN3142808	సంబంగి రవితేజ	ఆం.ప్ర	విజయవాడ	గాజువాక	30.10	28-01-2025 తేదిన/తరువాత
GLN3170263	ఆమదాల భార్గవ్	ఆం.ప్ర	విజయవాడ	ఎమ్‌జి రోడ్డు	26.20	28-01-2025 తేదిన/తరువాత
GLN3170432	రేగన ప్రసాదరావు	ఆం.ప్ర	విజయవాడ	ద్వారకానగర్	15.90	28-01-2025 తేదిన/తరువాత
GLN3184163	బొడ్డూరు సింహాచలం	ఆం.ప్ర	విజయవాడ	రాంనగర్	14.20	28-01-2025 తేదిన/తరువాత
GLN3201351	కంకిపాటి ప్రవళిక	ఆం.ప్ర	విజయవాడ	తాడేపల్లిగూడెం	111.90	28-01-2025 తేదిన/తరువాత
GLN3206471	సయ్యద్ సుమయ	ఆం.ప్ర	విజయవాడ	మార్కాపురం	11.50	28-01-2025 తేదిన/తరువాత
GLN3208715	అక్కినపల్లి వెంకట శేషగిరిరావు	ఆం.ప్ర	విజయవాడ	వెంకోజిపాలెం	18.40	28-01-2025 తేదిన/తరువాత
GLN3213916	గుట్టుకొండ కుమార్	ఆం.ప్ర	విజయవాడ	ద్వారకానగర్	19.63	28-01-2025 తేదిన/తరువాత
GLN3230639	మురికిపుడి నాగరాజు	ఆం.ప్ర	విజయవాడ	ఎమ్‌జి రోడ్డు	13.00	28-01-2025 తేదిన/తరువాత
GLN3229929	బి. కౌసర్ భాను	ఆం.ప్ర	విజయవాడ	ఆదోని	108.10	28-01-2025 తేదిన/తరువాత
GLN3231981	మారిశెట్టి రామకృష్ణ	ఆం.ప్ర	విజయవాడ	తాడేపల్లిగూడెం	24.60	28-01-2025 తేదిన/తరువాత
GLN3249644	తెల్ల శ్రీనివాసరావు	ఆం.ప్ర	విజయవాడ	మార్కాపురం	25.70	28-01-2025 తేదిన/తరువాత
GLN3263571	సోంపల్లి వాణికుమారి	ఆం.ప్ర	విజయవాడ	వెంకోజిపాలెం	31.50	28-01-2025 తేదిన/తరువాత
GLN3280999	గుంటుపల్లి రఘునాథరావు	ఆం.ప్ర	విజయవాడ	విద్యానగర్	340.50	28-01-2025 తేదిన/తరువాత
GLN3295847	అబ్దుల్ ముజీబ్	ఆం.ప్ర	విజయవాడ	లబ్బీపేట	228.90	28-01-2025 తేదిన/తరువాత
GLN3304754	రాగిగింజల వంశీ	ఆం.ప్ర	విజయవాడ	పుంగనూరు	20.60	28-01-2025 తేదిన/తరువాత
GLN3311831	బొడ్డూరు సింహాచలం	ఆం.ప్ర	విజయవాడ	రాంనగర్	13.90	28-01-2025 తేదిన/తరువాత
GLN3346424	పలకలూరి ఫణి కుమార్	ఆం.ప్ర	విజయవాడ	లబ్బీపేట	32.10	28-01-2025 తేదిన/తరువాత
GLN3395190	సంబంగి రవితేజ	ఆం.ప్ర	విజయవాడ	గాజువాక	19.60	28-01-2025 తేదిన/తరువాత
GLN3404238	అలిశెట్టి ప్రసాద్	ఆం.ప్ర	విజయవాడ	నరసారావుపేట	16.20	28-01-2025 తేదిన/తరువాత
GLN3405408	షేక్ అనిల్	ఆం.ప్ర	విజయవాడ	ఒంగోలు	99.50	28-01-2025 తేదిన/తరువాత
GLN3418630	లక్కంశెట్టి గౌరిక	ఆం.ప్ర	విజయవాడ	రాంనగర్	224.00	28-01-2025 తేదిన/తరువాత
GLN3443537	పి.రామ మోహనరెడ్డి	ఆం.ప్ర	విజయవాడ	మెయిన్ రోడ్డు	29.30	28-01-2025 తేదిన/తరువాత
GLN3448160	దామి రెడ్డి పోలిరెడ్డి	ఆం.ప్ర	విజయవాడ	పోరుమామిళ్ల	25.30	28-01-2025 తేదిన/తరువాత
GLN3451798	తలారి సుబ్రమణ్యం	ఆం.ప్ర	విజయవాడ	పుంగనూరు	45.40	28-01-2025 తేదిన/తరువాత
GLN3451880	ఎమ్ కె కాంతి మాతి	ఆం.ప్ర	విజయవాడ	రామచంద్రాపురం	454.70	28-01-2025 తేదిన/తరువాత
GLN3456701	కె సి అంజినప్ప	ఆం.ప్ర	విజయవాడ	మెయిన్ రోడ్డు	24.80	28-01-2025 తేదిన/తరువాత
GLN3461265	శ్యామ్ వెంకటేష్ మజ్జి	ఆం.ప్ర	విజయవాడ	తాడేపల్లిగూడెం	15.90	28-01-2025 తేదిన/తరువాత
GLN3475353	దేవరపల్లి వెంకటేశ్వరరెడ్డి	ఆం.ప్ర	విజయవాడ	నరసరావుపేట	20.80	28-01-2025 తేదిన/తరువాత
GLN3479395	కేతినేని శ్రీనివాసరావు	ఆం.ప్ర	విజయవాడ	నరసరావుపేట	22.60	28-01-2025 తేదిన/తరువాత
GLN3481256	ధనేకుల యశ్వంత్ చౌదరి	ఆం.ప్ర	విజయవాడ	సత్యనారాయణపురం	92.10	28-01-2025 తేదిన/తరువాత
GLN3482855	కొలిమి దుర్గన్న	ఆం.ప్ర	విజయవాడ	ఆదోని	11.90	28-01-2025 తేదిన/తరువాత
GLN3494753	పి.హిమబిందు	ఆం.ప్ర	విజయవాడ	పలమనేరు	28.00	28-01-2025 తేదిన/తరువాత
GLN3495532	అలనె నాగ మల్లేశ్వరరావు	ఆం.ప్ర	విజయవాడ	అరండల్‌పేట	13.80	28-01-2025 తేదిన/తరువాత
GLN3498106	ఎర్రబల్లె కళ్యాణ్ కుమార్	ఆం.ప్ర	విజయవాడ	పోరుమామిళ్ల	10.00	28-01-2025 తేదిన/తరువాత
GLN3499873	చప్పిడి వెంకటేష్	ఆం.ప్ర	విజయవాడ	వెంకోజిపాలెం	5.60	28-01-2025 తేదిన/తరువాత
GLN3502095	అలనె నాగ మల్లేశ్వరరావు	ఆం.ప్ర	విజయవాడ	అరండల్‌పేట	22.80	28-01-2025 తేదిన/తరువాత
GLN3504584	అలిశెట్టి ప్రసాద్	ఆం.ప్ర	విజయవాడ	నరసరావుపేట	19.80	28-01-2025 తేదిన/తరువాత
GLN3503806	లంక ప్రణయ్	ఆం.ప్ర	విజయవాడ	ప్రొద్దుటూరు	50.00	28-01-2025 తేదిన/తరువాత
GLN3504063	ఎమ్.వెంకటేసులు	ఆం.ప్ర	విజయవాడ	పలమనేరు	13.60	28-01-2025 తేదిన/తరువాత
GLN3504358	దక్షణపు వంశీకృష్ణ	ఆం.ప్ర	విజయవాడ	కడప	10.00	28-01-2025 తేదిన/తరువాత
GLN3505870	తిరుములశెట్టి ప్రసాద్	ఆం.ప్ర	విజయవాడ	పెద్దరావూరు	87.70	28-01-2025 తేదిన/తరువాత
GLN3508723	ఆనంద్ గుసిడి	ఆం.ప్ర	విజయవాడ	సత్యనారాయణపురం	23.40	28-01-2025 తేదిన/తరువాత
GLN3508385	కోట హేమలత	ఆం.ప్ర	విజయవాడ	ఎమ్‌జి రోడ్డు	20.40	28-01-2025 తేదిన/తరువాత
GLN3510227	ఎస్.తాసీన్	ఆం.ప్ర	విజయవాడ	కలికిరి	109.50	28-01-2025 తేదిన/తరువాత
GLN3511189	దాసరి సయిదులు రావు నాయుడు	ఆం.ప్ర	విజయవాడ	రామ్‌నగర్	60.30	28-01-2025 తేదిన/తరువాత
GLN3511661	లక్కంశెట్టి గౌరిక	ఆం.ప్ర	విజయవాడ	రామ్ నగర్	106.80	28-01-2025 తేదిన/తరువాత
GLN3512007	షేక్ బాజి	ఆం.ప్ర	విజయవాడ	నరసరావుపేట	24.00	28-01-2025 తేదిన/తరువాత
GLN3512658	దివ్వెల నాగబదరినాథ్	ఆం.ప్ర	విజయవాడ	చీరాల	46.40	28-01-2025 తేదిన/తరువాత
GLN3516145	బచ్చలకూర కమల	ఆం.ప్ర	విజయవాడ	తెనాలి	32.70	28-01-2025 తేదిన/తరువాత
GLN3519635	జన మరియమ్మ	ఆం.ప్ర	విజయవాడ	గిద్దలూరు	21.10	28-01-2025 తేదిన/తరువాత
GLN3520311	రుతల శివ	ఆం.ప్ర	విజయవాడ	వెంకోజిపాలెం	12.10	28-01-2025 తేదిన/తరువాత
GLN3519225	దీపిక రాణి మల్ల	ఆం.ప్ర	విజయవాడ	వెంకోజిపాలెం	55.50	28-01-2025 తేదిన/తరువాత
GLN3520981	సంబంగి రవితేజ	ఆం.ప్ర	విజయవాడ	గాజువాక	23.90	28-01-2025 తేదిన/తరువాత
GLN3523999	కుయిలంగి మోహన్ దాస్	ఆం.ప్ర	విజయవాడ	ద్వారకానగర్	5.30	28-01-2025 తేదిన/తరువాత
GLN3528680	ఎమ్.జగదీష్ చౌదరి	ఆం.ప్ర	విజయవాడ	కర్నూలు	47.80	28-01-2025 తేదిన/తరువాత
GLN3532335	తిరుములశెట్టి ప్రసాద్	ఆం.ప్ర	విజయవాడ	తెనాలి	61.40	28-01-2025 తేదిన/తరువాత
GLN3532412	కాకి సురేష్	ఆం.ప్ర	విజయవాడ	లబ్బీపేట	120.80	28-01-2025 తేదిన/తరువాత
GLN3534322	దివి వెంకట నాగ సాయి కుమార్	ఆం.ప్ర	విజయవాడ	తెనాలి	32.70	28-01-2025 తేదిన/తరువాత
GLN3535641	తమ్మన శ్రీ నాగవెంకట సాయిస్పందన	ఆం.ప్ర	విజయవాడ	ఎమ్‌జి రోడ్డు	269.60	28-01-2025 తేదిన/తరువాత
GLN3538529	కాకుమాను శ్రీనివాసరావు	ఆం.ప్ర	విజయవాడ	నరసరావుపేట	5.70	28-01-2025 తేదిన/తరువాత
GLN3539930	పొట్నూరు దినేశ్వరరావు	ఆం.ప్ర	విజయవాడ	గాజువాక	21.10	28-01-2025 తేదిన/తరువాత
GLN3539959	పొట్నూరు దినేశ్వరరావు	ఆం.ప్ర	విజయవాడ	గాజువాక	88.00	28-01-2025 తేదిన/తరువాత
GLN3543140	పేర్ల ప్రసాదరావు	ఆం.ప్ర	విజయవాడ	విజయనగరం	26.50	28-01-2025 తేదిన/తరువాత

వేలం తేదిన రెండు ప్రస్తుత ఫోటోగ్రాఫ్‌లతో పాటు వెరిఫికేషన్ కొరకు ఒరిజినల్‌తో పాటు సంతకం మరియు చిరునామా గల వారి ఫోటో-ఐడెంటిటీ కాపీని సమర్పించగలరని బిడ్డర్లను అభ్యర్థించడమైనది. బిడ్డర్లకు ఎటువంటి నోటీసు ఇవ్వకుండా వేలం ను రద్దు లేదా వేలం యొక్క ప్రదేశం/తేది/సమయం మార్చే హక్కు బ్యాంకుకు కలదు.
వేలం ప్రక్రియకు అయ్యే ఖర్చు ఖాతాదారు ఖాతాకు డెబిట్ అవుతుంది. బిడ్ మొత్తం ఖాతా మొత్తం చెల్లించుటలో తక్కువైనట్లయితే ఖాతాదారుని నుండి మిగిలిన మొత్తంను వసూలు చేసే హక్కు బ్యాంకుకు కలదు.
వేలం యొక్క నియమాలు మరియు నిబంధనల సంబంధించి ఏవైనా పూర్తి వివరాల కొరకు, మీరు అవసరమైతే దిగువ తెలిపిన వ్యక్తి/లను సంప్రదించగలరు.

కొటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్ ఫోన్- 9110330228

సంపాదకీయం

ఎన్నాళ్లీ డోలిమోతలు?

ఒక దేశం అభివృద్ధి చెందటం అంటే ఏమిటి? విద్య, వైద్యం, నివాసం, ఆహారం వంటి ప్రాథమిక అవసరాలు అందరికీ అందుబాట్లో ఉండడం. వీటి లేమి కారణంగా ఏ ఒక్కరూ జీవనానికి ఇబ్బంది పడకుండా బతకడం. కానీ, ఆచరణలో మన అభివృద్ధి అత్యంత అసమంగా ఉంది. కనీస సదుపాయాలు కనీసంగా కూడా అందుబాట్లో లేక మన రాష్ట్రంలోని కొండ ప్రాంతాల్లో, మారుమూల మైదాన గ్రామాల్లో అత్యవసర వైద్య సేవల కోసం జనం అల్లాడిపోతున్న దీనస్థితి దిగ్భ్రాంతికి గురిచేస్తోంది. డోలీల్లో కూర్చోబెట్టుకొని గర్భిణీలను, బాలింతలను మోసుకొస్తున్న హృదయవిదారక దృశ్యాలు తరచూ చోటు చేసుకోవడం... డెబ్బయ్ ఐదేళ్ల పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనం. అన్ని గిరిజన గ్రామాలకు రహదారులు వేస్తామని, డోలీ మోతల అవసరం లేకుండా చేస్తామని మూడు నెలల క్రితం ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీ ఇంకా మాట దశలోనే ఉంది. ఈలోగానే ఉత్తరాంధ్రలో ఆరేడు డోలీమోతల సంఘటనలు వెలుగు చూశాయి. అల్లూరి జిల్లాలోని గూడెం కొత్తవీధి మండలం గూనలంక గ్రామానికి చెందిన గర్భిణీ బుధవారం పురిటినొప్పులు పడుతున్న సమయంలో కుటుంబ సభ్యులు ఆమెని ఎనిమిది కిలోమీటర్ల దూరం డోలీలో మోసుకు రావాల్సి వచ్చింది. కొండదారిని దాటి, రోడ్డుకు వచ్చాక అక్కడి నుంచి అంబులెన్సులో చింతపల్లి ప్రభుత్వాసుపత్రిలో చేర్చటం, అక్కడ సహజ ప్రసవం జరిగి, తల్లీబిడ్డలు క్షేమంగా ఉండడం కొంత ఉపశమనం.

ఏ సామాజిక, ఆర్థిక తరగతికి చెందిన తల్లికయినా బిడ్డకు జన్మనివ్వడం అనే ప్రక్రియ ప్రాణాంతకంగా మారకూడదు. ఎప్పుడేం జరుగుతుందోనన్న నరకయాతనకు గురి కాకూడదు. కానీ, కొండ ప్రాంతపు గిరిజన తల్లులకు ప్రసవవేదన ప్రాణం పోయేంత దారుణంగా మారిపోతోంది. వైద్యసేవలు అందుబాట్లో లేక, సహజ ప్రసవం జరగక, అత్యవసర స్థితి ముంచుకొచ్చిన సమయంలో మండల కేంద్రాల్లోని ప్రభుత్వాసుపత్రులకు తోడ్కొని పోవటమే పెద్ద గండంగా పరిణమిస్తోంది. నొప్పులు పడుతున్న గర్భిణీకి ఆ పరిస్థితే మహా నరకయాతన. అలాంటి స్థితిలో డోలీలో వేసుకొని, ఎగుడు దిగుడు దారుల్లో, రాళ్లూ రప్పల తోవల్లో, ఎండో వానో చలో వెంటాడే సమయాల్లో తరలించటం ఎంత దుర్భరం! ఎంత దయనీయ దుఃఖభరిత సందర్భం! ఈ దృశ్యాన్ని, దుఃఖాన్ని ఊహించుకుంటేనే మనసు విచలితమైపోతోంది. గిరిజన తల్లులు దశాబ్దాలు తరబడి ఈ బాధనీ, భయాన్ని అనుభవిస్తున్నారు. అనేక వందల సార్లు ఈ అసహాయ స్థితి, ఆర్తనాదమూ పాలకుల దృష్టికి వచ్చినా, చెవికి సోకినా పరిస్థితిని మార్చటానికి చేసింది దాదాపు శూన్యం. దేశంలో ఇప్పటికీ ఏటా 24 వేల మంది తల్లులు ప్రసవ సమయంలో ప్రాణాలు కోల్పోతుండగా, అందులో అత్యధికులు కొండప్రాంత నివాసితులే! రెక్కాడితేనే కానీ డొక్కాడని పేద తల్లులే! ప్రతి వెయ్యి మంది నవజాత శిశుమరణాల్లో దేశం సగటు 26 అయితే, 25 మరణాలతో మన రాష్ట్రం 23వ స్థానంలో ఉంది. ఈ పరిస్థితిని చక్కదిద్దుకోవటానికి పాలకులు చాలా చర్యలు చేపట్టాల్సి ఉంది.

గిరిజన ప్రాంతాల్లో విద్య, వైద్య సేవలు మెరుగుపర్చాలంటే- మైదాన ప్రాంతాల వలె జనాభా సంఖ్యనో, జనసాంద్రతనో పరిగణనలోకి తీసుకోకూడదు. నివాస ప్రాంతాల భౌగోళిక వైవిధ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రాథమిక వసతులు కల్పించాలి. సురక్షిత నీరు లేక, పోషకాహారం అందక అతిసార, విషజ్వరాలు వంటి సాధారణ జబ్బులకు గురై ఏటా వందలాది మరణాలు గిరిజన ప్రాంతాల్లో సంభవిస్తున్నాయన్న వాస్తవాన్ని గుర్తెరగాలి. అప్పటికప్పుడు గంభీరమైన ప్రకటనలు చేసి, ఆ తరువాత మరచిపోయే ధోరణికి పాలకులు స్వస్తి చెప్పాలి. మన్యంలో డోలీ మోతలు లేని విధంగా అన్ని చర్యలూ తీసుకుంటామని రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ప్రకటించారు. హెల్దీ, వెల్దీ, హ్యాపీ స్వర్ణాంధ్రను సాధిస్తామని చంద్రబాబు 2047 విజన్ పత్రంలో స్వప్నావిష్కరణ చేశారు. ఆ కల సంగతి తరువాత. ముందు తగినన్ని నిధులు కేటాయించి, డోలీ మోతల్లేని, అకాల మరణాలు లేని స్థితిని సాధించాలి. నెలకొకసారి ఏజెన్సీలో బస చేసి, సమస్యలను పరిష్కరిస్తానని పవన్ కళ్యాణ్ చెప్పారు. ఆ దిశగా చిత్తశుద్ధితో చర్యలు చేపట్టాలి. కేంద్రంలోని బిజెపి రకరకాల పేర్లతో గిరిజన ప్రాంతాల్లో మతోన్మాదం చొప్పించే ప్రణాళిక మీద ఎక్కువ శ్రద్ధ చూపుతుంది తప్ప- గిరిజనుల విద్య, వైద్యారోగ్యాల గురించి, కనీస సదుపాయాల కల్పన గురించీ పట్టించుకోవటం లేదు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మాటలకే పరిమితం కాకుండా గట్టి చేతలను చేపడితేనే మన్యానికి డోలీమోతల వెతలు తప్పుతాయి.

మహనీయుల మాట

ఐక్య ఉద్యమాల ద్వారానే
కార్మిక ప్రయోజనాలు
కాపాడబడతాయి.
- జ్యోతిబసు,
పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి

6

సిరియా పరిణామాలను ఎలా అర్థం చేసుకోవాలి?

అంతర్జాతీయం

విజయ్ ప్రసాద్

గత కొన్ని నెలలుగా అంతర్జాతీయంగా జరిగిన పరిణామాలన్నింటిలోకి అత్యంత అనూహ్యమైన ఘటన డమాస్కస్ పతనం. పదేళ్ళ కిందట - కతార్, టర్కీ, సౌదీ అరేబియా, అమెరికాల ధన, ఆయుధ సహాయమందుకున్న - తిరుగుబాటు దళాలు సిరియా సరిహద్దుల నుండి లోనికి చొరబడినపుడు బషర్ అల్-అసద్ ప్రభుత్వం కూలడం ఖాయమని ఆనాడు విశ్లేషకులనుకున్నారు. అత్యంత శక్తివంతమైన దేశాల దన్నుతో ఏర్పడ్డ ఆ తిరుగుబాటు శ్రేణుల్లోకి చేరిన వ్యక్తులు కింది ఐదు కోవలకు చెందుతారు.

❖ అల్-అసద్ ప్రభుత్వ ఆర్థిక సరళీకరణ విధానాల వల్ల దెబ్బతిని ఆగ్రహంతో ఉన్న పలు వర్గాలు - ముఖ్యంగా, బలమైన పరిశ్రమలున్న టర్కీ నుండి దిగుమతయిన ఉత్పత్తులతో పోటీ పడలేక కుప్పకూలిన చిన్న పరిశ్రమల కార్మికులు.

❖ దీర్ఘకాలిక కరువు వల్ల వ్యవసాయం దెబ్బతిని, ప్రభుత్వ సహాయమూ దొరకక, పనుల కోసం పొట్ట చేత పట్టుకుని ఇడ్లిబ్, అలెప్పొ నగరాలకు వలస వచ్చిన ఉత్తర సిరియా ప్రాంతపు రైతాంగం.

❖ హఫేజ్ అల్-అసద్ మరణం తరువాత రాజకీయ సంస్కరణలు కోరుతూ సిరియాలోని పలు నగరాలలో 2000-01లో జరిగిన చర్చా గోష్టుల (ముంతదయాత్) నుండి పుట్టి డమాస్కస్ వసంతం (డమాస్కస్ స్ప్రింగ్)గా పేరొందిన ఉద్యమంలో, పెద్ద ఎత్తున పాల్గొని దాని వైఫల్యంతో అసంతృప్తి చెందిన లౌకికవాద మధ్యతరగతి వర్గాలు.

❖ గాఢమైన మత విశ్వాసాలున్న మధ్య తరగతి వర్గానికి ప్రాతినిధ్యం వహించే 'ముస్లిం సోదర కూటమి' (ముస్లిం బ్రదర్‌హుడ్). దాదాపు అరబ్ దేశాలన్నింటిలో ఉన్న ఈ కూటమిని, 1982లో అప్పటి సిరియా ప్రభుత్వం ఉక్కుపాదంతో అణిచివేసింది. 2010-11 కాలంలో అరబ్ వసంతం పేరిట ఈజిప్ట్, ట్యునీసియాలలో జరిగిన ఆందోళనలలో ఆయా దేశాల సోదర కూటములు పోషించిన ముఖ్య పాత్ర, సిరియా సోదర కూటమి శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నింపింది.

❖ ఇరాక్‌లో అల్-ఖైదా శిక్షణతో రాటుదేలి, డమాస్కస్ బురుజులపై జిహాదీ నల్ల జెండాని ఎగరేయడానికి ఉవ్విళ్లూరుతున్న ఇస్లామిక్ సాయుధ శ్రేణులు.

2011లో విఫలమైనప్పటికీ, ఇవే శక్తులలోని కొన్ని వర్గాలు డిసెంబర్ 7న అసద్ ప్రభుత్వాన్ని పడదోసి డమాస్కస్ స్వాధీన పరుచుకున్నాయి. గత పదేళ్లుగా అసద్ ప్రభుత్వం నిలబడడానికి ప్రధాన కారణం ఇరాన్, రష్యాల అండ. వీరితోబాటుగా పొరుగున ఉన్న ఇరాక్, లెబనాన్ లోని హిజ్బుల్లాల మద్దతు కూడా అసద్ ప్రభుత్వానికి సాయపడింది. తిరుగుబాటు దళాలు డమాస్కస్ నగరానికి దగ్గరగా వస్తుండగా, తన భార్యాబిడ్డలతో మాస్కోకి పలాయనం చేసి, ఇపుడు అక్కడ కంటి వైద్యునిగా కొనసాగనున్నాడు. తన సైన్యాలు, గట్టి దెబ్బ తిన్నా, పోరు నుండి వైదొలగవనీ, తనకు మద్దతు ఇచ్చిన జనాలను ధైర్యంగా ఉండాలనీ, ఇటువంటి ఒక్క ఊరడింపు మాటా, ప్రకటనా లేకుండా సిరియా విడిచిపెట్టాడు అసద్. మాస్కో చేరుకున్న కొన్నాళ్ళకి టెలిగ్రామ్ మాధ్యమం ద్వారా ఈసురోమనే ఓ చిన్న సందేశం విడుదల చేశాడు.

> సహెల్ దేశాలైన బుర్కినా ఫాసో, మాలి, నైజర్‌లలో అమెరికా సామ్రాజ్యవాదాన్ని వ్యతిరేకించే జాతీయ ప్రభుత్వాలు ఈ మధ్య ఏర్పాటయ్యాయి. ఇప్పటిదాకా వీటికి రష్యా సైనిక సాయం అంతో ఇంతో అందుతోంది. సిరియా పరిణామాలతో రష్యా బలహీనం కావడం వల్ల, ఇదే అదనుగా అమెరికా, సహెల్‌కు సరిహద్దులలో ఉన్న నైజీరియా, బెనిన్ లను, సహెల్ దేశాల మీద దాడులకు పురిగొల్పే అవకాశం ఉంది.

2014లో రష్యా, ఇరాన్‌ల సాయంతో సిరియా సైన్యం తిరుగుబాటు దళాలను వెనక్కి నెట్టింది. ఇలా ఓటమి పొంది చెల్లాచెదురైన పలు దళాలు, టర్కీ సరిహద్దులకు దగ్గరలో ఉన్న ఇడ్లిబ్ పట్టణంలో తిరిగి జతగూడాయి. అప్పటివరకు అల్-ఖైదాలో భాగంగా ఉన్న అతి పెద్ద తిరుగుబాటు దళం, 2016లో అల్- ఖైదాతో తెగతెంపులు చేసుకుని ఇడ్లిబ్‌లో హెచ్.టి.ఎస్ (హయాత్ తహ్రీర్ అల్-షామ్ లేదా అల్-షామ్ విముక్తి కూటమి) పేరిట అవతరించి, ఇడ్లిబ్ నగర పాలనను తన అధీనంలోకి తెచ్చుకుంది. అదే హెచ్.టి.ఎస్ ఇప్పుడు డమాస్కస్‌పై జెండా ఎగరేసింది.

అల్ ఖైదాకి ఒక శాఖగా పుట్టిన హెచ్.టి.ఎస్, అల్-ఖైదా నుండి వ్యవస్థాగతంగా విడిపోయినా, భావజాలంలో మారలేదు. సిరియాని ఒక ఖిలాఫత్ (ఖలీఫా కింది ఇస్లాం పాలన)గా తీర్చిదిద్దడం వారి ఆశయం. తాము మతభ్రష్టులుగా ముద్ర వేసిన అలావీలు, ఆర్మీనిన్లు, కుర్దులు, షియాలు ఇతర మైనార్టీలపై ఇరాక్, ఉత్తర సిరియాలలో పలు చోట్ల తాను సాగించిన ఊచకోతలకి పేరుగాంచినవాడు హెచ్.టి.ఎస్ అధినేత అబూ మహమ్మద్ అల్-జోలానీ. అల్-ఖైదా అవతారం విడిచి గడ్డం కత్తిరించి, ఖాకీ బట్టలు వేసి విలేకరులతో ఆచితూచి మాట్లాడుతూ, కూడగట్టిన అపఖ్యాతి చెరుపుకోడానికి అల్-జోలాని ఇపుడు చేస్తున్న ప్రయత్నాలు అన్నీ ఇన్నీ కావు. అంతర్జాతీయ మీడియా ద్వారా, ఇతనికంటిన అల్-ఖైదా నెత్తుటి మరకలు తుడిచి, ఒక సిరియా ప్రజాస్వామ్యవాదిగా వల్లె వేసే ప్రయత్నం కనిపిస్తోంది.

సిరియా దేశస్తులైన ఇద్దరు మిత్రులతో డిసెంబర్ 12న నేను మాట్లాడినప్పుడు, మైనార్టీ సముదాయాలకు చెందిన ఆ ఇద్దరూ ప్రాణ భయం వెల్లడించారు. ఇప్పుడున్న పండగ వాతావరణం సద్దుమణిగి, మున్ముందు మైనార్టీలపై మారణకాండగా మారబోతోందని వారికి తెలుసు. వారెరుగున్న అలావి, షియా కుంటుంబాలపై ఇప్పటికే ఓ మాదిరి దాడులు మొదలయ్యాయి. 2003లో సద్దాం ప్రభుత్వం కూలిన వెంటనే ఇరాక్‌లో నెలకొన్నట్లు అనిపించిన ప్రశాంతత, తరువాత కొన్ని వారాల్లో మొదలైన అంతర్యుద్ధంగా మారిందని మరో మిత్రుడు గుర్తుచేశాడు. సిరియాలో కూడా, అనుకోని తీరులో కుప్పకూలిన పాత ప్రభుత్వ బలగాలు తేరుకుని తిరగబడతాయా అన్నది ఓ ప్రశ్న. అధికారంలోకి వచ్చిన ఈ కొత్త శక్తుల కింద సిరియా సమాజంలో ఏం జరగనుందో చెప్పడం కష్టం. ముఖ్యంగా యుద్ధ కాలంలో పక్క దేశాలకు చెదిరిపోయిన 70 లక్షల మంది సిరియన్లలో కొందరు వెనక్కి రాబోతున్నారు. వీరు తమ కష్టాలకు కారకులుగా ఎంచినవారిపై కక్ష సాధింపు దాడులకు పాల్పడే అవకాశం ఎక్కువ. ఇది శాంతితో ముగిసే యుద్ధం కాదు.

ఈ సంక్షోభంలో నలుగుతున్న సిరియన్ ప్రజల పరిస్థితి అర్థం చేసుకుంటూనే, ఈ పరిణామాల ప్రభావం పొరుగు దేశాలపైన, అంతర్జాతీయంగానూ ఎలా ఉండనుందో అంచనాకు రావడం కూడా అవసరం. ఇజ్రాయిల్ నుండి, సహెల్ ప్రాంత దేశాల వరకు దీనిప్రభావం ఎలా ఉంటుందో చూద్దాం.

❖ ఇజ్రాయిల్. అంతర్యుద్ధంలో తలమునకలై వున్న సిరియా బలహీనతను సందుగా తీసుకున్న ఇజ్రాయిల్, గత పదేళ్లుగా సిరియాలోని సైనిక స్థావరాలపై ఎడతెరపిలేని బాంబు దాడులు చేసి, సిరియా అధికార సైన్యాలనూ, వారి మిత్ర దళాల (ముఖ్యంగా ఇరాన్, హిజ్బుల్లాల) యుద్ధ సామర్థ్యాలను బలహీనం చేసింది. గత ఏడాదిగా పాలస్తీనాలో జరుపుతున్న మారణకాండను తీవ్రం చేస్తూనే, మరో పక్క సిరియాలోని ఇరాన్, హిజ్బుల్లా దళాల సరఫరాలపై బాంబు దాడులను ముమ్మరం చేసింది. దానితో ఆగకుండా, హిజ్బుల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ హసన్ నస్రల్లాను చంపి, హిజ్బుల్లా పునాదులున్న దక్షిణ లెబనాన్‌పై ఆక్రమణ దాడి చేసింది. మరో వైపు, ఇడ్లిబ్ నుండి డమాస్కస్ మీద దాడికి వస్తున్న హెచ్.టి.ఎస్ సైన్యాలకు ఇజ్రాయిలీ వైమానిక రక్షణ కల్పిస్తూ, సిరియా ప్రభుత్వ సైన్యాలపై, వారి స్థానాలపై దాడులు చేసి సిరియా అరబ్ సైన్యాన్ని (అసద్ ప్రభుత్వ సైన్యం) నిర్వీర్యం చేసింది. డమాస్కస్ హెచ్.టి.ఎస్ బలగాలు స్వాధీనమవడంతో, ఇజ్రాయిల్, 1973 నుండి తమ ఆక్రమణలో ఉన్న గొలాన్ మిట్టలలోని (గోలాన్ హైట్స్) తన సైన్యాన్ని (డివిజన్-210) బలోపేతం చేసి, అక్కడ ఐక్య రాజ్య సమితి ఏర్పరిచిన బఫర్ జోన్‌పై దాడి చేసి ఆక్రమించింది. అంతే కాదు. ఆ బఫర్ జోన్‌ను దాటి ఇజ్రాయిల్ ట్యాంకులు డమాస్కస్‌కు దగ్గరలోకి వచ్చాయి. ఇజ్రాయిల్ సైన్యాలు సిరియాలో ఇంత లోనికి చొచ్చుకు వచ్చినా, అధికారంలోకి వచ్చిన హెచ్.టి.ఎస్ నుండి ఎటువంటి ప్రతిఘటనా లేదు.

❖ టర్కీ. సిరియాలో 2011లో తిరుగుబాటు మొదలైన నాటి నుండే, టర్కీ ప్రభుత్వం దానికి సైనిక, ఆర్థిక సహాయాలు చేస్తూ వచ్చింది. సిరియా నుండి వెలివేయబడ్డ ముస్లిం సోదర కూటమి ప్రభుత్వానికి ఇస్తాంబుల్‌లో నెలవు కల్పించింది. 2020లో సిరియా అరబ్ సైన్యం (అసద్ ప్రభుత్వ సైన్యం) ఇడ్లిబ్‌కి పారిపోయిన తిరుగుబాటు దళాలపై సైనిక చర్య మొదలెట్టినపుడు టర్కీ సిరియా మీద దాడి చేసి, అసద్ ప్రభుత్వం మెడలు వంచి, తాము ఇడ్లిబ్‌పై దాడి చేయబోమన్న ఒప్పందం వారిపై రుద్దింది. ఇడ్లిబ్ నుండి వెళ్ళి డమాస్కస్‌ని తమ ఆధీనంలోకి తీసుకున్న, సాయుధ దళాల్లోని వారంతా దాదాపుగా టర్కీ నుండి శిక్షణ పొందినవారే. ఉత్తరాన కుర్దులతో, దక్షిణాన సిరియా అరబ్ సైన్యాలతో పోరాడడానికి కావాల్సిన ఆయుధాలను వీరికి టర్కీ అందించింది. టర్కీ చొరవతోటే మధ్య ఆసియా నుండి ఎందరో సాయుధ ఇస్లామిక్‌వాదులు వచ్చి హెచ్.టి.ఎస్ లో కలిశారు. ఇలా చేరినవారిలో చైనా నుండి వచ్చిన ఈగుర్లు కూడా ఉన్నారు. గత పదేళ్ళలో, టర్కీ సిరియాపై రెండు సార్లు దాడి చేసి, కొంత భూభాగాన్ని ఆక్రమించి, అది చారిత్రికంగా టర్కీకి చెందాల్సినదని సమర్థించుకుంది. టర్కీ గుప్పిట్లో ఉన్న ఆ భూభాగం, హెచ్.టి.ఎస్ ఏలుబడిలో ఉన్న సిరియాకి తిరిగిరాదన్నది స్పష్టం.

❖ లెబనాన్ ఇరాక్. 2003లో సద్దాం హుస్సేన్ పతనం తరువాత-లెబనాన్, సిరియాలోని తన కూటమి మిత్రులకు (హిజ్బుల్లా, అసద్ ప్రభుత్వం) సరఫరాల కోసం ఇరాన్, సిరియా గుండా ఒక భద్రమైన తోవ ఏర్పరిచింది. ప్రభుత్వ మార్పుతో, ఆ దారుల్లో హిజ్బుల్లాకి సామాగ్రి పంపడం ఇప్పుడు కష్టతరం. లెబనాన్, ఇరాక్ సరిహద్దుల్లో ఉన్న సిరియా, ఈ రోజు ఓ అల్- భావజాలం ఉన్న సంస్థ ఏలుబడి కిందకు వచ్చింది. ఆ ప్రాంతంలో ఏం జరుగబోతోందన్నదానిపై ఒక స్పష్టత లేనప్పటికీ, ఈ రెండు దేశాలలో షియాలను దెబ్బతీయాలని చూసే అల్-ఖైదాకి అనువైన పరిస్థితులు ఏర్పడ్డాయని చెప్పగలం.

❖ పాలస్తీనా. పాలస్తీనా విమోచన పోరాటంపై, అక్కడ ఇజ్రాయిల్ సాగిస్తున్న ఊచకోతపై సిరియాలోని పరిణామాలు తీవ్ర ప్రభావం చూపనున్నాయి. హెచ్.టి.ఎస్ కి సదుపాయంగా, అసద్ సైన్యాలను బలహీనపరచడంలో ముఖ్య పాత్ర పోషించిన ఇజ్రాయిల్ పాలస్తీనాలో సాగిస్తున్న ఆగడాలను, దురాక్రమణను అల్-జోలాని ఖండించి, ఎదిరించే అవకాశాలుగానీ లేదా హమాస్, హిజ్బుల్లాలకు ఇరాన్ నుండి సిరియా ద్వారా వచ్చే సరఫరాలను అనుమతించే అవకాశంగానే లేదనే చెప్పాలి. అతని పేరే గోలాన్ ప్రాంతవాడని సూచించినా, ఇజ్రాయిల్‌తో పోరాడి దాని ఆక్రమణ కిందున్న గోలాన్ మిట్టల్ని (గోలాన్ హైట్స్‌ని) తిరిగి సిరియా కిందికి తెచ్చే ఆలోచన, అల్ 'జోలానీ' ప్రభుత్వానికి లేదు. సిరియా, లెబనాన్‌లలో ఇజ్రాయిల్ ఈ మధ్య కబళించిన ప్రాంతాలు దానికి కవచంలా పని చేస్తూ, పూర్వం ఈజిప్ట్, జోర్డాన్లతో కుదుర్చుకున్న శాంతి ఒప్పందాలతో (1979, 1994) కలిపి ఇజ్రాయిల్‌కి కొత్త ధీమాని తెచ్చిపెట్టాయి. ఇజ్రాయిల్ పొరుగు దేశాలేవీ దాన్ని ఎదిరించే స్థితిలో ఈరోజు లేవు. దీనితో పాలస్తీనా పోరాటం ఆసాంతం ఒంటరిదైంది. వారి పోరు ఆగేది కాకున్నా, పోరాటానికి కావాల్సిన సామాగ్రి, సాయం అందించే పొరుగువారు ఎవరూ మిగల్లేదు.

> అమెరికా, ఇజ్రాయిల్ పేరుకి రెండూ వేర్వేరు దేశాలైనా, అంతర్జాతీయ రాజకీయాలలో ఒక్కటిగానే పరిగణించాలి. ఇజ్రాయిల్ విజయం, అమెరికాకి కూడా గెలుపే. సిరియాలో ప్రభుత్వ మార్పు వల్ల ఇరాన్‌కే కాదు, రష్యాకి కూడా ఓ గట్టి దెబ్బ. రష్యాని బలహీన పరచాలన్న అమెరికా దీర్ఘకాలిక వ్యూహానికి ఇదో గెలుపు.

❖ సహెల్ ప్రాంతం. అమెరికా, ఇజ్రాయిల్ పేరుకి రెండూ వేర్వేరు దేశాలైనా, అంతర్జాతీయ రాజకీయాలలో ఒక్కటిగానే పరిగణించాలి. ఇజ్రాయిల్ విజయం, అమెరికాకి కూడా గెలుపే. సిరియాలో ప్రభుత్వ మార్పు వల్ల ఇరాన్‌కే కాదు, రష్యాకి కూడా ఓ గట్టి దెబ్బ. రష్యాని బలహీన పరచాలన్న అమెరికా దీర్ఘకాలిక వ్యూహానికి ఇదో గెలుపు. మొన్నటి వరకు ఆఫ్రికా దేశాలకు వెళ్ళే రష్యా రవాణా విమానాలు సిరియా విమానాశ్రయాలలో ఇంధనం నింపుకునేవి. ఆ సదుపాయం రష్యాకు ఇకపై ఉండదు. ఆఫ్రికాకు వెళ్ళే రష్యా సైనిక విమానాలకు, ముఖ్యంగా సహెల్ దేశాలకు వెళ్ళే విమానాలకు మార్గ మధ్యంలో ఇంధనం దొరకడం ప్రస్తుతం అనిశ్చితం. సహెల్ దేశాలైన బుర్కినా ఫాసో, మాలి, నైజర్‌లలో అమెరికా సామ్రాజ్యవాదాన్ని వ్యతిరేకించే జాతీయ ప్రభుత్వాలు ఈ మధ్య ఏర్పాటయ్యాయి. ఇప్పటిదాకా వీటికి రష్యా సైనిక సాయం అంతో ఇంతో అందుతోంది. సిరియా పరిణామాలతో రష్యా బలహీనం కావడం వల్ల, ఇదే అదనుగా అమెరికా, సహెల్‌కు సరిహద్దులలో ఉన్న నైజీరియా, బెనిన్ లను, సహెల్ దేశాల మీద దాడులకు పురిగొల్పే అవకాశం ఉంది. ఈ ప్రాంత పరిణామాలను మున్ముందు జాగ్రత్తగా గమనించాల్సిన అవసరం ఉంది.

/వ్యాసకర్త 'లెఫ్ట్‌వర్డ్ బుక్స్' సంపాదకులు/

ధ్యేయపు దారి పట్టుకు వెళితే, గమ్యం కాదా 'మధుశాల'

వ్యాఖ్య

డా|| దేవరాజు మహారాజు

ఒక లోతైన తాత్విక చింతనతో, నిగూఢమైన భావావేశంతో జలపాతంలా సాగిపోయిన...ప్రసిద్ధ హిందీకవి, పద్మభూషణ్ డాక్టర్ హరివంశ్ రాయ్ బచ్చన్ కావ్యం 'మధుశాల' నన్ను ఆకట్టుకుంది. దాన్ని ఎలాగైనా తెలుగు పాఠకులకు అందించాలని తహతహలాడాను. కానీ, నేనేమో భాషా పండితుణ్ణి కాదు. హిందీ మూలంలో ఉన్న ఆ లయలు, హొయలు తెలుగులోకి తెచ్చేదెట్లా? అదే భావాన్ని తెలుగు వచన కవిత్వంలోకి మారిస్తే బావుండదు. తేలిపోతుంది. మరి ఎలా? ఎలా అని కూర్చుంటే లాభం లేదు. శ్రమించాల్సిందే. సాధించాల్సిందేనని కొన్ని నెలలపాటు నేను మధుశాల వెంటపడ్డాను. ఇకనేం, ఆ తర్వాత అదే నా వెంటపడుతూ ఇదిగో ఇలా వచ్చింది.

కోరుకున్న మధువేదైతే ఉందో అందలేదు నాకిప్పటికి / కోరుకున్న మధుపాత్రా అంతే, అందదు కద నాకెప్పటికి / వెర్రివాడి వలె వెంట పడితినా? అయినా అందదు ఆ సాకీ / పిచ్చివాడి వలె ఎంత తిరిగినా అందదు అందని మధుశాల.

మధువు ఇతివృత్తంగా గొప్ప కవిత్వం పండించిన హరివంశ్ రాయ్ తాగుడుకు అలవాటు పడలేదు. అంతేకాదు, ఆయనకు మధువు రుచి కూడా తెలియదన్న విషయం తెలుసుకున్నాక, ఆయనపై ఒక గౌరవభావం కలిగింది. మధుశాల-అంటే ఇక్కడ కేవలం మధుశాల కాదు. ఒక ధ్యేయానికి, ఒక గమ్యానికి అది సంకేతం! ధ్యేయాన్ని బట్టి ఒక్కొకరి మధుశాల ఒక్కో రకంగా మారుతూ ఉంటుంది. నీ హృదయపు లోతెందుందో మధుపాత్రలో లోతంతుంటుంది. నీ మనసున మత్తెంతుందో మధువున మత్తంతుంటుంది. నీ భావుకత అందం ఎంతో సాకీ అంతటి సుందరము.

ఎవ్వడెంతటి రసికుడు అయితే, అంతటి రసమయము మధుశాల. డాక్టర్ హరివంశ్ రాయ్ బచ్చన్ 1907-2003 మధ్యకాలంలో 96 ఏళ్లపాటు జీవించాడు. 30 కవితా సంపుటాలు ప్రచురించాడు. మరో 50 ఇతర గ్రంథాలు రాశాడు. ఆయన ఆత్మకథ నాలుగు సంపుటాలుగా వెలువడింది. 1935లో ప్రకటించిన 'మధుశాల' ఆయనకు జగద్విఖ్యాతిని తెచ్చిపెట్టింది. ఆ తరువాత ఆయన 'మధుబాల', 'మధు కలష్' కావ్యాలు కూడా ప్రకటించాడు. కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయం నుండి ఆంగ్ల సాహిత్యంలో డాక్టరేట్ సాధించిన మొదటి భారతీయుడీయన. నాటి భారత ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూకు ప్రేమ పాత్రుడయ్యాడు. లెక్చరర్‌గా, ఆకాశవాణి ప్రోగ్రాం ప్రొడ్యూసర్‌గా ఉన్నవాడల్లా నేరుగా భారత విదేశాంగ శాఖలో ఉన్నత పదవికి ఎంపికయ్యాడు. హిందీ మన రాష్ట్ర భాష కావడానికి ముఖ్యమైన భూమికను పోషించాడు. హిందీ సాహిత్య రంగంలో 'హాలా వాదాన్ని' (మధువాదాన్ని) ప్రతిపాదించి, పోషించినవాడిగా పేరు గడించాడు.

హిందూ ముస్లిం వేరైనా మధుపాత్ర ఒక్కటే తాగేది/మధువూ ఒకటే సాకీ 'ఒకటే' మధుశాల ఒకటే వెళ్లేది /మందిరమైనా మసీదైనా వెళ్లేవరకూ ఇద్దరు-ఒకటే /విడగొట్టేవే మందిర్ మసీద్, మనసులు కలిపేదే మధుశాల.

'హాలా - అంటే మధువు. మనిషి తనకు కావాల్సిన దాన్ని వెతుక్కోవడంలోనే ఆనందం పొందుతూ ఉంటాడు. 'మధువు' అంటే మధువే కానక్కర్లేదన్నది ఆయన చెప్పే అంతరార్థం. ఉమర్ ఖయ్యాం, గాలిబ్, జఫర్, మీర్, కులీ, వలీ వంటి ఉరుదూ మహాకవుల అడుగు జాడల్లో, వారి బాణీలో మధువు - మధుపాత్ర - సాకీ- మధుశాల వంటి పదాలనే వాడుతూ - వారికి భిన్నంగా సమకాలీన జీవితం, తాత్వికత, దేశభక్తి, మత సామరస్యం, పర్యావరణ పరిరక్షణ వంటి అనేక విషయాలపై ఆయన కవితలల్లారు. ఉదాహరణకు ఈ కింది కవితా చరణాలు గమనించండి. విషయం అర్థమవుతుంది.

> మనిషి తనకు కావాల్సిన దాన్ని వెతుక్కోవడంలోనే ఆనందం పొందుతూ ఉంటాడు. 'మధువు' అంటే మధువే కానక్కర్లేదన్నది ఆయన చెప్పే అంతరార్థం. ఉమర్ ఖయ్యాం, గాలిబ్, జఫర్, మీర్, కులీ, వలీ వంటి ఉరుదూ మహాకవుల అడుగు జాడల్లో, వారి బాణీలో మధువు - మధుపాత్ర - సాకీ- మధుశాల వంటి పదాలనే వాడుతూ - వారికి భిన్నంగా సమకాలీన జీవితం, తాత్వికత, దేశభక్తి, మత సామరస్యం, పర్యావరణ పరిరక్షణ వంటి అనేక విషయాలపై ఆయన కవితలల్లారు.

హిమశ్రేణులే ద్రాక్షాలతలు హిమజలమే ప్రవహించే మధువు/నదులన్నీ సాకీ హొయలవగా కెరటాలే మధుపాత్రలు కాగా /తాగిన మత్తులో పచ్చగ ఊగెను పంట పొలాలు కాలం గతిలో/ప్రపంచానికిది ఆదర్శం వ్యవసాయ భారతం మధుశాల.

ధీరపుత్రుల హృదయ రుధిరమే అయినది నేడు రక్తపు మధువు/దేశభక్తుల ఆశీస్సుల మధుపాత్ర తీసుకుని ముందుకు నడువు/అతి ఉదారము గుణము భారతిది, త్యాగశీలి సాకీ /బలికోరే స్వాతంత్రమే కాళిక - ఇక బలి వేదిక మధుశాల - ఇలా విషయమేదైనా దాన్ని మధుశాల పరిధిలోకి లాగి, అత్యద్భుతమైన పద చిత్రాలతో రక్తి కట్టించడం-హరివంశ్ రాయ్ సాధించగలిగాడు. విశ్వమానవ కుటుంబాన్ని ఆయన ఇలా ఒకచోట నమోదు చేశాడు.

మనమవుదాం ఇక పరస్పరం, ఒకరికి ఒకరం మధుశాల/ధ్యేయపు దారి పట్టుకు వెళితే గమ్యం కాదా మధుశాల?/కళ్లకు కనబడునది ఏదైనా, ఇక కళ్లలో ఉన్నది మధుశాల/ అంతట కనబడు అన్ని వేళలా- విశ్వవ్యాప్తమిది మధుశాల!

హరివంశ్ రాయ్ బచ్చన్ నవంబర్ 27, 1907న అలహాబాదు దగ్గర్లోని ఒక చిన్న గ్రామంలో పుట్టాడు. వారిది ఒక సాధారణ మధ్య తరగతి కుటుంబం. వారి వంశంలో కొనసాగుతూ వస్తున్న ఆచారం ప్రకారం కాయస్థ పాఠశాలలో ఉరుదూ చదువుకుని, 1925లో మెట్రిక్యులేషన్, 1929లో ప్రథమ శ్రేణిలో బి.ఏ (అలహాబాదు విశ్వవిద్యాలయం), తర్వాత బి.టి, మరికొంత కాలానికి బనారస్ విశ్వావిద్యాలయం నుండి యం.ఎ. పూర్తిచేశాడు. మధ్య కాలంలో కొన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయుడిగా పనిచేశాడు. ఆ సమయంలోనే గాంధీజీ అనుచరుడిగా మారి, దేశ స్వాతంత్రోద్యమంలోకి దూకాడు. 1941-52 మధ్య కాలంలో అలహాబాదు యూనివర్సిటీలో ఇంగ్లీషు బోధించాడు. తర్వాత రెండేళ్ల కేంబ్రిడ్జిలోని సెయింట్ కేథరిన్ కాలేజిలో డాక్టరేట్ సాధించి, స్వదేశం తిరిగి వచ్చాడు. ఆ తర్వాత వరుసగా మధుశాల, మధుబాల, మధుకలష్ వంటి అనేక కవితా సంపుటాలు 1932-1961 మధ్యకాలంలో ప్రకటించాడు.

నిజానికి హరివంశ్‌రాయ్ సాహిత్య రంగ ప్రవేశం 1930లో కథా రచనతో ప్రారంభమైంది. మూడు నాలుగేళ్ల కథలు రాశాడు. మొదటి కథా సంపుటి రాత ప్రతిని 'హిందుస్థానీ అకాడెమీ'కి పంపాడు. కానీ, వారు దాన్ని తిరుగు టపాలో తిప్పిపంపారు. ఉక్రోషంతో ఆయన రాతప్రతిని చెత్తబుట్టకు సమర్పించి, కథారచనకు స్వస్తి చెప్పాడు. తర్వాత కవితా ప్రక్రియలో కృషి ప్రారంభించి జనవరి 1932లో 'తేరా హార్' తొలి కవితా సంపుటి ప్రకటించాడు. క్యా భూలూ (క్యా యాద్ కరూ' 'నీడ్ క నిర్మాణ్', 'ఫిర్ బసేరేసే దూర్', 'దశ్ ద్వార్ సే సోపాన్ తక్' అనే శీర్షికలతో ఆత్మకథ నాలుగు సంపుటాలలో వెలువరించాడు. ఈ నాలుగింటి సారాంశం



క్లుప్తంగా 'ఇన్ ది ఆఫ్టర్‌నూన్ ఆఫ్ టైమ్' శీర్షికతో ఇంగ్లీషులో వెలువడింది. దానికే ఆయనకు సరస్వతీ సమ్మాన్ (1991) లభించింది.

హరివంశ్ రాయ్ తన యాభైయ్యేళ్ల సాహిత్య జీవితంలో కొన్ని ముఖ్యమైన అనువాదాలు కూడా చేశారు. ఉమర్ ఖయ్యాం, వై.బి.ఈట్స్‌లను హిందీలోకి అనువదించాడు. హిందీ సాహిత్య రంగంలో ఆయన చేసిన కృషికి సాహిత్య అకాడెమీ అవార్డు, సోవియట్ ల్యాండ్ అవార్డు, ఆఫ్రో ఏసియన్ రచయితల సమాఖ్యవారి లోటస్ అవార్డు, సరస్వతి సమ్మాన్ వంటి అత్యున్నత పురస్కారాలు స్వీకరించిన హరివంశ్ రాయ్‌కి 1976లో భారత ప్రభుత్వం 'పద్మభూషణ్' ప్రకటించి గౌరవించింది. 1966లో రాజ్యసభకు నామినేట్ అయ్యాడు. 2003లో భారత తపాలా శాఖ పోస్టల్ స్టాంపు విడుదల చేసింది. "నా కవిత్వం మోహంతో మొదలై, మోహ బంధంతో ముగిసింది"-అని హరివంశ్‌రాయ్ తన ఆత్మకథలో చెప్పుకున్నాడు. 19వ యేట 14 ఏళ్ల శ్యామను పెళ్లాడితే ఆమె టి.బితో చనిపోయింది. అందువల్ల, 14 ఏళ్ల తర్వాత 1941లో తేజి సూరి అనే సిక్కు యువతిని పెళ్లి చేసుకున్నాడు. ఇప్పుడున్న బచ్చన్లు ఆమె సంతానమే.

(జనవరి 18న హరివంశ్ రాయ్ వర్ధంతి)

/ వ్యాసకర్త కేంద్ర సాహిత్య అకాడెమీ అవార్డు గ్రహీత, జీవ శాస్త్రవేత్త /

బొగ్గు కుంభకోణం కేసు నుంచి తప్పుకున్న జస్టిస్ విశ్వనాథన్

న్యూఢిల్లీ: బొగ్గు కుంభకోణంపై నమోదైన కేసులను విచారిస్తున్న ధర్మాసనం నుంచి సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కెవి విశ్వనాథన్ తప్పుకున్నారు. ఓ కేసులో తాను న్యాయవాదిగా వాదించినట్లు ఆయన పేర్కొన్నారు. బొగ్గు స్కామ్‌పై కేసుల విచారణకు కొత్త ధర్మాసనాన్ని ఏర్పాటు చేయనున్నట్లు చీఫ్ జస్టిస్ సంజీవ్ ఖన్నా తెలిపారు. సుప్రీం ధర్మాసనంలో జస్టిస్ సంజయ్ కుమార్ కూడా ఉన్నారు. ఫిబ్రవరి 10వ తేదీ నుంచి జరిగే విచారణల కోసం కొత్త త్రిసభ్య ధర్మాసనాన్ని ఏర్పాటు చేయనున్నట్లు చీఫ్ జస్టిస్ సంజీవ్ ఖన్నా వెల్లడించారు. బొగ్గు కుంభకోణాలపై హైకోర్టుల్లో విచారణ చేపట్టరాదు అని గతంలో సుప్రీం పేర్కొన్నది.

అమానుష శ్రమదోపిడీ

- పనిగంటల పెంపు ప్రతిపాదనపై సిఐటియు
- కార్మికుల రక్తాన్ని, స్వేదాన్ని పీల్చేస్తున్నారని మండిపాటు
- తగ్గుతున్న వేతనాలు... పెరుగుతున్న కార్పొరేట్ లాభాలు
- వారానికి ఐదు రోజులు, 35 గంటలే పని ఉండాలని డిమాండ్

న్యూఢిల్లీ : వారానికి 90 పనిగంటలు ఉండాలంటూ ఎల్ అండ్ టి అధిపతి ఎస్ఎన్ సుబ్రమణ్యం చేసిన వ్యాఖ్య తీవ్ర దుమారాన్ని రేపుతోంది. పలు కార్మిక సంఘాలు ఆ వ్యాఖ్యలను ఖండించాయి. వారానికి 70 పనిగంటలు ఉండాలంటూ 2023లో ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నారాయణమూర్తి చేసిన చేసిన ప్రతిపాదనకు కూడా ఇలాగే తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. ఎల్ అండ్ టి అధిపతి చేసిన తాజా వ్యాఖ్యపై సిఐటియు మండిపడింది. కార్పొరేట్ శక్తులు పోటీ పడుతూ కార్మికుల రక్తాన్ని, స్వేదా న్ని పీల్చి పిప్పి చేస్తున్నాయని సిఐటియు ప్రధాన కార్యదర్శి తపన్ సేన్ ఓ ప్రకటనలో ఆగ్రహం వ్యక్తం చేశారు.

కార్మికుల పనిగంటలను పెంచేందుకు మోడీ నేతృత్వంలోని మతతత్వ-కార్పొరేట్ ప్రభుత్వంతో బడా కార్పొరేట్ సంస్థల అధిపతులు చేయి కలిపారని సిఐటియు విమర్శించింది. వారానికి ఐదు రోజుల పనిదినాలు, 35 పనిగంటలు మాత్రమే ఉండాలని డిమాండ్ చేసింది. ఇప్పటికే పెంచిన పనిగంటలు కార్మికుల ఆరోగ్యం, సామాజిక జీవనంపై ప్రభావం చూపుతున్నాయని ఆందోళన వ్యక్తం చేసింది. 'ఇంత జరుగుతున్నా అమానుషమైన పని పరిస్థితులతో ఉద్యోగాలలో కోత పెట్టేందుకు, కార్మిక ఖర్చులను తగ్గించుకునేందుకు కార్పొరేట్ వర్గం పైశాచిక కసరత్తు జరుపుతోంది. తమ లాభాల కోసం ఖర్చులు తగ్గించుకోవాలని అనుకుంటోంది. సమర్థత-ఉత్పాదకత ముసుగులో కార్మికుల శ్రమను మరింతగా దోచుకోవాలని చూస్తోంది. వీరి ప్రయత్నాల కారణంగా 2022లో 11,486 ఆత్మహత్యలు జరిగాయని క్రైమ్ బ్యూరో రికార్డులే చెబుతున్నాయి' అని తపన్ సేన్ ఆ ప్రకటనలో తెలిపారు.

'చైనా, యూరప్, అమెరికా వంటి ఉత్పాదక దేశాలతో పోలిస్తే అధికారిక రంగంలో శాశ్వత ప్రాతిపదికన పనిచేస్తున్న భారతీయ ఉద్యోగులు సైతం ఎక్కువ గంటలు పనిచేయాల్సి వస్తోంది. కార్మికుల నుండి ఆమానవీయంగా శ్రమను దోచుకుంటున్నారు. జోడించిన నికర విలువలో (వస్తువు లేదా సేవ విలువ నుంచి దాని ఉత్పత్తి ఖర్చును తీసివేయగా వచ్చింది) వేతనాల వాటా పడిపోవడం శ్రమ దోపిడీని సూచిస్తోంది. 1990-91లో వేతనాల వాటా 27.64 శాతం ఉంటే 2022-23 నాటికి 15.94 శాతానికి తగ్గింది. అదే సమయంలో నికర లాభాల వాటా 19.06 శాతం నుండి 51.92 శాతానికి పెరిగింది' అని తపన్‌సేన్ వివరించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి విధేయత చూపుతున్న కార్పొరేట్ సంస్థలు ఒక దాని వెంట ఒకటిగా పనిగంటలను పెంచేందుకు ప్రయత్నిస్తున్నాయని తెలిపారు. లేబర్ కోడ్లను ఇంకా నోటిఫై చేయకపోయినా బిజెపి పాలిత రాష్ట్రాలతోపాటు కొన్ని బిజెపియేతర పార్టీల పాలనలోని రాష్ట్రాలు కూడా పనిగంటలను పెంచేందుకు ప్రయత్నిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ ప్రయత్నాలను ప్రతిఘటించాలని తపన్ సేన్ ఆ ప్రకటనలో కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు.

స్పేస్ వాక్ చేసిన సునీతా విలియమ్స్!

కేప్ కేన్వరా, ఫ్లోరిడా : గత ఏడు మాసాలుగా అంతర్జాతీయ రోదసీ స్టేషన్‌లో చిక్కుకుపోయిన ఇద్దరు వ్యోమగాముల్లో ఒకరైన సునీతా విలియమ్స్ తాజాగా గురువారం స్పేస్‌వాక్ చేశారు. ఈ స్పేస్‌వాక్ ఆమెకు ఎనిమిదోసారి కాగా, తాజాగా రోదసీ స్టేషన్‌కు వచ్చిన తర్వాత మొదటిది. 2012లో ఆమె చివరిసారిగా రోదసీలో నడిచారు. ప్రస్తుతం ఆమె రోదసీ స్టేషన్ కమాండర్‌గా వ్యవహరిస్తున్నారు. నాసా వ్యోమగామి నిక్ హేగ్‌తో కలిసి ఆమె కొన్ని మరమ్మతులు చేయాల్సి వచ్చింది. దాంతో ఆమె బయటకు వచ్చారు. ఆ సమయంలో తుర్క్మెనిస్తాన్ నుండి 420 కిలోమీటర్ల ఎత్తులో కక్ష్యలో తిరుగుతున్న రోదసీ స్టేషన్‌లోని ల్యాబ్ నుండి వారు బయటకు వచ్చారు. వచ్చే వారం ఆమె మరో వ్యోమగామి బుచ్ విల్మోర్‌తో కలిసి భూమికి తిరిగి వస్తారని భావిస్తున్నారు. వారం రోజుల పర్యటన కోసం వీరిద్దరు గత జూన్‌లో రోదసీకి వెళ్ళారు. అనుకోని సాంకేతిక సమస్యలు ఎదురవడంతో అక్కడే వుండిపోవాల్సి వచ్చింది.

స్పేడెక్స్ అనుసంధానం విజయవంతం : ఇస్రో

న్యూఢిల్లీ : స్పేడెక్స్ డాకింగ్ ప్రయోగం విజయవంతమైనట్లు భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) ప్రకటించింది. అమెరికా, రష్యా, చైనా తర్వాత ఈ చారిత్రాత్మక ప్రయోగాన్ని చేపట్టిన నాలుగో దేశంగా భారత్ నిలిచింది. డిసెంబర్ 30న పిఎస్ఎల్‌వి సి60 ద్వారా ప్రయోగించిన రెండు ఉపగ్రహాలు ఎస్‌డిఎక్స్ 01 (ఛేజర్), ఎస్‌డిఎక్స్ 02 (టార్గెట్)లను ఇస్రో టెలిమెట్రీలోని మిషన్ ఆపరేషన్స్ కాంప్లెక్స్ (ఎంఒఎక్స్) నుండి అంతరిక్షంలోకి అనుసంధానం చేసినట్లు ఇస్రో ప్రకటించింది. క్లిష్టతరమైన డాకింగ్ విధానాన్ని ఇస్రో టెలిమెట్రీ, ట్రాకింగ్, కమాండ్ నెట్‌వర్క్ (ఐఎస్‌టిఆర్‌ఎసి) పర్యవేక్షించిందని తెలిపింది. అంతరిక్ష నౌక డాకింగ్ పూర్తయిందని, ఇదో చారిత్రాత్మక క్షణమని ఇస్రో సోషల్ మీడియా ఎక్స్‌లో పేర్కొంది. చంద్రునిపైకి భారతీయ వ్యోమగామిని పంపడం, చంద్రుని నుండి నమూనాలను భూమిపైకి తీసుకురావడం, భారతీయ అంతరిక్ష కేంద్రం నిర్వహణకు ఈ సాంకేతికత అవసరమని తెలిపింది.

పట్టపగలే ఎటిఎం వాహనం లూటీ

- దోపిడీ దొంగల కాల్పుల్లో గార్డు మృతి

బీదర్ : కర్ణాటకలోని బీదర్‌లో దోపిడీ దొంగలు బీభత్సం సృష్టించారు. ఎటిఎంలో డబ్బులు పెట్టేందుకు వచ్చిన వాహనంపై గురువారం ఉదయం జరిపిన కాల్పుల్లో సెక్యూరిటీ గార్డు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, ఇద్దరు బ్యాంకు సిబ్బందికి గాయాలయ్యాయి. దాడి అనంతరం డబ్బు పెట్టెలతో దుండగులు అక్కడి నుంచి ఉడాయించారు. అందులో సుమారు రూ.93 లక్షల నగదు ఉన్నట్లు సమాచారం. దాడి సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన అక్కడికి చేరుకొని పరిస్థితిని పరిశీలించారు. గాయపడిన సిబ్బందిని సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దొంగల కోసం తీవ్రంగా గాలిస్తున్నారు.

సంఘటనా స్థలంలో ఆధారాలు సేకరిస్తున్న ఫోరెన్సిక్ నిపుణులు

25, 26 తేదీల్లో ఇండోనేషియా అధ్యక్షుని పర్యటన

న్యూఢిల్లీ : ఈ నెల 25, 26 తేదీల్లో ఇండోనేషియా అధ్యక్షులు ప్రబోవా సుబియాంటో దేశంలో పర్యటించనున్నారు. ప్రధాని నరేంద్ర మోడీ ఆహ్వానం మేరకు 76వ రిపబ్లిక్ డే వేడుకలకు ముఖ్యఅతిథిగా విచ్చేస్తున్న ఆయన రెండు రోజులు దేశంలోనే ఉంటారు. 2024 అక్టోబర్‌లో ప్రబోవా సుబియాంటో ఇండోనేషియా అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత.. భారత్‌లో ఆయన అడుగుపెట్టడం ఇదే తొలిసారి అని విదేశాంగ శాఖ ప్రకటించింది. ఈ పర్యటన రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను మెరుగుపరిచేందుకు దోహదపడుతుందని తెలిపింది. ప్రాంతీయ, ప్రపంచ సమస్యలను చర్చించడానికి అవకాశాన్ని కల్పిస్తుందని విదేశాంగ శాఖ పేర్కొంది. సుబియాంటో 2020లో ఇండోనేషియా రక్షణ మంత్రిగా న్యూఢిల్లీని సందర్శి ంచారు. 1950 నుంచి భారత్ తన మిత్ర దేశాల అధినేతలను గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఆహ్వానించడం ఆనవాయితీగా వస్తోంది. 1952, 53, 66ల్లో మాత్రమే విదేశీ అథితులు లేకుండా రిపబ్లిక్ డే వేడుకలను నిర్వహించారు. 2024లో ఫ్రెంచ్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్, 2023లో ఈజిప్టు అధ్యక్షుడు అబ్దెల్ ఫట్టా ఎస్-సిసి ముఖ్య అతిథిగా వచ్చారు. 2021, 2022 సంవత్సరాల్లో కరోనా కారణంగా గణతంత్ర దినోత్సవ వేడుకలకు అతిథులను ఆహ్వానించలేదు.

గోద్రా రైలు ఘటనపై ఫిబ్రవరి 13న సుప్రీంలో విచారణ

న్యూఢిల్లీ : 2002 నాటి గోద్రా రైలు ఘటనపై ఫిబ్రవరి 13వ తేదీన విచారణ చేపట్టనున్నట్లు సుప్రీంకోర్టు తెలిపింది. గుజరాత్ ప్రభుత్వంతోపాటు అనేక మంది దాఖలు చేసిన పిటీషన్లపై విచారణ చేపట్టనున్నది. ఈ కేసు విచారణకు మరో తేదీని ఇవ్వబోమనని జస్టిస్ జెకె మహేశ్వరి, అరవింద్ కుమార్‌లతో కూడిన ధర్మాసనం తెలిపింది. 2002, ఫిబ్రవరి 27వ తేదీన సబర్మతి రైలుకు చెందిన ఎస్-6 బోగీలో చెలరేగిన మంటల్లో సుమారు 59 మంది ప్రయాణికులు మరణించారు. ఆ కేసులో 2017లో గుజరాత్ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను సవాల్ చేస్తూ అనేక మంది సుప్రీంలో అప్పీల్ చేసుకున్నారు. జీవిత ఖైదు శిక్ష పడిన 11 మంది నిందితులకు మరణశిక్ష విధించాలని కోరుతూ గత ఏడాది ఫిబ్రవరిలో గుజరాత్ సర్కారు సుప్రీంను ఆశ్రయించింది. గురువారం విచారణ సమయంలో ఓ నిందితుడి తరపున లాయర్ హాజరైనా, ఆధారాలు సమర్పించలేకపోయారు. గత ఏడాది నుంచి ఈ కేసును ఇప్పటి వరకూ అయిదుసార్లు వాయిదా వేశామని, మళ్లీ వాయిదా వేయబోమని జస్టిస్ మహేశ్వరి తెలిపారు. కొందరు నిందితులకు చెందిన క్షమాభిక్ష పిటీషన్లు ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్నట్లు సుప్రీంకోర్టుకు న్యాయవాది తెలిపారు. గుజరాత్ ప్రభుత్వ అప్పీల్‌పై ముందుగా విచారణ చేపట్టాలని సీనియర్ న్యాయవాది సంజయ్ హెగ్డే కోరారు.

సొంత కారు, ఇల్లు లేదు..

- ఆస్తుల వివరాలు ప్రకటించిన కేజ్రీవాల్

న్యూఢిల్లీ : తనకు సొంత ఇల్లు, కారు లేదని ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ తన అఫిడవిట్‌లో పేర్కొన్నారు. న్యూఢిల్లీ స్థానానికి నామినేషన్ దాఖలు చేసిన ఆయన తన ఆస్తుల వివరాలను వెల్లడించారు. 14 క్రిమినల్ కేసులను ఎదుర్కొంటున్నట్లు పేర్కొన్నారు. తనకు మొత్తం రూ.1.73 కోట్ల ఆస్తులు ఉన్నట్లు తెలిపారు. ప్రస్తుతం తన చేతిలో రూ.40,000 నగదు, తన భార్య సునీత కేజ్రీవాల్ చేతిలో రూ.32,000 నగదు ఉన్నట్లు పేర్కొన్నారు. తన భార్య సునీత మొత్తం ఆస్తుల విలువ రూ.2.5 కోట్లుగా పేర్కొన్నారు. అందులో రూ.25 లక్షల విలువైన 320 గ్రాముల బంగారంతోపాటు రూ.92 వేల విలువైన కేజీ వెండి ఉన్నట్లు వెల్లడించారు. సునీతకు గురుగ్రామ్‌లో ఇల్లు, ఒక మారుతి సుజుకి బెలెనో (2017 మోడల్) కారు ఉన్నట్లు తెలిపారు. దంపతులిద్దరి ఆస్తుల విలువ రూ.4.23 కోట్లుగా ప్రకటించారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
జలవనరుల శాఖ

నం.15/2024-25, ఇ-ప్రొక్యూర్మెంట్ టెండరు నోటీసు తేది : 09.01.2025

పని పేరు : కందుల ఓబులరెడ్డి గుండ్లకమ్మ రిజర్వాయర్ ప్రాజెక్టు పర్యవేక్షణ మరియు నిర్వహణతో సహా సమర్థవంతమైన నీటి నియంత్రణ కోసం నీటిపారుదల వ్యవస్థ పునరుద్ధరణ. పని విలువ : రూ.87,75,475/-, షెడ్యూల్ అమ్మకం చివరి తేది : 27.01.2025, సా.3 గం. వరకు. మిగతా వివరాలను www.tender.apeprocurement.gov.in లో చూడగలరు. ఫోన్ : 9490165319.

సం/- పర్యవేక్షక ఇంజనీరు, కన్‌స్ట్రక్షన్ సర్కిల్, ఒంగోలు.
DIPRNo.15141/CL/ADVT/1/1/2021-22

ANDHRA PRADESH CAPITAL REGION DEVELOPMENT AUTHORITY (APCRDA)
Lenin Centre, Governorpet, Vijayawada - 520 002 (A.P.)
E-PROCUREMENT TENDER NOTICE

NIT No. 39/MAU61-USI0HB(OTH)/254/2024-HB, Dt.10.01.2025
Name of Work: "Providing Dry wall partition on existing Glass chambers Nos: 3 to 12 of Deputy Registrars / Assistant Registrar upto Ceiling levels at Main Building of High Court of AP, Nelapadu"- Estimate Amount: Rs.2,50,000/-.
The bid can be downloaded on AP e-procurement portal from 18.01.2025 to 03.02.2025 up to 14.00 Hrs. Due date for submission of Bid 03.02.2025 up to 15.00 Hrs, Technical bid opening 03.02.2025 @ 16.00 Hrs.

NIT No. 71/MAU61-ADMN0IS(INEU)/15/2024-IS, Dt. 09.01.2025
Name of Work: APCRDA-" Supply & Installation of high end Workstation Desktops (08 No's)and high end Workstation Laptops (02 No's) @ O/o APCRDA, Vijayawada" - ECV: Rs. 42,45,763/-.
The bid can be downloaded on AP e-procurement portal from 17.01.2025 to 01.02.2025 up to 14.00 Hrs. Due date for submission of Bid is 01.02.2025 up to 15.00 Hrs, Technical bid opening 01.02.2025 @ 16.00 Hrs.
For further details please refer to www.apeprocurement.gov.in and www.crda.ap.gov.in
Sd/- Commissioner, APCRDA, Vijayawada

यूनियन बैंक ऑफ इंडिया / యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా – భారత ప్రభుత్వ రంగ సంస్థ
అయోధ్యనగర్ బ్రాంచి (64070), డోర్.నెం.18/1/34, గ్రౌండ్ ఫ్లోర్, ప్రభాస్ కాలేజ్ బిల్డింగ్, సికె.రెడ్డి రోడ్డు, విజయవాడ.

డిమాండ్ నోటీసు
NOTICE UNDER SECTION 13(2) OF ACT 54 OF 2002 FOR ENFORCEMENT OF SECURITY INTEREST

ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/కో-ఆబ్లిగెంట్(లు)/హామీదారు(లు): 1) మెస్సర్స్ అంబవారాహి ఆటో మోటివ్స్, డోర్ నెం.25-6-10, 1వ అంతస్తు, శ్రీరామ్ సూర్య నారాయణ మూర్తి వీధి, వాసవి నగర్, గొల్లపూడి, విజయవాడ-520012.

నేచర్ ఆఫ్ లిమిట్	లిమిట్ (రూ. లక్షలలో)	ది.02-01-2025 నాటికి బకాయి మొత్తం (రూ.)
యూనియన్ ఎం.ఎస్.ఎం.ఈ సువిధ 640705010000139	100.00	102.09

దిగువ వివరించిన స్థిరాస్తి తనఖా: విజయవాడ-520012, భవానీపురం, కొండవీడు కల్యాణమండపం పక్క రోడ్డు, టీచర్స్ కాలనీ, ఆర్.ఎస్.నెం.44/2, ప్లాట్ నెం.12, డోర్ నెం. 76-14-226/బి లో 133 చ.గ.లలో ఉన్న ఆర్.సి.సి రూఫ్డ్ వాణిజ్య గ్రౌండ్ ఫ్లోర్ మరియు నివాస మొదటి అంతస్తు మరియు ఏ.సి.సి షీట్ రూఫ్డ్ రెండవ అంతస్తు మోటకట్ల వరలక్ష్మి గారి పేరున కలదు. హద్దులు: తూర్పు: టి.రాజా గారి ఆస్తి, దక్షిణం: నందూరు త్రినాధశర్మ మరియు నందూరు మురళీకృష్ణ గార్ల ఆస్తి, పడమర: సంటిమిరెడ్డి లక్ష్మీ శివ గారి ఆస్తి, ఉత్తరం: 30 అడుగుల వెడల్పు మున్సిపల్ రోడ్డు.

అమ్మా/ అయ్యా,
...
2) సదరు చట్టం యొక్క సెక్షన్ 13 (13) ప్రకారము ఈ నోటీసు పొందిన అనంతరం మీరు పైన చెప్పబడిన ఆస్తులను సాధారణ వ్యాపార కార్యకలాపాలు తప్ప బ్యాంకు వారి అనుమతి లేకుండా విక్రయించరాదు. మరియు లావాదేవీలు జరుపరాదు సదరు సెక్షన్‌లో నిబంధనలలో ఏ విధమైన అతిక్రమణ జరిగిన తీవ్ర పరిణామాలకు దారి తీస్తుందని గమనించగలరు.
3) SARFAESI చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) ప్రకారము ఋణగ్రహీత తనఖా ఆస్తిని గడువు లోపల విడిపించుకొనుటకు గాను దృష్టిసారించవలసి ఉన్నది.
తేది : 02-01-2025 అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

यूनियन बैंक ऑफ इंडिया / యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా – భారత ప్రభుత్వ రంగ సంస్థ
అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ, 4వ అంతస్తు, ఆంధ్రా బ్యాంక్ భవనం, ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఏపి-520001.

డిమాండ్ నోటీసు
NOTICE UNDER SECTION 13(2) OF ACT 54 OF 2002 FOR ENFORCEMENT OF SECURITY INTEREST

ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/కో ఆబ్లిగెంట్(లు) / హామీదారు(లు): 1. మెస్సర్స్ శ్రీ భాస్కర రైస్ ఇండస్ట్రీస్, సర్వే.నెం.382/2ఏ, డోర్ నెం. 5-45, శ్రీ లక్ష్మి ట్రాన్స్‌పోర్ట్ దగ్గర, విజయవాడ రోడ్, జగ్గయ్యపేట, కృష్ణాజిల్లా-521175, ఏపి. 2. శ్రీ కొత్తూరు వెంకన్న, తండ్రి: శ్రీ రామయ్య, హెచ్.నెం. 4-104, శ్రీకొండ గ్రామం, మోతే మండలం, సూర్యాపేట జిల్లా, తెలంగాణ-508206. 3. శ్రీ హసనబాద రాజేష్, తండ్రి: శ్రీ లక్ష్మీనర్సయ్య, డి.నెం. 3-296/4, శ్రీనగర్ కాలనీ, కోదాడ, సూర్యాపేట జిల్లా, తెలంగాణ రాష్ట్రం-508206. 4. శ్రీ వెంపటి వెంకటేశ్వరరావు, తండ్రి: శ్రీ కృష్ణ మూర్తి, డి.నెం. 1-44, వోయిలా సింగవరం గ్రామం, నడిగూడెం మండలం, సూర్యాపేట జిల్లా, తెలంగాణ రాష్ట్రం-508206. 5. శ్రీ కాసం శ్రీనివాసు, తండ్రి: శ్రీ సోమయ్య, డి.నెం. 1-12-9/6, నాగుబండి రామ్మూర్తి నగర్, గౌతం మోడల్ స్కూల్ ఎదురుగా, కోదాడ, సూర్యాపేట జిల్లా, తెలంగాణ రాష్ట్రం-508206. హామీదారులు: 1. శ్రీమతి. హసనబాద రమణేశ్వరి, భర్త: శ్రీ హసనబాద రాజేష్, డి.నెం. 3-296/4, శ్రీనగర్ కాలనీ, కోదాడ, సూర్యాపేట జిల్లా, తెలంగాణ రాష్ట్రం-508206. 2. శ్రీమతి అంకతి సుశీలమ్మ, భర్త: శ్రీ సైదయ్య, డోర్ నెం.2-38, కరక్కాయలగూడెం, హుజూర్‌నగర్ మండలం, సూర్యాపేట జిల్లా, తెలంగాణ-508204. 3. శ్రీ వెంపటి రంగారావు, తండ్రి: కృష్ణమూర్తి, డి.నెం.12-12/2/3, శ్రీమన్నారాయణ కాలనీ, కోదాడ, సూర్యాపేట జిల్లా, తెలంగాణ-508206.

నేచర్ ఆఫ్ లిమిట్	బకాయి మొత్తం(రూ.)	వర్తించని వడ్డీ	బకాయి మొత్తం (రూ.)
OCC	రూ. 6,53,42,457.72 పై	రూ. 4,34,42,106.48 పై	రూ. 10,91,92,164.72 పై

దిగువ వివరించిన స్థిరాస్తి తనఖా: ఆస్తి 1
పార్ట్-1: తెలంగాణ, సూర్యాపేట జిల్లా, కోదాడ మండలం, తమ్మరబండ పాలెం రెవెన్యూ గ్రామం, ఖమ్మం రోడ్, షిర్డీ సాయి నగర్, ఆర్.ఎస్. నెం. 394 & 395, డోర్ నెం. 5-1 లో 4840 చ.గ.లలో గల ఆర్.సి.సి రూఫ్డ్ వాణిజ్య భవనంలో గ్రౌండ్, మొదటి మరియు రెండవ అంతస్తులు శ్రీ హసనబాద రాజేష్, తండ్రి: లక్ష్మి నరసయ్య మరియు శ్రీమతి హసనబాద రమణేశ్వరి, భర్త: శ్రీ హసనబాద రాజేష్ గార్లకు చెందినది. హద్దులు: తూర్పు: చేగొండి సాంబయ్య & సన్స్ ఆస్తి, దక్షిణం: రోడ్డు, పడమర: విక్రేతలు డి.కోటిరెడ్డి & ఇతరులు విక్రయించిన భూమి, ఉత్తరం: వాగు.
...
తేది : 09-01-2025 అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

SMFG IndiaCredit – Pragati Ki Nayi Pehchaan
ఎస్ఎంఎఫ్‌జి ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్ (గతంలో ఫుల్లెర్టన్ ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్‌గా పేరుగలది)
కార్పొరేట్ ఆఫీసు: 10వ అంతస్తు, ఆఫీసు నం.101, 102 & 103, 2వ నార్త్ అవెన్యూ, మేకర్ మాక్సిటీ, బంద్ర కుర్ల కాంప్లెక్స్, బంద్ర (ఈస్ట్), ముంబయి-400051.
డిమాండ్ నోటీసు
...
సం/- అధీకృత అధికారి, ఎస్ఎంఎఫ్‌జి ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్ (గతంలో ఫుల్లెర్టన్ ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్)
ప్రదేశం: హైదరాబాద్, తెలంగాణ.
తేది: 17.01.2025.

Altum Credo Home Finance
ఆల్టమ్ క్రెడో హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్.
రిజిస్టర్డు ఆఫీసు: సిటిఎస్ నం.1074/1, ప్లాట్ నం.426/1, గోఖలే రోడ్, మోడల్ కాలనీ, శివాజీనగర్, పూణే-411016. మహారాష్ట్ర.
స్థిరాస్తుల అమ్మకం కొరకు వేలం ప్రకటన

దిగువ వివరించిన స్థిరాస్తులను ... తేది: 15.02.2025 (శనివారం)న ఉ॥ 11:30గం.లు నుండి సా॥ 04:30గం.ల వరకు "ఎక్కడ ఏది ఎలా ఉన్నది, అక్కడ అది అలాగే ఉంటుంది" ప్రాతిపదికన విక్రయించబడుతుంది.

రుణగ్రహీతల/ సహ-రుణగ్రహీతల & హామీదారుల పేరు, రుణ ఖాతా నంబరు (ఎల్ఎఎన్)	రికవరీచేయబడు బకాయి మొత్తాలు (సెక్యూర్డ్ డెట్)	రిజర్వు ధర	ధరావత్తు	టెండరు తెరుచు తేది & సమయం
1. పావులూరి రమేశ్, 2. కుమారి పావులూరి, 3. గణేష్ పావులూరి, 4. ఆది లక్ష్మి పావులూరి, ఎల్ఎఎన్ : S146202000033.	రూ. 3,66,122/- ఎన్‌పిఏ తేది: 30.06.2024. స్వాధీనతా తేది: 10.06.2024.	రూ. 7,50,200/- ఏదానికైతే తక్కువకు స్థిరాస్తి విక్రయించబడని రిజర్వు ధర/ అప్‌సెట్ ధర	రూ.75,020/-	15.02.2025 (శనివారం) ఉ॥ 11.30గం.ల నుండి సా॥ 04:30గం.ల వరకు.

సెక్యూర్డ్ అసెట్స్ వివరణ: మరింత విపులంగా పైన వివరించినట్లు మరియు సబ్-రిజిస్ట్రార్ కనుమోలు వారి కార్యాలయ పరిధిలోకి వచ్చు మరియు కృష్ణా జిల్లా, బాపులపాడు మండలం, బండారుగూడెం గ్రామం& గ్రామపంచాయతి, డోర్ నం.2-7 వద్దగల భవనముతో 242చ.గ.లు లేదా 202.336చ.మీ.లకు సమానమైన విస్తీర్ణపు సైటులో ఆర్.ఎస్.నం.57తోపాటు కలిగియున్న ఆస్తి సైటు యొక్క మొత్తం భాగం. సరిహద్దులు: తూర్పు: పంచాయతి రోడ్డు, పడమర: మగసాల కమలం ఆస్తి, ఉత్తరం: గోగులమూడి కోటయ్య ఆస్తి, దక్షిణం: రోడ్డు.

నియమాలు& షరతులు
(1) ఆస్తి పరిశీలన: 20.01.2025 (సోమవారం) మ॥ 12:30గం. నుండి సా॥ 04:30గం.లు. (2) ధరావత్తు దాఖలుచేయుట కొరకు చివరి తేది& సమయం: 14.02.2025 మ॥ 12:30గం.ల నుండి సా॥ 04:30గం.ల వరకు. ...
తేది:17.01.2025.
ప్రదేశం: విజయవాడ
అధీకృత అధికారి, ఆల్టమ్ క్రెడో హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (ఎసిహెచ్ఎఫ్ఎల్)

ఊట గెడ్డ నీరే దిక్కు!

- కానరాని తాగునీటి సౌకర్యం
- పట్టించుకోని ప్రభుత్వాలు
- గెడ్డల్లోని కలుషిత నీటితో అనారోగ్యం
- ఇదీ గిరిశిఖర గ్రామాల దుస్థితి

ప్రజాశక్తి - కురుపాం (పార్వతీపురం మన్యం జిల్లా)

ఏజెన్సీ ప్రాంతంలోని మారుమూల గిరిశిఖర గ్రామాల్లో సురక్షిత తాగునీరు కల్పిస్తున్నట్లు ప్రభుత్వాలు గొప్పలు చెప్పడమే తప్ప ఆచరణలో అమలు కాలేదు. అనేక మారుమూల పివిటిజి గిరిజన గ్రామాల్లో తాగునీటి సౌకర్యం కల్పించకపోవడంతో గిరిజన ప్రజలకు సమీప గెడ్డలు, ఊటబావే శరణ్యంగా మారాయి. కలుషితమైన నీటిని గిరిజన ప్రజలు తాగి పలురకాల అనారోగ్యాలకు గురవుతున్నారు.

ఊట గెడ్డలో నీటిని తోడుకుంటున్న గిరిజన మహిళలు

మండలంలోని తిత్తిరి పంచాయతీలో గల గుండం, ఎగువ గుండం, తులసి తదితర గిరి శిఖర పివిటిజి గ్రామాల్లో ఇప్పటి వరకు తాగునీటి సౌకర్యం కల్పించలేదు. సుమారు 60 కుటుంబాలు ఉన్నాయి. ఈ గ్రామాల్లో ఇప్పటి వరకు తాగునీటి బోరు గాని గ్రావిటీలు నిర్మించలేదు. తాగునీటి సదుపాయం లేక తప్పనిసరి పరిస్థితుల్లో గ్రామానికి సమీపంలోని ఉన్న గెడ్డలు, ఊటబావులను ఆశ్రయించి కలుషిత నీటిని తాగడానికి ఉపయోగిస్తున్నారు. కలుషితమైన నీరు తాగడం వల్ల ఆయా గ్రామాల్లోని గిరిజనులు టైఫాయిడ్, పచ్చకామెర్లు, కడుపునొప్పి వంటి వ్యాధులకు నిరంతరం గురవుతున్నారు. రానున్న వేసవి నేపథ్యంలో ఎండల తీవ్రతకు ఊటగెడ్డ నీరు కూడా ఇంకిపోయే పరిస్థితులు ఉన్నందు గ్రామాల్లో తీవ్రమైన తాగునీటి కొరత ఏర్పడుతుందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల్లో సురక్షితమైన తాగునీటి సౌకర్యం కల్పించాలని పలుమార్లు సంబంధిత అధికారులకు, ప్రజాప్రతినిధులకు విన్నవించుకున్నా చర్యలు తీసుకునే దాఖాలాల్లేవని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత, ప్రస్తుత పాలక ప్రభుత్వాలు తాగునీటి సమస్యపై దృష్టి సారించలేదు. రానున్న వేసవిలో నేపథ్యంలో ముందస్తుగా కూటమి ప్రభుత్వంలోనైనా పాలకులు, అధికారులు స్పందించి గ్రామాల్లో గ్రావిటీ పథకం నిర్మించి సురక్షితమైన తాగునీరందించాలని గిరిజన ప్రజలు కోరుతున్నారు.

గుండెపోటుతో బిఎస్ఎఫ్ హెడ్ కానిస్టేబుల్ మృతి

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణ నాగులబావి కాలనీకి చెందిన బిఎస్ఎఫ్ జవాను వెంకటరమణారెడ్డి (40) కాశ్మీర్‌లో విధులు నిర్వహిస్తూ గుండెపోటుతో బుధవారం మృతి చెందాడు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి... చెన్నేకొత్తపల్లి మండలం బసినేపల్లి గ్రామానికి చెందిన వెంకటరమణారెడ్డి బిఎస్ఎఫ్ హెడ్ కానిస్టేబుల్‌గా కాశ్మీర్‌లో విధులు నిర్వహిస్తున్నాడు. ప్రస్తుతం వీరి కుటుంబం ధర్మవరం పట్టణంలో నివాసం ఉంటోంది. ఇటీవల కాశ్మీర్‌లో అతి తక్కువ ఉష్ణోగ్రత ఉండడంతో వెంకటరమణారెడ్డి బుధవారం నాడు గుండెపోటుకు గురై మరణించాడు. ఈ మేరకు సమాచారాన్ని కుటుంబ సభ్యులకు ఆర్మీ అధికారులు అందించారు. మృతునికి భార్య హరిప్రియ, కుమారుడు మహిధర్ రెడ్డి, కుమార్తె రిత్విక ఉన్నారు. జవాను పార్థివదేహం కాశ్మీర్ నుంచి ధర్మవరానికి గురువారం రాత్రి చేరుకుంటుందని ఆర్మీ వర్గాలు తెలిపాయి. జవాను స్వగ్రామం బసినేపల్లిలో అంత్యక్రియలు నిర్వహించేందుకు అధికారులు, కుటుంబ సభ్యులు ఏర్పాట్లు చేస్తున్నారు. జవాను ఆకస్మిక మృతిపై గ్రామస్తులు, స్నేహితులు, మాజీ ఆర్మీ ఉద్యోగులు సంతాపం తెలిపారు.

జీడి పప్పు ప్రాసెసింగ్‌కు సిద్ధం చేయాలి

ప్రజాశక్తి - పార్వతీపురం

పార్వతీపురం మన్యం జిల్లాలో జీడి పప్పు ప్రాసెసింగ్‌కు సిద్ధం చేయాలని కలెక్టర్ ఎ.శ్యామ్‌ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు గురువారం సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పార్వతీపురం, వీరఘట్టంలలో గిడ్డంగులు ఉన్నాయని, వాటిని వినియోగించుకోవచ్చని సూచించారు. సాలూరు, గుమ్మలక్ష్మీ పురం, కురుపాంలలో ప్రాసెసింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు. అందుకు అవసరమగు యంత్ర పరికరాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రాసెసింగ్ చేసేందుకు అవసరమైన అన్ని చర్యలూ చేపట్టాలని ఆదేశించారు. గోనె సంచులు కూడా ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు.

ప్రాసెసింగ్ కేంద్రాల వద్ద అవసరమగు పరికరాలు, సిబ్బంది, సిబ్బందికి అవసరమైన శిక్షణ ఇప్పించాలని ఆదేశించారు. ప్రాసెసింగ్ కేంద్రాలకు అవసరమైన ప్రతి అంశాన్ని పరిగణలోకి తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. సీతంపేట ప్రాంతంలో ఇప్పటికే ప్రాసెసింగ్ జరుగుతుందని, వీటి ఆధారంగా లైసెన్సు తదితర అంశాలను కూడా పరిశీలించాలని ఆయన చెప్పారు. డిఆర్‌డిఎ ప్రాజెక్టు డైరెక్టర్ వై సత్యం నాయుడు మాట్లాడుతూ గుమ్మలక్ష్మీ పురం, సాలూరు, మక్కువలో రెండు చొప్పున ప్రాథమిక ప్రాసెసింగ్ సెంటర్లు ప్రస్తుతానికి ఉన్నాయని వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పార్వతీపురం ఐటిడిఎ ప్రాజెక్టు పిఒ అశుతోష్ శ్రీవాస్తవ తదితరులు పాల్గొన్నారు.

పక్షుల కోసం 1.40 లక్షల మానవ నిర్మిత గూళ్లు

- హార్వర్డ్ వరల్డ్ రికార్డ్స్‌లో నమోదు

ప్రజాశక్తి-అనంతపురం

గ్రీన్ ఆర్మీ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అనంతపురం పట్టణానికి చెందిన అనిల్ కుమార్.. పక్షులను రక్షించడానికి 1.40 లక్షల మానవ నిర్మిత గూళ్లు ఏర్పాటు చేశారు. యూకే (లండన్)కు చెందిన హార్వర్డ్ వరల్డ్ రికార్డ్స్‌లో ఇది నమోదు అయ్యింది. అందుకు సంబంధించి సర్టిఫికెట్ అందించారు. అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో కలెక్టర్, అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్నలను అనిల్‌కుమార్ కలిశారు. అనిల్ కుమార్ మాట్లాడుతూ.. అనంతపురం నగరంలో గ్రీన్ ఆర్మీ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పక్షులను రక్షించడానికి 1.40 లక్షల మానవ నిర్మిత గూళ్లను ఏర్పాటు చేశామన్నారు. ఎక్కడా లేని విధంగా సహజ కొబ్బరికాయ, పీచుతో 1.40 లక్షల మానవ నిర్మిత గూళ్ళను ఏర్పాటు చేశామన్నారు. అందులో 2.50 లక్షల పిచ్చుకలు జన్మించాయని తెలిపారు. అనంతరం 'ప్రతి ఇంటా ఓ చెట్టు, ప్రతి ఇంటిపై మన జెండా' అనే పోస్టర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు.

కౌలు రైతుపై క'రుణ' ఏదీ..?

- రుణాల మంజూరులో ప్రభుత్వ నిర్లక్ష్యం
- అప్పుల పాలవుతున్న అన్నదాతలు

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

'అర్హులైన కౌలు రైతులందరికీ రుణాలు అందించాలి. వడ్డీ వ్యాపారుల చేతిలో వారు చిక్కుకుపోకుండా చర్యలు తీసుకుంటాం' అంటూ పాలకులు పదే పదే హామీలు ఇస్తున్నారు. కానీ ఆ హామీలు అమలు చేయడంలో పాలకులు నిర్లక్ష్యంగానే వ్యవహరిస్తున్నారు.. వైసిపి పాలనలో కౌలు రైతులు రుణాల కోసం పడరాని పాట్లు పడ్డారని, బ్యాంకు నుంచి రుణాలందక, కష్టకాలంలో సాయమందక రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్నారని కూటమి నాయకులు చెప్పుకొస్తున్నారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 7 నెలలు కావస్తున్నా గత సర్కారు బాటలో తమ పయనం అన్నట్లుగా ఉంది.

కాకినాడ జిల్లాలో ఈ ఏడాది 2.19 లక్షల ఎకరాల్లో వివిధ పంటలను రైతులు సాగు చేస్తున్నారు. ఇందులో 2.12 లక్షల ఎకరాల్లో వరి సాగవుతుంది. 1.50 లక్షల మంది రైతులు ఉండగా వీరిలో లక్ష మందికి పైగా కౌలు రైతులే వాస్తవ సాగుదారులుగా ఉన్నారు. అయితే వ్యవసాయ శాఖ అధికారులు ఈ ఏడాది 68,890 మందికి మాత్రమే కార్డులు ఇవ్వాలని లక్ష్యంగా తీసుకుని 59,967 మందికి జారీ చేశారు. జిల్లాలో ప్రధానంగా వరి, చెరకు, పొగాకు, మొక్కజొన్న, అరటి, పామాయిల్ తదితర పంటలు పండిస్తారు. ఇందులో 80 శాతానికి పైగా కౌలు రైతులే ఉన్నారు. ఏటా పంట కోత, నూర్పిడికి వచ్చే నవంబరు, డిసెంబరు నెలల్లో తుపాన్లు, వాయుగుండాల ప్రభావంతో రూ. లక్షల్లో నష్టపోతున్నా ప్రభుత్వం వారిని పట్టించుకోవడం లేదు.

అరకొరగానే....

వాస్తవానికి ఖరీఫ్ సాగు మొదలైన వెంటనే రుణాలు మంజూరు చేయాల్సి ఉంది. ఇప్పుడు రబీ పంట సాగులో ఉంది.దాదాపుగా అన్ని ప్రాంతాల్లో నాట్లు ప్రక్రియను పూర్తి చేశారు. అయితే బ్యాంకర్లు మాత్రం రుణాలు పూర్తిస్థాయిలో నేటికీ ఇవ్వని పరిస్థితి. ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో అరకొర ఋణాలే ఇచ్చారు. స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ నిబంధనల ప్రకారం ఎకరాకు రూ.35 నుంచి రూ.38 వేల వరకూ రుణాలు ఇవ్వాలని జిల్లా స్థాయి బ్యాంకర్ల సమావేశంలో నిర్ణయించారు. ఈ ఏడాది రూ.275 కోట్లు రుణాల ఇచ్చేందుకు లక్ష్యంగా తీసుకున్నారు. కానీ ఇప్పటి వరకు కేవలం 15,020 మందికి రూ.63.30 కోట్లు మాత్రమే ఋణంగా ఇచ్చారు.

ఇలా కౌలు రైతుల సంఖ్యకు, ఇస్తున్న గుర్తింపు కార్డులకు, వారిలో రుణం ఇచ్చే సంఖ్యకు ఎటువంటి సంబంధం ఉండడం లేదు. పాలకులు మాత్రం కౌలు రైతులపై అమితమైన ప్రేమ చూపిస్తున్నట్లుగా, ఎన్నో ప్రయోజనాలు కల్పిస్తున్నట్లుగా ప్రకటనలు ఇస్తున్నప్పటికీ వాస్తవ రూపంలో మాత్రం రుణాలు సక్రమంగా ఇవ్వని పరిస్థితి ఏర్పడుతుంది. దీంతో ఏటా ఈ రైతులకు కన్నీళ్లే మిగులుతున్నాయి. భూ యజమాని అంగీకారం లేనిదే సాగుదారు హక్కు పత్రాలు (సిసిఆర్‌సి) లభించడం లేదు. ఈ కార్డులు లేక, ప్రభుత్వ ప్రయోజనాలు పొందలేక కౌలు రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్రయివేటు వడ్డీ వ్యాపారులను ఆశ్రయించి అప్పుల పాలవుతున్నారు. రుణాల కోసం ఆందోళనలు చేస్తున్నా పట్టించుకోని పరిస్థితి ఏర్పడింది.

కౌలు రైతులందరికీ రుణాలు ఇవ్వాలి

కౌలు రైతులకు భూ యజమాని సంతకం నిబంధనను తొలగించి గుర్తింపు కార్డులు అందరికీ ఇవ్వాలి. కౌలు రైతులందరికీ స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం పంట రుణాలు, పంట నష్టపరిహారాలు, పంటల బీమా ఇవ్వాలి. దేవాలయ భూములను కౌలు చేస్తున్న కౌలు రైతులందరికీ గుర్తింపు కార్డులు, రుణాలు ఇవ్వాలి. భూమిలేని ప్రతి కౌలు రైతుకి రైతు భరోసా ఇవ్వాలి.

- వల్లు రాజబాబు, ఎపి కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి.

సరుకు లోడింగ్‌లో ఈస్ట్ కోస్ట్ రైల్వే రికార్డు

ప్రజాశక్తి - ఎంవిపి కాలనీ (విశాఖ)

2024-25 ఆర్థిక సంవత్సరంలో 290 రోజుల్లోనే 2003 మిలియన్ టన్నుల సరుకు లోడింగ్ చేయడం ద్వారా ఈస్ట్ కోస్ట్ రైల్వే గత రికార్డులను బద్దలు కొట్టిందని రైల్వే అధికారులు ఒక ప్రకటన ద్వారా తెలిపారు. దేశంలోని ఏ రైల్వే జోనూ సాధించని విధంగా 2025 జనవరి 15 నాటికి ఈ మైలు రాయిని చేరుకుందని పేర్కొన్నారు. ఈస్ట్ కోస్ట్ రైల్వే 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఇదే మైలురాయిని చేరుకోవడానికి 295 రోజులు పట్టగా, ఈ ఏడాది 5 రోజుల ముందుగానే ఆ మైలురాయిని అందుకుందని తెలిపారు. గతంలో 200 మెట్రిక్ టన్నుల సరుకు లోడింగ్‌కు 300 రోజులు పైనే పట్టేదని పేర్కొన్నారు. గతంతో పోలిస్తే 1.6 శాతం సరుకు రవాణా పెరిగిందని తెలిపారు. ఈ రవాణాలో 119.637 మెట్రిక్ టన్నుల బొగ్గు, 7.67 మెట్రిక్ టన్నుల ఉక్కు కర్మాగారాలకు ముడిసరుకులు, 15.991 మెట్రిక్ టన్నుల పిగ్ ఐరన్ అండ్ ఫినిష్డ్ స్టీల్, 24.426 మెట్రిక్ టన్నుల ఇనుప ఖనిజం, 0.88 మెట్రిక్ టన్నుల సిమెంట్, 2.226 మెట్రిక్ టన్నుల ఆహార ధాన్యాలు, 5.477 మెట్రిక్ టన్నుల ఎరువులు, 2.317 మెట్రిక్ టన్నుల మినరల్ ఆయిల్, 4.372 మెట్రిక్ టన్నుల సరుకులు రవాణా జరిగినట్లు వివరించారు. ఈ సరుకు రవాణా ద్వారా ఈస్ట్ కోస్ట్ రైల్వే ఆదాయం రూ.20.288 కోట్లు ఆదించిందని పేర్కొన్నారు. ప్రధానంగా డబ్లింగ్ మూడు, నాలుగవ లైన్ ప్రాజెక్టులతో కొత్త రైలు మార్గాల నిర్మాణం, కనెక్టివిటీ, మౌలిక సదుపాయాల ద్వారా పరిశ్రమలను-ఒడరేవులను అనుసంధానం, కీలకమైన సరుకు రవాణా కేంద్రంగా జోన్‌ను బలోపేతం చేయడం, సకాలంలో సరుకు రవాణా, పరిశ్రమలతో నిరంతరం సమీక్ష సమావేశాలు నిర్వహిస్తూ ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్లడం వంటి అంశాలు కీలక పాత్ర పోషించాయని వివరించారు.



టాప్‌లోనే భారతజట్లు

ఖోఖో ప్రపంచకప్

న్యూఢిల్లీ: ఖోఖో ప్రపంచకప్‌లో భారత పురుషుల, మహిళల జట్లు జట్టు గ్రూప్ లీగ్‌లో వరుసగా మూడు విజయాలతో హ్యాట్రిక్ నమోదు చేశాయి. గురువారం జరిగిన మూడో లీగ్‌లో పురుషుల జట్టు గ్రూప్-ఎ 71-32పాయింట్ల తేడాతో బూటాన్‌పై ఘన విజయం సాధించింది. ఇందిరాగాంధీ ఇండోర్ స్టేడియంలో ఏకపక్షంగా సాగిన ఈ మ్యాచ్‌లో భారతజట్టు బూటాన్‌ను గుక్క తిప్పుకోనివ్వకుండా చేసింది. దీంతో గ్రూప్-ఎలో తొలి మూడు మ్యాచ్‌లు ముగిసేసరికి భారత్ 6పాయింట్లతో సహా (+68)తో అగ్రస్థానంలో ఉండగా.. నేపాల్(+67పాయింట్లు) రెండోస్థానంలో ఉంది. తొలి అర్ధభాగం ముగిసేసరికి భారత్ 32పాయింట్లు సాధించింది. భారతజట్టులో నిఖిల్ అద్భుత ప్రదర్శనతో అదరగొట్టాడు. ఇక భారత మహిళల జట్టు 80పాయింట్ల తేడాతో మలేషియాను చిత్తుచేసింది.

ఐర్లాండ్ మహిళా జట్టుకు మ్యాచ్ ఫీజులో కోత

దుబాయ్: భారత మహిళలతో జరిగిన వన్డే సిరీస్‌ను కోల్పోయిన ఐర్లాండ్ మహిళలకు మరో ఎదురుదెబ్బ తగిలింది. రాజ్‌కోట్ వేదికగా బుధవారం జరిగిన మూడో, చివరి వన్డేలో స్లో-ఓవర్ రేట్‌కు గాను 10 శాతం మ్యాచ్ ఫీజులో కోత విధిస్తున్నట్లు అంతర్జాతీయ క్రికెట్ మండలి(ఐసిసి) తాజాగా వెల్లడించింది. నిర్ణీత సమయం కంటే రెండు ఓవర్లు ఆలస్యంగా వేసినట్లు ఐసిసి గురువారం ఓ ప్రకటనలో వెల్లడించింది. ఐసిసి ప్యానెల్ ఆఫ్ మ్యాచ్ రిఫరీలు జిఎస్ లక్ష్మి ఈ విషయాన్ని ఐసిసికి విన్నవించగా.. ఐసిసి తాజా ప్రకటనలో ఆర్టికల్ 2.22 ప్రకారం ఆటగాళ్ల మ్యాచ్ ఫీజులో 10శాతం కోత విధిస్తున్నట్లు తెలిపింది. ఒక్కో ఓవర్‌కు 5శాతం చొప్పున మొత్తం 2ఓవర్లకు 10శాతం ఫీజులో కోత విధించినట్లు పేర్కొంది. ఈ విషయాన్ని ఐర్లాండ్ కెప్టెన్ గాబీ లూయిస్‌కు తెలియజేయగా ఆమె అందుకు అంగీకారం తెలిపినట్లు ఐసిసి తెలిపింది. మూడో వన్డేకు ఆన్‌ఫీల్డ్ అంపైర్లుగా కిమ్ కాటన్, అక్షర్ టోట్రే, మూడో అంపైర్‌గా వీరేంద్ర శర్మ, నాల్గో అంపైర్‌గా బృందా రాఠీభార్జి వ్యవహరించారు.

కంది ధర పతనం

- గత డిసెంబర్‌లో రూ.10 వేలు.. ఇప్పుడు రూ.ఆరు వేలు

ప్రజాశక్తి - చిప్పగిరి

కంది ధర పతనమైంది. గత డిసెంబర్ నెలలో క్వింటా ధర రూ.10 వేలు ఉండేది. ప్రస్తుతం రూ.6 వేలకు పడిపోయింది. మద్దతు ధరకు కొనుగోలు చేయాల్సిన ప్రభుత్వం ఇప్పటి వరకు ఆ దిశగా చర్యలు తీసుకోలేదు. ప్రయివేట్ వ్యాపారులకు అమ్ముకుని రైతులు నష్టపోతున్నారు. చిప్పగిరి మండలంలోని నంచర్ల, దౌల్తాపురం, రామదుర్గం, నగరడోనా, నేమకల్లు, బెల్డోన, కుందనగుర్తి, చిప్పగిరి గ్రామాల్లో 10,340 ఎకరాల్లో కంది పంట సాగు చేశారు. సాగుకు ఎకరాకు దాదాపు రూ.30 వేల దాకా పెట్టుబడి ఖర్చు అవుతుందని రైతులు చెబుతున్నారు. ఈ ఏడాది ఎకరాకు 4 నుంచి 8 క్వింటాళ్ల దిగుబడి వస్తుందని అంచనా వేశారు. గత డిసెంబర్ నెలలో క్వింటా కంది ధర రూ.పది వేలు, రూ.తొమ్మిది వేలు పలికింది. పంట రైతుల చేతికి వచ్చే సమయానికి రూ.ఆరు వేలకు పడిపోవడంతో రైతులకు దిక్కుతోచడం లేదు. ఎకరాకు దాదాపు 30 వేల దాకా పెట్టుబడి పెట్టామని, క్వింటా రూ.ఆరు వేలకు అమ్మితే పెట్టిన పెట్టుబడి కూడా రాదని ఆవేదన చెందుతున్నారు. స్థానిక వ్యాపారులు ఒక క్వింటాకు ఐదు కిలోల వరకు తరుగు తీసుకుంటుండడంతో ఇక నష్టాలే మిగులుతాయని రైతులు వాపోతున్నారు. ప్రభుత్వం మద్దతు ధరతో కందిని క్వింటా రూ.7,500 ప్రకారం కొనుగోలు చేస్తామని చెప్పినా ఆ దిశగా ఏర్పాటు చేయలేదు. ఆలస్యం అవుతుండడంతో రైతులు స్థానిక వ్యాపారులకు అమ్ముకోవాల్సి వస్తోందని ఆందోళన చెందుతున్నారు. మరికొందరు కందులను కళ్లాల్లోనూ, ఇంట్లోనూ నిల్వ చేసుకుంటున్నారు.

మధ్య తనిఖీ చేయవచ్చు. 24.01.2025న ఇ వేలం నిర్వహించబడును. ఇ వేలం ఫారముల కొరకు శ్రీ. ఖుషి, మొ.-9990857386 ను సంప్రదించగలరు.
సాల్వోర్ సెటిలర్స్ ప్రైవేట్ లిమిటెడ్ (వేలంనిర్వహించేవారు) చిరునామా: 203, 2వ అంతస్తు, ఉషా కిరణ్ బిల్డింగ్, అజాద్‌పూర్ కమర్షియల్ కాంప్లెక్స్, ఢిల్లీ-110033
లేదా వెబ్‌సైట్: www.salvorsettlers.com నుండి డౌన్లోడ్ చేసుకోగలరు. ఇ వేలం ఫారములు సమర్పించుటకు చివరి తేదీ: 24.01.2025, మ.12.30 గం. కు ముందు.

IN THE COURT OF THE MOTOR ACCIDENT CLAIMS TRIBUNAL AT BANGALORE (SCCH-3)
M.V.C No. 7674/2023
BETWEEN: H.P. HIRANYAPPA GOWDA, S/o Late Pavadigowda, aged about 53 years R/at No-161, 2nd Main Road, 6th cross, Bangarappa Nagar, RR Nagar, Bangalore South, Rajarajeshwari Nagar, Bangalore- 560098 ...PETITIONER
AND: The United India Ins Co. Ltd. And Another ...Respondents
SUMMONS /NOTICE TO RESPONDENT No.2
M/r. Parimi Satya Raghavendra, S/o P. Sivaramakrishina, R/at. No-61,2-117, 2nd Line ODA Hall, Ramalingeswar Nagar, Vijayawada NTR Dist, Andra Pradesh, AP-520013. (R.C. OWNER) BUS bearing Reg. No. KA-01-AK-0047
Whereas the petitioner has instituted the above petition against you, before this Tribunal for compensation of Rs 10,00,000/- for the injuries sustained in the road accident on 25/05/2023 at about 11-45 on Hosur -Bangalore NH-7 Service Road, Near Vaddarapalya Cross, Attibele Industrial Area, Bangalore Dist. caused by the Bus Bearing Reg. No- KA-01-AK-0047.
You are hereby notified of the above and accordingly summoned to appear in person or through a pleader before this Tribunal on 10/02/2025 at 11.00 A.M to answer the claim, failing which the petition shall be heard and disposed of exparte.
Given under my hand and seal of this court on this 15-01-2025.
By order of the Court, Assistant Registrar, Court of Small Causes, Bengaluru
Advocate For petitioner:
Nagesh H.N and Associates
No,2/3, Sing Building
Makali, Alur Main Road
Bangalore- 562162
Ph: 9916817148.

కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) సిండికేట్ Syndicate
విజయవాడ మెయిన్ బ్రాంచ్ (13340), విజయవాడ, ఆంధ్రప్రదేశ్. 0866-2567779, 9440905155

సెక్షన్ 13(4) స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టం 54, 2002) (ఇక మీదట "చట్టం"గా రిఫర్‌చేయబడును) ప్రకారం కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్షన్ 13 (12) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని 3వ నిబంధన ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించి ఋణగ్రహీత: M/s. శ్రీ శ్రీ శ్రీ జగత్‌గురు ట్రేడర్స్ ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్ శ్రీ దుర్గాసి వెంకట నానాజీ (ఋణగ్రహీత/తనఖాదారుగా సూచిస్తారు) మరియు శ్రీ. దుర్గాసి జయదుర్గ (హామీదారు/తనఖాదారు) వారిని నోటీసులో ఉదహరించబడిన బకాయిసొమ్ము రూ. 15,46,949.00 (అక్షరాల పదిహేను లక్షల నలభై ఆరు వేల తొమ్మిది వందల నలభై తొమ్మిది రూపాయలు మాత్రమే) మొత్తంను నోటీస్ అందిన తేది నుండి 60 రోజుల లోపు చెల్లించవలసినదిగా కోరుతూ తేది 30.10.2024న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

ఋణగ్రహీత సదరు బకాయిసొమ్మును చెల్లించుటలో విఫలమైనందున, దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సదరు రూల్ 8 & 9 ప్రకారము సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ వివరించిన ఆస్తిని 16-01-2025వ తేదీన స్వాధీనపరచుకున్నారని ఋణగ్రహీత, హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

ప్రత్యేకముగా ఋణగ్రహీత(లు), హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించునది ఏమనగా ఈ ఆస్తి విషయమై ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఒకవేళ లావాదేవీలు జరిపిన అవి కెనరా బ్యాంక్, విజయవాడ మెయిన్ బ్రాంచ్ వారికి తేది: 15.01.2025 నాటికి చెల్లించవలసిన బకాయి రూ.16,02,822.00 + వడ్డీ కలిపి మొత్తమునకు లోబడి వుంటాయి.

సెక్షన్ 13(8) చట్ట ప్రకారము ఋణగ్రహీత'లు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది.

స్థిరాస్తి వివరములు:
కృష్ణా జిల్లా, నున్న ఎస్.ఆర్.ఒ., విజయవాడ రూరల్, పాతపాడు గ్రామ పంచాయితీ, పాతపాడు గ్రామం, ఆర్.ఎస్.నెం. 247/16 మరియు సబ్-డివిజన్ ఆర్.ఎస్. నెం.247/16B, డి.నెం. 3-1244, నందు గల 484 చ॥గ॥ స్థలముతో అందులోని పెంకిటిల్లు యావత్తు. హద్దులు: తూర్పు: 12 అ॥ వెడల్పు నడక దారి, దక్షిణం: మరుపిల్ల నాని ఆస్తి, పడమర: తమిన్న వెంకటేశ్వరరావు ఆస్తి, ఉత్తరం: 15 అ॥ వెడల్పు ఉమ్మడి దారి.

తేది: 16.01.2025, ప్రదేశం: విజయవాడ సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

HDFC BANK హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్.
గ్రౌండ్ ఫ్లోర్, డోర్ నం.: 3-14-10, మెయిన్ రోడ్, పట్టాభిపురం, గుంటూరు జిల్లా, ఆం.ప్ర.

వేలం ప్రకటన

దిగువ పేర్కొనబడిన రుణగ్రహీత స్టాకులు తాకట్టుపై రుణం పొందియున్నారు. బ్యాంకుచేత డిమాండ్/లిక్విడేషన్స్ నోటీసులు జారీచేసి గుర్తుచేసినప్పటికీ రుణగ్రహీత బకాయిలను పూర్తిగా చెల్లించలేదు. అందుకుగాను బ్యాంక్, ఇండియన్ కాంట్రాక్ట్ యాక్ట్-1872 యొక్క సెక్షన్ 176 క్రింద ఆసక్తిగల పార్టీల నుండి దిగువ పేర్కొన్న గోడౌన్‌లో నిలువలను "ఎక్కడ ఏది ఎలా ఉన్నది, అక్కడ అది అలాగే ఉంటుంది" "నో రీకోర్స్" ప్రాతిపదికన బ్యాంకుకు తాకట్టుపెట్టబడిన కమడిటీస్ స్టాకులను విక్రయించు ప్రతిపాదనను వచ్చింది. కమడిటీస్ అనగా., ఇండియన్ కమడిటీస్, ఎండి మిరిచి మరియు తాళం మరియు తాళం చెవులు గోడౌన్‌లో నిలువచేసియున్నవి. ఒకవేళ అవసరమనుకొంటే, దిగువ పేర్కొన్న రుణగ్రహీత అక్కడే ఉన్నారు.
వేలం ప్రదేశం: హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్, గ్రౌండ్ ఫ్లోర్, డోర్ నం.3-14-10, మెయిన్ రోడ్, పట్టాభిపురం, గుంటూరు జిల్లా, ఆం.ప్ర.

రుణగ్రహీత పేరు	గోడౌన్ చిరునామా	కమడిటీ పరిమాణం మె.ట.ల్లో	కమడిటీ రిజర్వు ధర మె.ట.కుగాను
మర్రి గౌతమి	శ్రీ రాధ కృష్ణ కోల్డ్ స్టోరేజి, దేవ్‌గణేష్ ఎక్స్‌పోర్ట్స్ యొక్క ఒక యూనిట్, ప్లాట్ నం.34పి, 35పి, 42పి, 43 & 44, స్పైసెస్ పార్క్, మైదవోలు గ్రామం, ఎడ్లపాడు మండలం, గుంటూరు జిల్లా-522233.	ఎండి మిరిచి (తేజా) 29.25	Rs. 1,81,000/-
		ఎండి మిరిచి (334) 19.35	Rs. 1,80,000/-

బిడ్ దరఖాస్తును 17.01.2025 నుండి 22.01.2025 కాల వ్యవధిలో ఏదేని పనిదినమున ఉ॥ 10గం. నుండి సా॥4గం.ల మధ్య, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్, గ్రౌండ్ ఫ్లోర్, డోర్ నం.3-14-10, మెయిన్ రోడ్, పట్టాభిపురం, గుంటూరు జిల్లా, ఆం.ప్ర. వారికి దాఖలుచేయగలరు.
బిడ్స్‌ను హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్, గ్రౌండ్ ఫ్లోర్, డోర్ నం.3-14-10, మెయిన్ రోడ్, పట్టాభిపురం, గుంటూరు జిల్లా, ఆం.ప్ర. వద్ద హాజరైన/ ఆసక్తిగల బిడ్డరుదారుల సమక్షంలో 23.01.2025 (వేలం తేది)న అనగా., మ॥ 2.00గం.ల నుండి సా॥ 4.00గం.ల మధ్య, బ్యాంకు యొక్క అధీకృత ప్రతినిధిచేత తెరువబడుతాయి.
టెండర్లు తెరిచిన తరువాత, అవసరమనుకొంటే టెండరుదారులు/ ఆసక్తిగల కొనుగోలుదారులు వారి ఆఫర్లను పెంచుకొనుటకు ఒక అవకాశం ఇవ్వబడుతుంది. వారు స్వయంగా తమంతటతాముగా లేదా వారి అధీకృత మరియు సాధికారతగల ప్రతినిధుల ద్వారా అథారిటీ పత్రంతో హాజరై ఉండవలసిందిగా సలహా ఇవ్వబడుచున్నది.
వేలం యొక్క నియమాలు& షరతుల వివరాలు మా పై బ్రాంచి వేంకటేశ్వర రావు నీలి- 7396321186 వద్ద అందుబాటులో ఉంటాయి.
తేది: 17.01.2025, ప్రదేశం: గుంటూరు, ఆం.ప్ర.
సం/- అధీకృత అధికారి, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్.

homefirst We'll take you home
Home First Finance Company India Limited
CIN: L65990MH2010PLC240703
Website: homefirstindia.com Phone No.: 18003008425
Email ID: loanfirst@homefirstindia.com

అనుబంధం-IV-A [రూల్ 8(6)కు నిబంధన చూచుట]
స్థిరాస్తుల విక్రయం కొరకు అమ్మకపు నోటీసు

సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)కు నిబంధనలతో చదువుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల యొక్క అమ్మకం కొరకు ఇ-వేలం విక్రయ నోటీసు.
సాధారణ ప్రజలకు మరియు ప్రత్యేకంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(ల)కు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమేమనగా కాలమ్ (ii) ప్రకారం దిగువ వివరించిన స్థిరాస్తులు కాలమ్ (iii) ప్రకారం సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనాఖ/చార్జ్ చేసినవి, దిగువ ఇచ్చిన వివరాలు గల బకాయిలు ప్లస్ వడ్డీ తెలిసిన మేరకు మరియు బకాయిలు తిరిగిచెల్లించుటలో విఫలమైనందున హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి ద్వారా భౌతికంగా స్వాధీనం చేసుకోబడి, సదరు ఆస్తి/లు విక్రయం ద్వారా తెలిసిన మేరకు బకాయిలు ప్రతిపాదిస్తూ సదరు చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద అధికారాం అధ్యాయనం చేస్తూ దిగువసంతంకదారుడు "ఏది ఎక్కడ ఉందో", "ఆ పద్ధతి మీద" మరియు "ఏది ఏమైనా ఆ విధంగా" దిగువ వివరించిన విధంగా విక్రయించబడును. హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్‌కు బకాయిలు కాలమ్ (i) ప్రకారం రుణగ్రహీత(లు) మరియు సహ-రుణగ్రహీత(లు) బకాయిలు తిరిగిరాబట్టుకొనుటకు "ఆన్ లైన్"గా వేలం నిర్వహించదును.

క్ర. సం	రుణగ్రహీత(లు) మరియు సహ-రుణగ్రహీత(లు)	ఆస్తి చిరునామా	డిమాండ్ నోటీసు తేది	డిమాండ్ నోటీసు మొత్తం	స్వాధీనత తేది	రిజర్వు ధర	ఇఎమ్‌డి మొత్తం	వేలం తేది మరియు సమయం	ఇఎమ్‌డి మరియు డాక్యుమెంట్ దాఖలకు చివరి తేది మరియు సమయం	అధీకృత అధికారి నంబర్
1.	నల్లపాటి రమేష్, తనూజ చింత	డో.నం.105, కొత్త డో.నం.32-9-40 వద్ద, పాత డో.నం.32-8-6 వద్ద, డో.నం.105, డో.నం.105/2, తెనాలి టౌన్ ఏరియా, తెనాలి మండలం, తెనాలి ఎస్ఆర్ఓ, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522201	4-Mar-24	3,543,291	2-Jan-25	3,921,600	392,160	17-02-2025 (11am-2pm)	15-02-2025 (upto 5pm)	9949948317

నియమాలు మరియు షరతులు:

ఇ-వేలం సర్వీసు ప్రొవైడర్	ఇ-వేలం వెబ్‌సైట్/వివరాలకు, ఇతర నియమాలు మరియు షరతులు	ఎ/సి నం: బయానా/ఇతర మొత్తం డిపాజిట్ కొరకు	శాఖ ఐఎఫ్ఎస్‌సి కోడ్	లబ్ధిదారుని పేరు
కంపెనీ పేరు: ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెక్నాలజీస్ లిమిటెడ్ (ఆక్షన్ టైగర్) హెల్ప్ లైన్ నం: 079-35022160/149/812 సంప్రదించాల్సిన వ్యక్తి: రామ్‌శర్మ- 8000023297, ఇ-మెయిల్ ఐడిలు: ramprasad@auctiontiger.net మరియు support@auctiontiger.net.	http://www.homefirstindia.com https://homefirst.auctiontiger.net	912020036268117- హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్ - యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, ఎంఐడిసి, అంధేరి ఈస్ట్.	UTIB0000395	అధీకృత అధికారి, హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్

బిడ్ పెంపుదల మొత్తం - రూ.10,000/-. వెబ్ పోర్టల్ (https://homefirst.auctiontiger.net) వద్ద ఏర్పాటు చేసిన ఇ-వేలం ప్లాట్‌ఫారమ్ ద్వారా దిగువసంతకందారుని ద్వారా విక్రయం జరుగుతుంది. ఆన్‌లైన్ ఇ-వేలం బిడ్ ఫారమ్, డిక్లరేషన్, ఆన్‌లైన్ వేలం విక్రయానికి సంబంధించిన సాధారణ నిబంధనలు మరియు షరతులు కలిగిన ఇ-వేలం టెండర్ డాక్యుమెంట్ పోర్టల్ సైట్‌లో అందుబాటులో ఉన్నాయి. అధీకృత అధికారి యొక్క ఉత్తమ జ్ఞానం మరియు సమాచారం మేరకు, ఆస్తులపై ఎటువంటి భారం లేదు. ఏది ఏమైనప్పటికీ, వేలం వేయబడిన ఆస్తి/హక్కులు మరియు ఆస్తిని ప్రభావితం చేసే క్లెయిమ్‌లు/హక్కులు/బకాయిలు/ప్రభావానికి సంబంధించిన భారాలు, వారి బిడ్‌ను సమర్పించే ముందు తమ స్వంత స్వతంత్ర విచారణలను ఉద్దేశించిన బిడ్డర్లు చేయాలి. ఇ-వేలం ప్రకటన ఏర్పరచబడదు మరియు హోమ్ ఫస్ట్ యొక్క ఏదైనా నిబద్ధత లేదా ఏదైనా ప్రాతినిధ్యంగా పరిగణించబడదు. హోమ్ ఫస్ట్‌కు తెలిసినా లేదా తెలియకపోయినా ప్రస్తుతం ఉన్న మరియు భవిష్యత్తులో ఉన్న అన్ని భారాలతో ఆస్తి విక్రయించబడుతోంది. అధీకృత అధికారి/సెక్యూర్డ్ క్రెడిటర్ ఏదైనా థర్డ్-పార్టీ క్లెయిమ్‌లు/హక్కులు/బకాయిలకు ఏ విధంగానూ బాధ్యత వహించరు. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద సూచించిన నియమాలు/షరతులకు లోబడి విక్రయం జరుగును.
SARFAESI చట్టం, 2002 క్రింద చట్టబద్ధమైన 30 రోజుల విక్రయ నోటీసు
రుణగ్రహీత/హామీదారులు డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని ఇ-వేలం తేదీకి ముందు నవీనమైన వడ్డీ మరియు అనుబంధ ఖర్చులతో పాటు చెల్లించాలని దీని ద్వారా తెలియజేయబడతారు, లేని పక్షంలో ఆస్తి వేలం వేయబడుతుంది/విక్రయం చేయబడుతుంది మరియు బకాయిలు ఏదైనా ఉంటే, వడ్డీ మరియు ఖర్చుతో తిరిగి పొందవచ్చు.
తేది : 17.01.2025
ప్రదేశం : ఆంధ్రప్రదేశ్
అధీకృత అధికారి ద్వారా సంతకం, హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్

20న ఆందోళన

ఎంపిల ఇళ్లు, కార్యాలయాల వద్ద

- 26న జిల్లాలు, సబ్ డివిజన్లలో ట్రాక్టర్స్, మోటార్ సైకిల్ మార్చ్‌లు
- రాష్ట్రాల్లో కిసాన్ మహాపంచాయత్‌లు
- సంయుక్త కిసాన్‌మోర్చా పిలుపు

ఆందోళన చేస్తున్న రైతులు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఈ నెల 20న ఎంపిల ఇళ్లు, కార్యాలయాల వద్ద ఆందోళనకు సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కెఎం) పిలుపునిచ్చింది. ఈ నెల 26న జిల్లాలు, సబ్ డివిజన్లలో జరిగే ట్రాక్టర్, వాహనం, మోటార్ సైకిల్ మార్చ్‌లు నిర్వహించాలని సూచించింది. ఈ మేరకు గురువారం ఎస్‌కెఎం ప్రకటన విడుదల చేసింది. వ్యవసాయ మార్కెటింగ్‌పై జాతీయ విధాన ముసాయిదా (ఎన్‌పిఎఫ్ఎఎం)ను తిరస్కరిస్తూ రాష్ట్రాల అసెంబ్లీల్లో తీర్మానాన్ని ఆమోదించాలని, రైతు సంఘాల చర్చలు జరపడానికి, దల్లేవాల్ ప్రాణాలను కాపాడటానికి ప్రధానమంత్రికి లేఖ రాయాలని ముఖ్యమంత్రులను ఎస్‌కెఎం నేతలు కోరుతున్నారు. ఖానౌరి సరిహద్దులో జగ్జిత్ సింగ్ దల్లేవాల్ నిరవధిక నిరాహార దీక్ష 52 రోజులు దాటిన నేపథ్యంలో ఎంఎస్‌పి, రుణమాఫీ, జగ్జిత్ సింగ్ దల్లేవాల్ ప్రాణాలను కాపాడటం, వ్యవసాయ మార్కెటింగ్‌పై జాతీయ విధాన ముసాయిదాను వెంటనే ఉపసంహరించుకోవాలనే డిమాండ్లతో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చేందుకు ఎస్‌కెఎం పోరాడుతోందని పేర్కొన్నారు. 52 రోజులుగా నిరాహార దీక్ష చేస్తున్న దల్లేవాల్ ప్రాణాలకు తీవ్ర ప్రమాదం ఉందని ప్రధానమంత్రికి లేఖ రాయాలని ఎస్‌కెఎం సమన్వయ కమిటీ నిర్ణయించింది. అన్ని రాష్ట్రాల్లో కిసాన్ మహాపంచాయత్ నిర్వహించాలని, ఫిబ్రవరి 11న బీహార్‌లోని పాట్నాలో భారీ కిసాన్ మహాపంచాయత్ జరగనుందని తెలిపింది. రైతు వ్యతిరేక, సమాఖ్య వ్యతిరేక వ్యవసాయ మార్కెటింగ్‌పై జాతీయ విధాన ముసాయిదా (ఎన్‌పిఎఫ్ఎఎం) తిరస్కరించడానికి అసెంబ్లీలో తీర్మానాన్ని ఆమోదించాలని, దానిని తక్షణమే రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయాలని ఎస్‌కెఎం ప్రతినిధులు సంబంధిత ముఖ్యమంత్రులను కలవనున్నారు. రైతు సంఘాలతో వెంటనే చర్చలు నిర్వహించి దల్లేవాల్ ప్రాణాలను కాపాడాలని ప్రధానమంత్రికి లేఖ రాయాలని కోరనున్నారు.

ఈ నెల 20న ఎంపిల నివాసం, కార్యాలయాల వద్ద ధర్నాలు నిర్వహించి, ప్రధానమంత్రిపై ఒత్తిడి తీసుకురావాలని వారిని కోరనుంది. రైతు ర్యాలీలు, టార్చ్‌లైట్ ఊరేగింపులతోపాటు గ్రామాల్లో వారం రోజుల ప్రచార కార్యక్రమాలను చేపట్టాలని ఎస్‌కెఎం రైతులకు పిలుపునిచ్చింది. రైతుల డిమాండ్లకు మద్దతుగా కార్మికులు ఈ నెల 26న జరిగే ట్రాక్టర్, వాహనం, మోటార్ సైకిల్ కవాతులో కూడా పాల్గొనాలని కేంద్ర కార్మిక సంఘాలు నిర్ణయించాయి.

మహాసభ లోగోను ఆవిష్కరిస్తున్న పార్టీ కేంద్ర కమిటీ సభ్యురాలు యు.వాసుకి, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి పి.షణ్ముగం తదితరులు

సిపిఐ(ఎం) 24వ అఖిల భారత మహాసభ లోగో ఆవిష్కరణ

మదురై: భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) 24వ అఖిల భారత మహాసభ 2025, ఏప్రిల్ 2 నుండి 6వ తేదీ వరకు తమిళనాడులోని మదురైలో జరగనున్న గురువారం నాడిక్కడి తికదీర్ హాలులో మహాసభ లోగోను పార్టీ కేంద్ర కమిటీ సభ్యురాలు యు.వాసుకి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి తమిళనాడు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి పి.షణ్ముగం అధ్యక్షత వహించారు. ఆహ్వాన సంఘం కార్యదర్శి, ఎంపీ సు.వెంకటేశన్ స్వాగతోపన్యాసం చేయగా, ఆహ్వాన సంఘ కార్యాలయాన్ని పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు, ఆహ్వాన సంఘ చైర్మన్ కె.బాలకృష్ణన్ ప్రారంభించారు. లోగోను తమిళ, ఆంగ్ల భాషలు రెండింటిలోనూ రూపొందించారు.

ఉగ్రవాద జాబితా నుండి క్యూబా తొలగింపు

- అమెరికా నిర్ణయం
- ఈ పని ఎప్పుడో చేయాల్సిందన్న క్యూబా

వాషింగ్టన్ : క్యూబాను ఉగ్రవాద దేశంగా ముద్ర వేసి ఆ దేశాన్ని ఆర్థికంగా, సామాజికంగా నాశనం చేయాలని చూసిన అమెరికా ఎట్టకేలకు ఒక అడుగు దిగొచ్చింది. అమెరికా ప్రవచిత ఉగ్రవాద జాబితా నుంచి క్యూబా పేరును తొలగించాలని అధ్యక్ష పదవి నుంచి వైదొలగుతున్న జో బైడెన్ నిర్ణయం తీసుకున్నారు. ఆంక్షలు మాత్రం యధావిధిగా కొనసాగించడం వల్ల ప్రయోజనం పరిమితమేనని క్యూబా విదేశాంగ మంత్రి రోడ్రిగ్యూ పరిల్లా వ్యాఖ్యానించారు. హెల్మ్స్-బర్టన్ చట్టం కింద దాఖలయ్యే పిటిషన్లకు వ్యతిరేకంగా అమెరికా న్యాయస్థానాల్లో ఎలాంటి చర్యలు తీసుకోకుండా నివారించేందుకు అధ్యక్షుని విశేషాధికాన్ని ఉపయోగించాలని కూడా నిర్ణయించింది. అమెరికా పౌరులు, సంస్థలతో ఎలాంటి ఆర్థిక లావాదేవీలు జరపకుండా ఆంక్షలు విధించిన క్యూబా సంస్థల జాబితాను రద్దు చేయాలని చెబుతోంది.. ఈ మేరకు వైట్‌హౌస్ ఈ నెల 14న ఒక ప్రకటన విడుదల చేసింది. ఈ చర్యల వల్ల పరిమితమైన ప్రయోజనాలే వున్నప్పటికీ క్యూబా ప్రజలు, ప్రభుత్వం చేస్తున్న పోరాటానికి లభించిన విజయంగా పేర్కొనవచ్చు. 2017 నుండి మరిన్ని ఆంక్షలను అమెరికా రుద్దింది. ఉగ్రవాద జాబితా నుంచి తొలగిస్తే చాలదు, ఆరు దశాబ్దాలకు పైగా అనుసరిస్తున్న ఆర్థిక దిగ్బంధనాన్ని ఎత్తివేయాలని క్యూబన్లు, అమెరికాలో ఆ దేశ పౌరులు కోరుతున్నారు.

సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ చంద్రన్ ప్రమాణం

న్యూఢిల్లీ : సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ కృష్ణన్ వినోద్ చంద్రన్ గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సంజీవ్‌ఖన్నా గురువారం ఆయనతో ప్రమాణం చేయించారు. ఆయన నియామకంతో సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సంఖ్య 33కి చేరింది. పూర్తి బెంచ్ కోసం మరొకరిని నియమించాల్సి ఉంది. చంద్రన్‌ను సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా నియమించాలని ఈ నెల 7న సుప్రీంకోర్టు కొలీజియం కేంద్రానికి సిఫార్సు చేసింది. జస్టిస్ చంద్రన్ 2011లో కేరళ హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2023 మార్చిలో పాట్నా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు

హిండెన్‌బర్గ్ మూత

(మొదటిపేజీ తరువాయి)

విశ్లేషించటం పనిగా పెట్టుకుంది. ఈ కంపెనీ షార్ట్ సెల్లింగ్‌లలోనూ పెట్టుబడులు పెడుతుంది. ఈ సంస్థ విడుదల చేసిన నివేదికలు భారత్, యూరోపియన్ దేశాల్లో, ఇతర ప్రపంచ స్టాక్ మార్కెట్‌లోనూ సంచలనంగా మారింది. హిండెన్‌బర్గ్ సంస్థకు 60కి పైగా దేశాల్లో నెట్‌వర్క్ ఉంది. ఈ దేశాల్లోని మాజీ టాప్ బ్యూరోక్రాట్లు, కార్పొరేట్ కంపెనీ ఉద్యోగులు, ఆర్థిక సంస్థలతో హిండెన్‌బర్గ్‌కు మంచి సంబంధాలున్నాయి. కంపెనీల్లో జరిగే ఆర్థిక అవకతవకలను గుర్తించటంలో అండర్సన్‌కు మంచి పట్టు ఉంది. కార్పొరేట్ ప్రపంచంలో అతిపెద్ద కుంభకోణంగా చెప్పుకొనే బెర్నీ మడాఫ్ మోసపూరిత లావాదేవీల గుట్టును విప్పిన వారిలో ఒకరైన హరీ మార్కోపోలోస్‌తో కలిసి అండర్సన్ ప్లాటినం పార్ట్‌నర్స్ అనే సంస్థపై దర్యాప్తు కోసం కలిసి పని చేశారు. ఇదే సమయంలో షార్ట్ సెల్లింగ్, పెట్టుబడులు, రుణాలు, డెరివేటివ్‌లను విశ్లేషించడం, ఆర్థిక మోసాల గురించి లోతుగా అధ్యయనం చేశాడు. ఆ తర్వాతే హిండెన్‌బర్గ్ కంపెనీని ఏర్పాటు చేశాడు.

అదానీ గ్రూపు అతలాకుతలం..

ప్రధానీ నరేంద్ర మోడీకి అత్యంత సన్నిహితుడిగా గుర్తింపు పొందిన గౌతం అదానీకి చెందిన అదానీ గ్రూపు సామ్రాజ్యాన్ని హిండెన్‌బర్గ్ భారీ కుదుపునకు గురి చేసిన విషయం తెలిసిందే. అదానీ గ్రూపు ఆర్థిక వ్యవహారాలు, అప్పులు, స్టాక్ మ్యానిప్యులేషన్ గురించి సంచలన నివేదికను బయట పెట్టింది. ఆ రిపోర్ట్ దెబ్బకు 2023 జనవరిలో దేశ రాజకీయ, ఆర్థిక వ్యవహారాలనూ తీవ్రంగా ప్రభావితం అయ్యాయి. దీంతో దేశవ్యాప్తంగా అదానీపై తీవ్ర చర్చకు దారి తీసింది. అదానీ గ్రూప్ మార్కెట్ విలువ ఏకంగా రూ.12 లక్షల కోట్లు హరించుకుపోయింది. అదానీ సంస్థల్లో ఆయా కంపెనీల పెట్టుబడులు, ముఖ్యంగా ప్రభుత్వ రంగ బీమా సంస్థ ఎల్‌ఐసి కొన్న వాటాలపై పెద్ద ఎత్తున దుమారం రేగిన విషయం తెలిసిందే. హిండెన్‌బర్గ్ దెబ్బతో ప్రపంచ సంపన్నుల జాబితాలో అదానీ స్థానం కూడా పడిపోయింది. దీంతో ఇతర బడా వ్యాపార సంస్థలకు వణకుపుట్టింది. అదానీ అక్రమాలకు కేంద్రంలోని మోడీ ప్రభుత్వం మద్దతును ఇస్తుందని ప్రతిపక్షాలు తీవ్ర విమర్శలు గుప్పించిన విషయం తెలిసిందే. దీంతో ఎన్‌డిఎ ప్రభుత్వం ఇరుకున పడింది. పార్లమెంటులో అదానీ అంశం పైనే ప్రతిపక్షాలు చర్చకు పట్టుబట్టిన విషయమూ తెలిసిందే. అయితే, అదానీ గ్రూపు హిండెన్‌బర్గ్ ఆరోపణలను తోసిపుచ్చింది. గతేడాది ఆగస్టులోనూ హిండెన్‌బర్గ్ సెక్యూరిటీస్ అండ్ ఎక్స్‌ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియ(సెబీ) చైర్‌పర్సన్ మాధవి బచ్, ఆమె భర్త దావల్ బచ్‌ల పైనా ఆరోపణలు చేయటం, అది కూడా రాజకీయంగా తీవ్ర చర్చకు దారి తీయటం సంచలనంగా మారిన విషయం తెలిసిందే.

ప్రార్థనా స్థలాల చట్టాన్ని నీరుగార్చుతున్నారు

- సుప్రీంలో కాంగ్రెస్ పిటిషన్

న్యూఢిల్లీ : ప్రార్థనా స్థలాల చట్టాన్ని పరిరక్షించేందుకు న్యాయవ్యవస్థ తక్షణమే జోక్యం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ గురువారం సుప్రీం కోర్టును అభ్యర్థించింది. జాతీయవాదం, స్వాతంత్ర్యోద్యమంలో భాగంగానే భారతదేశంలో లౌకికవాదం అభివృద్ధి చెందిందని ఈ సందర్భంగా పార్టీ వ్యాఖ్యానించింది. భారత ప్రజల ఆదేశాన్ని ఈ చట్టం ప్రతిబింబిస్తోందని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కె.సి.వేణుగోపాల్ అన్నారు. భారత్‌కు స్వాతంత్ర్యం లభించినపుడు 1947 ఆగస్టు 15నాటికి నెలకొని వున్న ఆరాధనా స్థలాల స్వభావాన్ని ఈ చట్టం పరిరక్షిస్తోంది. 10వ లోక్‌సభలో ఈ చట్టాన్ని ఆమోదించారు. దేశంలో లౌకికవాదాన్ని పరిరక్షించేందుకు ఈ చట్టం చాలా ముఖ్యమని పేర్కొన్నారు. ప్రస్తుతం ఎదురవుతున్న సవాళ్లను చూస్తుంటే ఇప్పటికే వేళ్లూనుకుపోయిన లౌకికవాద సిద్ధాంతాలను దెబ్బతీసేలా దురుద్దేశపూరితమైన ప్రయత్నాలు జరుగుతున్నట్లు కనిపిస్తోందని పార్టీ తన పిటిషన్‌లో పేర్కొంది. ఈ చట్టం యొక్క రాజ్యాంగబద్ధమైన, సామాజికపరమైన ప్రాధాన్యతను నొక్కి చెప్పడానికి గానూ ఈ విషయంలో సుప్రీం కోర్టు జోక్యం చేసుకోవాలని పార్టీ కోరుతోందని వేణుగోపాల్ పేర్కొన్నారు.

జ్యుడిషియల్ కమిషన్లు ఏర్పాటు చేయాల్సిందే

- రాజకీయ ఖైదీలను విడుదల చేయండి
- ప్రభుత్వానికి సమర్పించిన డిమాండ్ల పత్రంలో పిటిఐ

గురువారం పార్లమెంట్ హౌస్‌లో ప్రభుత్వానికి ప్రతిపక్ష నేత ఒమర్ అయూబ్ డిమాండ్ల చార్టర్‌ను అందజేస్తున్నప్పటి చిత్రం

ఇస్లామాబాద్: ప్రభుత్వంతో మూడో రౌండ్ చర్చల కోసం పాకిస్తాన్ తెహ్రీక్- ఎ- ఇన్సాఫ్ (పిటిఐ) డిమాండ చార్టర్‌నొకదా నిని సమర్పించింది. తాము గుర్తించిన రాజకీయ ఖైదీలను విడుదల జేయాలని, మే9 నాటి హింసాత్మక ఘటనలపై రెండు జ్యుడిషియల్ కమిషన్లు వేయాలని, ఇందులో పాకిస్తాన్ చీఫ్ జస్టిస్, లేదా ముగ్గురు సుప్రీం కోర్టు న్యాయమూర్తులు, పిటిఐ, ప్రభుత్వ ప్రతినిధులు ఉండేలా చూడాలని గురువారం లిఖితపూర్వకంగా సమర్పించిన మూడు పేజీల డిమాండ్ల పత్రంలో పేర్కొన్నారు. ఆర్మీ చీఫ్ జనరల్ అసిమ్‌తో రెండు రోజుల క్రితం పెషావర్‌లో సమావేశమైన పిటిఐ చైర్మన్, బారిస్టర్ గోహర్ అలీఖాన్ గురువారం అడియాలా జైలులో ఉన్న తమ పార్టీ నేత ఇమ్రాన్‌ఖాన్‌ను కలుసుకుని చర్చల వివరాలను ఆయనకు నివేదించారు. జ్యుడిషియల్ కమిషన్లను వారం రోజుల్లో ఏర్పాటు చేయాలని, లేకుంటే చర్చలకు దూరంగా ఉంటామని పిటిఐ చైర్మన్ హెచ్చరించారు. మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌ను విడుదలజేయాలని కోరుతూ నవంబరులో దేశవ్యాపితంగా నిరసన ర్యాలీలు హోరెత్తడంతో రాజకీయ ఉద్రిక్తతలను తగ్గించడం కోసం ప్రభుత్వం, సైన్యం ఒక మెట్టు దిగొచ్చి పిటిఐ నేతలతో చర్చలకు సిద్ధమైంది.

కొద్దిమంది చేతుల్లో సంపద ప్రజాస్వామ్యానికే ప్రమాదం

- వీడ్కోలు ప్రసంగంలో బైడెన్

వాషింగ్టన్ : దేశంలో వేళ్లూను కుంటున్న నయా సంపన్నులనబడే పెద్ద మనుషుల వల్ల ఎదురయ్యే ప్రమాదం గురించి అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ హెచ్చరించారు. అమెరికన్ల హక్కులు, ప్రజాస్వామ్య భవిష్యత్తును దెబ్బతీస్తున్న 'టెక్ – ఇండస్ట్రియల్ కాంప్లెక్స్' గురించి కూడా ఆయన హెచ్చరించారు. ఓవల్ ఆఫీస్ నుండి దేశ ప్రజలనుద్దేశించి బుధవారం బైడెన్ 15నిముషాల పాటు వీడ్కోలు ప్రసంగం చేశారు. అధ్యక్షుడుగా ఎన్నికైన ట్రంప్‌కు ఈ నెల 20న బైడెన్ అధికారాన్ని అప్పగించాల్సి వుంది. అమెరికాలో అధికారం, సంపద అంతా కేవలం కొద్దిమంది చేతుల్లో పేరుకుపోయి వుంటోందనే విషయాన్ని ప్రముఖంగా ప్రస్తావించారు. "ఈనాడు, అమెరికాలో అత్యంత సంపద, అధికారం, ప్రాబల్యం వంటి వాటితో కూడిన సామ్రాజ్యవాదం రూపుదిద్దుకుంటోంది. ఇది మొత్తంగా మన ప్రజా స్వామ్యం, మౌలిక హక్కులు, స్వేచ్ఛలకు ముప్పుగా పరిణమిస్తుంది. ముందుకెళ్లడానికి ప్రతి ఒక్కరికీ గల అవకాశాలను దెబ్బ తీస్తుంది." అని బైడెన్ పేర్కొన్నారు. కొద్ది మంది నయా సంపన్నుల చేతుల్లో ఇలా అధికారం కేంద్రీకృతమవడం వల్ల ఎదురయ్యే తీవ్ర పర్యవసానాల గురించి బైడెన్ హెచ్చరించారు. వారి అధికార దుర్వినియోగాన్ని ఎలాంటి అడ్డూ అదుపు లేకుండా వదిలివేసినట్టైతే పర్యవసానాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. 1961లో అధికారం నుండి వైదొలగిన అధ్యక్షుడు ఐషన్‌హోవర్ ఆనాడు మిలటరీ , ఇండస్ట్రియల్ కాంప్లెక్స్ చేసిన హెచ్చరికలను ఈ సందర్భంగా ఉటంకించారు. అధికార బదిలీ ప్రక్రియ అంతా శాంతియుతంగా , సాఫీగా సాగిపోతుందంటూ ట్రంప్‌నుద్దేశించి అన్యాపదేశంగా పేర్కొన్నారు. ఇప్పటివరకు తాము చేపట్టిన చర్యల ఫలితాలు అందుకోవడానికి కొంత సమయం పడుతుందని, రాబోయే దశాబ్దాల్లో అవి ప్రతిఫలిస్తాయన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. అధ్యక్ష పదవికి ముగింపుగా కాకుండా ఐదు దశాబ్దాల రాజకీయ జీవితానికి ముగింపుగా బుధవారం బైడెన్ చేసిన ప్రసంగాన్ని చూడాల్సి వుంటుందని పరిశీలకులు భావిస్తున్నారు.

19 నుండి గాజాలో కాల్పుల విరమణ

- అంగీకరించిన ఇజ్రాయిల్, హమాస్
- ప్రకటించిన కతార్ ప్రధాని
- తక్షణమే మానవతా సాయానికి చర్యలు : ప్రపంచ నేతల వినతి

గాజా, జెరూసలెం : గాజాలో ఇజ్రాయిల్ సైనిక బలగాలు గత 15మాసాలకు పైగా కొనసాగిస్తున్న భీకర దాడులకు విరామం ఇస్తూ కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిందని ఈ చర్చలకు మధ్యవర్తిత్వం వహించిన దేశాల్లో ఒకటైన కతార్ ప్రధాని షేక్ మహ్మద్ బిన్ అబ్దుల్ రహమాన్ గురువారం ప్రకటించారు. ఈ కాల్పుల విరమణ ఆదివారం (19వ తేదీ) నుండి అమల్లోకి వస్తుందని ఆయన తెలిపారు. బందీలు, ఖైదీల విడుదల ప్రక్రియ కూడా అప్పుడే ప్రారంభమవుతుందని చెప్పారు. ఈ కాల్పుల విరమణ శాశ్వతంగా అమలు కావాలన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. కతార్ రాజధాని దోహాలో గత కొన్ని వారాలుగా అనేక అడ్డంకుల మధ్య కొనసాగుతూ వచ్చిన ఈ చర్చల్లో ఎట్టకేలకు ఈ ఒప్పందం కుదిరింది. హమాస్ చెరలో వున్న బందీలను దశలవారీగా విడుదల చేసేందుకు, అందుకు ప్రతిగా ఇజ్రాయిల్ జైళ్లలో మగ్గుతున్న వందలాదిమంది పాలస్తీనా ఖైదీలను విడుదల చేసేందుకు ఈ ఒప్పందం హామీ కల్పించింది. అలాగే వరుసగా కొనసాగిన దాడులతో ఇళ్లు, వాకిళ్లు వీడి ఇతర ప్రాంతాలకు వెళ్లిపోయిన వేలాదిమంది పాలస్తీనియన్లను తిరిగి వారి స్వస్థలాలకు చేరేందుకు కూడా ఈ ఒప్పందం అనుమతిస్తోంది. విచక్షణారహితంగా జరిగిన దాడులతో పూర్తిగా వినాశనం చోటు చేసుకున్న గాజాకు ఎంతగానో అవసరమైన మానవతా సాయాన్ని అందించేందుకు కూడా ఈ ఒప్పందం వీలు కల్పిస్తోంది. ఒప్పందంలోని కొన్ని అంశాలపై ఇజ్రాయిల్ పాలక సంకీర్ణంలో చివరి నిముషంలో కొన్ని విభేదాలు తలెత్తినప్పటికీ చివరకు ఈ ఒప్పందానికి ఇజ్రాయిల్ కేబినెట్ కూడా అనుకూలంగా ఓటు వేసింది. తాము కూడా పూర్తి స్థాయిలో అమలు చేసేందుకు కట్టుబడి వున్నామని హమాస్ సీనియర్ అధికారి ప్రకటించారు. హమాస్ విధించిన షరతులన్నీ నెరవేరేలానే ఈ ఒప్పందం కుదిరిందని ఇజ్జాత్ అల్ రిషిక్ చెప్పారు. ఇజ్రాయిల్ బలగాలు గాజా నుండి పూర్తిగా వైదొలగాలని, నిర్వాసితులందరూ వెనక్కి తిరిగి వచ్చేందుకు అనుమతించాలని హమాస్ కోరుతూ వస్తోంది. అలాగే ఈ ఒప్పందం శాశ్వత కాల్పుల విరమణకు దారి తీయాలని వాంఛిస్తోంది. ఇప్పటివరకు గాజా దాడుల్లో 46,788మంది మరణించారు. 1,10,453మంది గాయపడ్డారు.

ప్రపంచ నేతల వినతి

ఒప్పందంలోని ప్రతి అంశానికీ కట్టుబడి వుండాల్సిందిగా, అన్నింటినీ పూర్తిగా అమలు చేయాల్సిందిగా ప్రపంచ నేతలు విజ్ఞప్తి చేశారు. గాజా పౌరులకు ఎంతగానో అవసరమైన మానవతా సాయాన్ని త్వరగా పంపించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. మానవతా సాయం అందించేందుకు ప్రస్తుతం ఎదురవుతున్న రాజకీయ అడ్డంకులను ఈ ఒప్పందం తొలగించడం అత్యవసరమని ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి ఆంటానియో గుటెరస్ వ్యాఖ్యానించారు. మధ్య ప్రాచ్యానికి, మొత్తంగా మానవాళికి ఈ ఒప్పందం చాలా ప్రయోజనం కలిగిస్తుందని టర్కీ అధ్యక్షుడు రెసెప్ తైయిప్ ఎర్డోగన్ వ్యాఖ్యానించారు. గాజాలో భద్రతకు దారి తీసే ఈ ఒప్పందాన్ని రష్యా స్వాగతించింది. ఈ మేరకు క్రెమ్లిన్ ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ ఒక ప్రకటన జారీ చేశారు. గాజా ఒప్పందాన్ని ఇజ్రాయిల్ పూర్తి స్థాయిలో అమలు చేస్తోందా లేదా అనే విషయమై పూర్తి స్థాయి పర్యవేక్షణ వుండాలని లెబనాన్ అధ్యక్షుడు జోసెఫ్ ఔన్ సూచించారు.

24గంటల్లో 81మంది మృతి

ఒప్పందం కుదరిన వార్తలు వెలువడగానే గాజా వ్యాప్తంగా వేలాదిమంది ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. కాగా మరోవైపు గాజాలో ఇజ్రాయిల్ తాజా దాడులు కొనసాగుతునే వున్నాయని, గత 24 గంటల్లో 81మంది పాలస్తీనియన్లు మరణించారని పౌర రక్షణ దళాలు తెలిపాయి. ఉత్తర గాజాలోని జాబాలియా నగరంపై జరిగిన దాడుల్లో 20మంది మరణించారు. ఇంకా అనేకమంది శిథిలాల కింద చిక్కుకుపోయారు. కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిందని ప్రకటించిన తర్వాతే ఈ దాడులు జరిగాయని గాజా ఆరోగ్య శాఖ వర్గాలు తెలిపాయి.

గాజా ఒప్పందాన్ని స్వాగతించిన భారత్ సిఐటియు హర్షం

న్యూఢిల్లీ : గత 15మాసాలకు పైగా గాజాలో ఉధృతంగా కొనసాగుతున్న దాడులకు విరామం పలికేలా గురువారం కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందాన్ని భారత్ స్వాగతించింది. ఈ మేరకు భారత విదేశాంగ శాఖ ఒక ప్రకటన జారీ చేసింది. ఈ ఒప్పందంతో గాజా ప్రజలకు సురక్షితమైన రీతిలో, నిలకడగా మానవతా సాయం అందించేందుకు వెసులుబాటు కుదురుతుందని ఆశిస్తున్నట్లు పేర్కొంది. బందీలందరూ విడుదల కావాలని, తిరిగి చర్చలు, దౌత్యం పంథాకు ఇరు పక్షాలు మళ్లాలని ఆకాంక్షిస్తున్నట్లు ఆ ప్రకటన పేర్కొంది.

స్వాగతించిన సిఐటియు

గాజాలో కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం పట్ల సిఐటియు హర్షం వ్యక్తం చేసింది. ఈ ఒప్పందం ఆ ప్రాంతంలో శాశ్వత శాంతికి మార్గాన్ని సుగమం చేయాలని, ఇజ్రాయిల్ ఆక్రమణలకు స్వస్తి పలకాలని ఆకాంక్షిస్తున్నట్లు ఒక ప్రకటనలో పేర్కొంది. గాజాలో అత్యంత అమానుషమైన రీతిలో ఇజ్రాయిల్ సాగించిన దాడులను తీవ్రంగా ఖండించింది. ఆక్రమిత పాలస్తీనా భూభాగాల నుండి ఇజ్రాయిల్ బలగాలు తక్షణమే వైదొలగాలని సిఐటియు డిమాండ్ చేసింది. గాజాపై ఆంక్షలను కూడా ఎత్తివేయాలని కోరింది. ఇజ్రాయిల్ సాగించిన యుద్ధ నేరాలపై దర్యాప్తు జరగాలని కోరింది. అంతర్జాతీయ చట్టాలను ఇజ్రాయిల్ గౌరవించేలా అంతర్జాతీయ సమాజం చూడాలని సిఐటియు మరోసారి విజ్ఞప్తి చేసింది. కాల్పుల విరమణ ఒప్పందాన్ని పూర్తిగా అమలు చేసేలా చూడాలని కోరింది. పాలస్తీనా ప్రజలకు పూర్తి స్థాయిలో సంఘీభావాన్ని ప్రకటించింది. ఆక్రమణలకు వ్యతిరేకంగా ఆత్మరక్షణ కోసం వారు సాగించే పోరాటానికి పూర్తి మద్దతు తెలిపింది. స్వేచ్ఛా పాలస్తీనా ఏర్పడాలని, ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి తీర్మానం ప్రాతిపదికన పాలస్తీనా దేశాన్ని గుర్తించాలని విజ్ఞప్తి చేసింది.

సైఫ్ అలీఖాన్‌పై కత్తితో దాడి

(మొదటిపేజీ తరువాయి)

నటుడి వీపుపై వెన్నెముక వద్ద తీవ్ర గాయమైందనీ, ప్రస్తుతం ఆయన ప్రమాదం నుంచి బయటపడ్డారని, ఆయనకు చికిత్స అందిస్తున్న లీలావతి ఆస్పత్రి వైద్యులు ప్రకటించారు. శస్త్ర చికిత్స చేసి 2.5 అంగుళాల కత్తి ముక్కను అక్కడి నుంచి తొలగించారు.

రూ.కోటి డిమాండ్ చేసిన దుండగుడు?

బాలీవుడ్ నటుడిపై దాడి కేసులో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. నిందితుడు ఇంట్లోకి చొరబడి, దాడి చేసే ముందు.. సైఫ్‌ను కోటి రూపాయలు డిమాండ్ చేసినట్టు పోలీసుల విచారణలో తేలింది. దీనికి ఒప్పుకోకపోవటంతోనే ఆగంతకుడు దాడి చేసినట్టు ప్రాథమికంగా గుర్తించారు. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉన్నది.

నిందితుడి ఫోటో బయటకు

నటుడిపై దాడి చేసిన వ్యక్తి ఫోటో ఒకటి బయటకు వచ్చింది. ప్రధాన స్రవంతి మీడియాలో, సామాజిక మాధ్యమాల్లో ఇది వైరల్‌గా మారింది. దాడి అనంతరం మెట్లు దిగి పారిపోతుండగా.. అక్కడి సిసి టీవీ కెమెరాలో దుండగుడి కదలికలు రికార్డయ్యాయి. ఈ సిసి ఫుటేజీని పోలీసులు విడుదల చేశారు. బయటకు వచ్చిన ఫోటో కూడా అదేనని ప్రచారం జరుగుతున్నది.

మహాయుతిపై ప్రతిపక్షాల దాడి

సైఫ్‌పై దాడి రాజకీయంగానూ తీవ్ర చర్చకు దారి తీసింది. మహారాష్ట్రలోని రాజకీయ పార్టీలతో పాటు ఆప్, టిఎంసి సైతం స్పందించాయి. రాష్ట్రంలోని మహాయుతి పాలనలో శాంతి భద్రతలు అదుపు తప్పాయని శివసేన (యుబిటి) విమర్శించింది. సైఫ్ అలీఖాన్ వంటి సెలబ్రిటీలకే రక్షణ లేకపోతే.. ఇక సాధారణ ప్రజల పరిస్థితి ఏమిటని ఆ పార్టీ రాజ్యసభ ఎంపీ ప్రియాంక చతుర్వేది ప్రశ్నించారు. దాడి గురించి విని తాను షాక్‌కు గురయ్యాననీ, నిందితులపై కఠిన చర్యలు అవసరమని పశ్చిమ బెంగాల్ సిఎం మమతా బెనర్జీ అన్నారు. శాంతి భద్రతల విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరుపై ఆప్ జాతీయ కన్వీనర్ కేజ్రీవాల్ స్పందించారు. సెలబ్రిటీలకే ప్రభుత్వం భద్రత కల్పించలేకపోతే.. ఇక సామాన్యుల పరిస్థితి ఏమిటి? అని ఆయన ప్రశ్నించారు.

పి4తో గేమ్ ఛేంజ్

(మొదటిపేజీ తరువాయి)

టన్నుల ఇనుప గనులు కేటాయించాలని జాతీయ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎన్‌ఎండిసి)ని కోరినట్లు చంద్రబాబు చెప్పారు. ఈ విజ్ఞప్తికి స్పందించిన ఎన్‌ఎండిసి ఏడు మిలియన్ టన్నుల మేరకు గనులు కేటాయించడానికి అంగీకరించిందని తెలిపారు. సంపద సృష్టిలో భాగంగా సుమారు 4లక్షల కోట్లు పెట్టుబడులు ఈ ఏడాది వచ్చాయని, వృద్ధి రేటు 12.94శాతంకు చేరిందని అన్నారు. 2047 నాటికి 2.74 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా రాష్ట్రాన్ని మార్చడమే తమ లక్ష్యమని వెల్లడించారు. వృద్ధి రేటు 15శాతం సాధిస్తే తలసరి ఆదాయం రూ.58,14,916లకు చేరుకుంటుందని చెప్పారు. జియో ట్యాగింగ్ ద్వారా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విడివిడిగా అమలు చేస్తున్న పథకాలను అనుసంధానం చేస్తామన్నారు. లిక్విఫైడ్ పెట్రోలియం గ్యాస్(ఎల్‌పిజి) కాకుండా పైప్‌డ్ నాచురల్ గ్యాస్(పిఎన్‌జి)విధానం తీసుకొస్తామన్నారు. పిఎన్‌జిలో మూడు గ్యాస్ సిలిండర్లకు అయ్యే ఖర్చును ప్రభుత్వం చెల్లిస్తుందని, దీనిద్వారా 15-20శాతం ఖర్చు తగ్గుతుందన్నారు. ప్రతి ఇంటికి ట్యాప్ వాటర్ అందిస్తామని చెప్పారు.రెండు రోజుల్లో వాట్సాప్ గవర్నెన్స్‌ను ప్రారంభించబోతున్నామని చెప్పారు. ప్రభుత్వాన్ని ట్రాక్‌లో పెడుతున్నామని చెప్పారు. రాజధాని అమరావతిని ట్రాక్‌లో పెట్టామని, పోలవరం ప్రాజెక్టు డయాఫ్రం వాల్‌ను కూడా ప్రారంభించబోతున్నామని తెలిపారు. రూ.12వేల కోట్లు కేంద్రం ఇస్తే పనులు ప్రారంభిస్తామన్నారు. పోలవరం పూర్తయ్యే సమయంలోనే పోలవరం నుంచి బనకచర్ల, గోదావరి-పెన్నా నదుల అనుసంధానం చేస్తామని వెల్లడించారు. వివిధ రంగాలకు సంబంధించిన పాలసీలను కూడా తీసుకువచ్చినట్లు తెలిపారు. రాష్ట్రానికి ఉన్న రుణాలను రీషెడ్యూల్ చేస్తామని, తద్వారా తద్వారా వడ్డీ ధరలు తగ్గుతాయని చెప్పారు. ఈ నెల 18వ తేదిన స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ ప్రచారం నిర్వహించబోతున్నామని, ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్తామన్నారు. ఒకప్పుడు జనాభా భారమని, ఇప్పుడు ఆస్తి అని చెప్పారు. దక్షిణ భారతదేశంలో జనాభా పెరుగుదల రేటు క్షీణించడం ఆందోళన కలిగిస్తోందన్నారు.

భూములపై కార్పొరేట్ రాబందులు

(మొదటిపేజీ తరువాయి)

ఇప్పటికే, కృష్ణపట్నం పోర్టు, సెజ్‌ల పేరిట వేలాది ఎకరాల భూమిని ప్రభుత్వం సేకరించి ఉంది. ఆ భూముల్లో అధికభాగం ఇప్పటికీ ఖాళీగా ఉన్నాయి. తాజాగా ప్రకటించిన మారి టైం పాలసీ ప్రకారం పోర్టునుండి 100 కి.మీల పరిధిని పోర్టు సన్నిహిత ప్రాంతం (పోర్టు ప్రాక్సిమల్ ఏరియా)గా ప్రకటించారు. ఈ ప్రాంతంలో పోర్టు అనుబంధ పరిశ్రమల ఏర్పాటు పేరిట కార్పొరేట్లు ఎక్కడ కోరితే అక్కడ భూములు ఇవ్వడానికి ప్రభుత్వం సన్నద్ధమౌతోంది. దీంతో కోస్తా జిల్లాల ప్రజానీకంపై తీవ్రస్థాయిలో ప్రభావం పడనుంది. విజయనగరం, శ్రీకాకుళం వంటి జిల్లాలు దాదాపుగా నూరుశాతం పోర్టు ప్రాక్సిమల్ ఏరియా పరిధిలోకి వస్తుండటం గమనార్హం. ఈ ప్రాంతంలో ఏర్పడే పోర్టు ఆధారిత పరిశ్రమల కోసం రాష్ట్రంలో అమలులో ఉన్న అన్ని రకాల భూ సేకరణ, సమీకరణ విధానాలను అమలు చేస్తామని పాలసీలో పేర్కొన్నారు. రాష్ట్రంలోని అత్యధిక వ్యవసాయ భూములు ఈ పాలసీ పరిధిలోకి నేరుగా వస్తున్నాయి. అయితే, ఈ వ్యవసాయ భూముల పరిరక్షణకు ప్రభుత్వం ఎటువంటి హామీ ఇవ్వలేదు. అదే విధంగా పర్యావరణ పరంగా అత్యంత ప్రాముఖ్యత ఉన్న ఉప్పు భూములు, మడ అడవుల పరిరక్షణ విషయంలోనూ ప్రభుత్వం పాలసీలో మౌనం వహించింది. ఇప్పటికే ఈ భూములపై కార్పొరేట్లు కన్నేసినట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే.

టూరిజం కోసం వివాదాలు లేని భూమి

పర్యాటక రంగ అభివృద్ధికోసం ఎటువంటి వివాదాలు లేని (ఎన్‌కంబరెన్స్ ఫ్రీ) భూమిని కార్పొరేట్లకు కేటాయించడానికి సిద్ధంగా ఉన్నట్లు ప్రభుత్వం పేర్కొంది. పర్యాటక ప్రదేశాల్లో విలాసవంతమైన హోటళ్లు, ఎగ్జిబిషన్లు, ఇతర వినోదాల నిర్వహణ కోసం ఈ కేటాయింపులు జరగనున్నాయి. ఆలయాలు, అడవులు, సముద్రతీరాలను ఆరు రకాల సర్క్యూట్‌లుగా విభజించిన ప్రభుత్వం ఈ అన్ని ప్రాంతాల్లోనూ భూములు కేటాయిస్తామని తెలిపింది. ఈ తరహా భూములను రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే గుర్తించినట్లు సమాచారం. వీటి కేటాయింపులకు సంబంధించిన మార్గదర్శకాలకు త్వరలో విడుదల చేస్తామని పాలసీలో పేర్కొంది. ఆయా ప్రాంతాల్లో ప్రభుత్వ భూములుంటే వాటిని కార్పొరేట్లకు అప్పగించడం. లేని పక్షంలో భాగస్వామ్యం పేరుతో ప్రజల నుండి భూమలను తీసుకోవాలని భావిస్తున్నటు సమాచారం.

మైదానాలతో పాటు ఊరుమ్మడి స్థలాలకు ఎసరు !

క్రీడాభివృద్ధి లక్ష్యం చెప్పి విడుదల చేసిన స్పోర్ట్స్ పాలసీలో ఇప్పటికే ఉన్న మౌలికవసతులను దీర్ఘకాలిక ప్రాతిపదికన లీజుకివ్వనున్నట్లు ప్రభుత్వం తెలిపింది. దీనర్థం క్రీడా మైదానాలను ప్రైవేటుకు అప్పగించడమన్న విషయం ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. పిపిపి పద్దతిలో నిర్మాణాలు చేపట్టనున్నట్లు పాలసీలో పేర్కొన్నారు. అలాగే గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ఊరుమ్మడి స్థలాలను సైతం క్రీడల అభివృద్ధికోసం ప్రైవేటుసంస్థలకు కేటాయిస్తామని, రెవిన్యూ షేరింగ్ పద్దతిలో ఈ ప్రక్రియ జరుగుతుందని పాలసీలో పేర్కొనడం స్థానిక సంస్థలు, వాటి ప్రజాప్రతినిధులతో భూములపై వివాదం రాకుండా చూడటం కోసమేనన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ పాలసీ ప్రకారం ఏర్పాటు చేసే స్పోర్ట్స్ ఎకనామిక్ జోన్‌లకు ప్రత్యేకంగా భూ కేటాయింపులు చేయనున్నారు.

అన్ని పాలసీల్లోనూ...

ఇవే కాదు. మిగిలిన అన్ని పాలసీలూ భూమి చుట్టే తిరిగాయి. కొన్నింటికి పారిశ్రామిక విధానం ప్రకారం, మరికొన్నింటికి విడిగా భూములు కట్టబెడతామని ప్రభుత్వం పేర్కొంది. ఎర్లీ బర్డ్ ఇన్సెంటివ్ (ముందు వచ్చినవాళ్లకి వచ్చినట్లు రాయితీలు) పెట్టుబడులు ఆధారంగా టైలర్ మేడ్ ఇన్సెంటివ్ (అవసరానికి తగిన విధంగా రాయితీలు)గా ఈ ప్రక్రియ సాగనుంది. అదే సమయంలో పరిహారం గురించి మాత్రం ఇప్పటికే ఉన్న విధానాలను ప్రస్తావించి ఊరుకుంది. వాటి అమలు తీరు గురించిగాని, ప్రత్యేకంగా న్యాయం చేయడం గురించి గాని ఎటువంటి ప్రస్తావన లేదు.

మీకోసం

కొబ్బరి చిప్పలు కొన్ని రోజుల పాటు తాజాగా ఉండాలంటే రోజూ నిమ్మరసం రాయాలి.

జీవన సౌరభం

గెలవాలి అనే తపన ఉంటే సరిపోదు. గెలవటానికి అవసరమైన సాధన కూడా ఉండాలి.

పుస్తక ప్రియుల పాదయాత్ర

హాయ్ ఫ్రెండ్స్,

నేను, మా స్నేహితులు ఇటీవల విజయవాడలో జరిగిన బుక్స్ మారథాన్లో పాల్గొన్నాం. స్కూల్లో దీని గురించి చెప్పినప్పుడు బుక్స్ మారథాన్ ఎలా ఉంటుందా అనుకున్నాను. అక్కడికి చేరుకునేసరికి వేరే వేరే ప్రాంతాల నుంచి వచ్చిన స్కూలు పిల్లలు చాలామంది ఉన్నారు. వారంతా పుస్తకాల గురించి కొన్ని స్లోగన్స్ రాసుకొని సిద్ధంగా ఉన్నారు. మేము కూడా ఆ మారథాన్లో చేరాం. 35వ పుస్తక మహోత్సవం జరిగే చోటికి మా నడక మొదలైంది. 'పుస్తకాలికి మరణం లేదు', 'చెడు చేయడం కన్నా పుస్తకం చదవడం మిన్న' లాంటి నినాదాలు దారి పొడుగునా చెప్పుకుంటూ బుక్స్ ఎగ్జిబిషన్ దగ్గరికి చేరాం. ఎగ్జిబిషన్ మొదలుపెట్టిన తర్వాత మా పాఠశాల నుంచి అక్కడికి వెళ్లడం ఇది రెండోసారి. మొదటిసారి మా క్లాస్ పిల్లలందరితో వెళ్లాను. ఈసారి మారథాన్లో భాగంగా వెళ్లాను. ఈ మారాథన్‌లో పాల్గొనడం నాకు బాగా నచ్చింది. ఇటువంటి అవకాశం వస్తే మీరు కూడా పాల్గొనండి!



- జి.లిఖిత్ రెడ్డి,
ఏడవ తరగతి, అరవింద హైస్కూలు, కుంచనపల్లి.

సరైన నీడ ఏది?



పిల్లలూ, ఇక్కడ ఒక నక్క ఉంది. దాని పక్కనే కొన్ని నీడలు ఉన్నాయి. వాటిలో దీని సరైన నీడను కనిపెట్టండి.

జవాబు : 1

నేను గీసిన బొమ్మ

వేద్య పర్ణిక,
4వ తరగతి,
కెనడీ హై ది గ్లోబల్ స్కూల్,
హైదరాబాద్



పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

మంచు కురిసే వేళ... మరింత జాగ్రత్త!

ప్రస్తుత శీతాకాలం మధ్యస్తమంగా ఉండటంతో చలి పంజా విసురుతోంది. పొగమంచు కమ్మి ఉంటుండటంతో ఉదయం 7 గంటలు దాటినా బయటకు రావటానికి భయపడాల్సిన పరిస్థితులు ఉంటున్నాయి. ఎముకలు కొరికే చలితో చల్లటి గాలులు వీస్తుండటంతో వణికిపోతున్నారు. రాత్రివేళల్లో గతేడాదితో పోలిస్తే (22 నుంచి 23 డిగ్రీలు) ఈ ఏడాది 20 నుంచి 19 డిగ్రీలకు ఉష్ణోగ్రతలు పడిపోయాయని వాతావరణశాఖ ప్రకటించింది. బయటకు రావాలంటే తప్పనిసరిగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖతోపాటు వైద్య నిపుణులు సూచిస్తున్నారు. చలికి ఆలస్యంగా లేవాల్సివస్తోండటంతో ఉదయం చేయాల్సిన పూర్తికాక ఉరుకులు, పరుగులు తీయాల్సి వస్తోంది. ఇలాంటి సమయంలో రాత్రివేళల్లో ఉదయం చేసే పనుల్లో కొన్నింటిని పూర్తిచేయగలిగితే పని సులువు అవుతుంది. మన్యం ప్రాంతాల్లో మంచు తెరలు తెరలుగా విపరీతంగా కురుస్తోంది. ఆయా ప్రాంతాల్లో ఆహ్లాదభరిత వాతావరణాన్ని వీక్షించటానికి సందర్శకులు కూడా పెరుగుతున్నారు. సందర్శకులు ఆహారపరంగా, ఆరోగ్యపరంగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.

వాతావరణంలో అనేక రకాలైన సూక్ష్మ జీవులు ఉంటాయి. ఈ బ్యాక్టీరియా, వైరస్, ఫంగై, పారసైట్ క్రిముల్లో కొన్ని మాత్రమే మనకు జబ్బులు కలిగిస్తాయి. ఫ్లూ, జలుబు తరహా అస్వస్థతని కలుగజేసే వైరస్‌లు అనేకం ఉన్నాయి. చాలా సందర్భాల్లో వివిధ రకాల ఇన్ఫెక్షన్లు ఏ విధమైన లక్షణాలు చూపకుండానే మన శరీరం అదుపు చేస్తుంది. దాదాపు అన్ని సాంక్రమిక వ్యాధులు, ఇన్ఫెక్షన్స్, వివిధ అనారోగ్యాలు, దీర్ఘకాలిక అనారోగ్యాలు ఉన్నవారిలోనూ, వృద్ధుల్లోనూ, ఇంకా కొన్నయితే పిల్లల్లోనూ తీవ్రమైన ప్రభావాన్ని చూపిస్తాయి. మిగతా అన్ని ఫ్లూలకు తీసుకునే జాగ్రత్తలనే ఇప్పుడు వ్యాపిస్తుందని భయపడుతున్న 'హ్యూమన్ మెటాన్యూమో' వైరస్ విషయంలో కూడా తీసుకోవాలి.

మంచుతో ప్రమాదాలు

చాలాచోట్ల ఉదయం పూట 10 గంటల వరకూ మంచు తెరలు వీడటం లేదు. సాయంత్రం నాలుగు గంటల నుంచే చలిగాలులు ప్రారంభమవుతున్నాయి. ఇళ్లల్లో ఉండే పిల్లలు, వృద్ధులు, రోడ్లపై వెళ్లే వాహనదారులు చలికి వణికిపోతున్నారు. పలుచోట్ల రహదారులు కనిపించనంతగా ఉదయం పూట మంచుతెరలు కప్పేస్తున్నాయి. వాహన చోదకులు అప్రమత్తంగా ఉండాలి.

పౌష్టికాహారాన్ని తీసుకోవాలి

చలికాలంలో ఆరోగ్యపరంగా జాగ్రత్తలు తీసుకోకపోతే అనారోగ్యం పాలవుతాం. వీలైనంత వరకూ తాజాగా వండిన ఆహారాన్నే తినాలి. కార్బోహైడ్రేడ్లు అధికంగా ఉండే బియ్యం, చపాతి, కేకులు వంటివి తగ్గించి తాజా పండ్లు, ధాన్యాలు, కూరగాయలు, డ్రైఫ్రూట్స్ తీసుకోవటం మేలు. దంపుడు బియ్యం, ఓట్స్, బ్రౌన్‌బ్రెడ్ వంటివి మేలుచేస్తాయి. క్యారెట్లు, ముల్లంగి, ఆలూ, ఉల్లి, అల్లం వంటివి ఆరోగ్యం మెరుగుదలకు దోహదం చేస్తాయి. ప్రొటీన్ అధికంగా ఉండే గుడ్లు, చేపలు, మాంసం, పాల ఉత్పత్తులు ఆరోగ్యాన్ని కాపాడతాయి. జింక్ ఎక్కువగా ఉండే మొక్కజొన్న, రాగి, క్వినోవా వంటి తృణధాన్యాలు, విటమిన్ సి అధికంగా ఉండే కివి, టమాటా, జామ, నిమ్మ, బొప్పాయి, నారింజ వంటివి శరీరం ఆరోగ్యంగా ఉండటానికి దోహదపడతాయి.

ఇంకొన్ని జాగ్రత్తలు

వంటింట్లో లభించే దినుసులతో చేసిన కషాయాలతో రోగ నిరోధక శక్తి పెంచుకోవచ్చు. కషాయాలు, హెర్బల్ టీలు కూడా మేలు చేస్తాయి. దగ్గు, జలుబు నుంచి రక్షణ కోసం అల్లం వాడాలి. పసుపు, మెంతి, వెల్లుల్లి కూడా యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలతో ఉంటాయి. వీటిని తినే ఆహారంలో వినియోగించుకోవటం ద్వారా కూడా రోగ నిరోధక శక్తి పెరుగుతుంది.

ప్రతిరోజూ కనీసం ఒక అరగంటైనా వ్యాయామం చేస్తూ శరీరం చురుకుదనంతో ఉంటుంది. ఇది అలవాటు చేసుకుంటూ శరీర బరువు నియంత్రణతోపాటుగా మొత్తంగా ఆరోగ్యం మెరుగుపడుతుంది.

- హెచ్‌ఎంపివి జలుబు వైరస్ భయం వెంటాడుతున్నందున ప్రయాణాల్లో మాస్కులు ధరించటం మేలు
- ఉదయం, రాత్రిళ్లు ఇంటి నుంచి బయటకు వెళ్లాల్సివస్తే స్వెట్టరు ధరించాలి. తలకు టోపీ లేదా మొప్లర్ వంటివి ధరించాలి.
- పొగ మంచు కురిసే సమయంలోనైతే శరీరం తడవకుండా మందపాటి దుస్తులు ధరించాలి
- జలుబు, దగ్గు, ఆయాసం, సైనస్ వంటి సమస్యలు ఉన్న వారు చలిలో బయటకు రాకుండా ఉండటమే మంచిది
- చల్లటివి కంటే కాచి చల్లార్చిన నీటినే తాగటం మేలు
- ఫ్రిజ్‌లో నిల్వవున్న ఆహార పదార్థాలు తినొద్దు. వేడి వేడి ఆహార పదార్థాలు తినాలి
- ప్రతిరోజూ సూర్యకిరణాలు శరీరంపై పడేలా చూసుకుంటే అవసరమైన డి-విటమిన్ లభిస్తుంది
- శరీరం డీ హైడ్రేషన్‌కి గురికాకుండా సరిపడా నీటిని తాగాలి
- సరిపడా నిద్ర పోవాలి. ఒత్తిడి తగ్గటంతోపాటుగా మెదడు చురుగ్గా పనిచేస్తుంది
- బయటకు వెళ్లేటప్పుడు మాస్కు తప్పక ధరించాలి.
- సరిపడా నిద్ర పోవాలి. ఒత్తిడి తగ్గటంతోపాటుగా మెదడు చురుగ్గా పనిచేస్తుంది
- బయటకు వెళ్లేటప్పుడు మాస్కు తప్పక ధరించాలి.

క్యాబేజీతో ఆరోగ్యం పదిలం

నీటి శాతం ఎక్కువగా ఉన్న క్యాబేజీని ఈ మధ్య ఎక్కువమంది డైట్‌లో వాడుతున్నారు. అయితే వాసన వస్తుందని చాలా మంది తినటానికి ఇష్టపడరు. కానీ క్యాబేజీలో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. పోషకాలు ఎక్కువగా ఉండే దీన్ని ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల శీతాకాలం ఎదురయ్యే ఎన్నో సమస్యల నుండి ఉపశమనం పొందవచ్చు.

- క్యాబేజీలో పాలీఫెనాల్స్ వంటి యాంటీ ఆక్సిడెంట్స్ సమృద్ధిగా ఉన్నాయి.
- క్యాబేజీ నీటిలో ఇండోల్-3 కార్బోనైట్ అని పిలువబడే యాంటీఆక్సిడెంట్ ఉండటం వలన కాలేయం ఆరోగ్యంగా మెరుగవుతుంది.
- బరువు తగ్గటానికి, కంటి సమస్యలను తగ్గించడంలో క్యాబేజీ బాగా ఉపయోగపడుతుంది.
- రోగ నిరోధక శక్తి మెరుగు పడుతుంది.
- ఇన్ఫెక్షన్స్ రాకుండా శరీరాన్ని కాపాడుతుంది.
- చర్మం మృదువుగా కాంతివంతంగా మెరుస్తుంది..
- చర్మం పొడిబారకుండా ఉంటుంది.
- ఇందులో ఉండే కాల్షియం, మెగ్నీషియం, పొటాషియం ఎముకలకు అవసరమైన బలాన్ని అందిస్తాయి.
- రక్తహీనత సమస్య తగ్గడమే కాకుండా రక్త సరఫరా బాగుంటుంది.
- శరీరంలో పేరుకుపోయిన కొవ్వును కరిగించి బరువు తగ్గటానికి సహాయపడుతుంది.
- క్యాబేజీ ఉడకబెట్టిన నీటిని తాగితే జీర్ణాశయంలో, పేగుల్లో పుండ్లు ఏర్పడకుండా నివారిస్తుంది.
- గ్యాస్, కడుపు ఉబ్బరం వంటి సమస్యలు కూడా తొలగిపోతాయి..

జగపతిబాబు పాత్రపై వీడియో



గేమ్‌ఛేంజర్ తర్వాత కథానాయకుడు రామ్‌చరణ్ నటిస్తున్న కొత్త సినిమా షూటింగ్ వేగంగా కొనసాగుతోంది. ఉప్పెన ఫేమ్ బుచ్చిబాబు సన దర్శకత్వం వహిస్తున్నారు. నటుడు జగపతిబాబు ప్రధాన పాత్ర పోషిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్‌కు సంబంధించిన ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో ఉంచారు. ఈ చిత్రంలో తన పాత్ర కోసం మేకోవర్ చేస్తున్న వీడియోను జగపతిబాబు సోషల్ మీడియాలో పంచుకున్నారు. 'చాలాకాలం తర్వాత బుచ్చిబాబు ఆర్‌సీ కోసం మంచి పని పెట్టాడు. గెటప్ చూసిన తర్వాత నాకు చాలా తృప్తిగా అనిపించింది' అని ట్విటర్‌లో పోస్ట్‌చేశారు. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. ఆర్‌సి 16గా తెరకెక్కిస్తోన్న ఈ చిత్రంలో రామ్‌చరణ్ నరసన దేవర కథానాయిక జాన్వీకపూర్ నటించనున్నారు. స్పోర్ట్స్ డ్రామాగా, గ్రామీణ నేపథ్యంలో సాగే కథతో ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు.

కొత్త ప్రాజెక్టులో పాయల్

పాయల్ రాజ్‌పుత్ ప్రధాన పాత్రలో సినిమా టికెట్ ఎంటర్టైన్‌మెంట్స్ అండ్ అర్జున్ ఆర్ట్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న 'ప్రొడక్షన్ నం.1' చిత్రం సిద్ధం కాబోతుంది. డైరెక్టర్ ముని కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం అందిస్తున్న ఈ మూవీ జనవరి 24న హైదరాబాద్ రామానాయుడు స్టూడియోలో ప్రారంభం కానుంది. ఈ చిత్రంలో పాయల్ రాజ్‌పుత్ పాత్ర చాలా ఎమోషనల్‌గా ఉండబోతోంది.

ఆరునెలల్లో 'ఇండియన్ 3' పూర్తి

శంకర్ దర్శకత్వంలో కమల్‌హాసన్ కథానాయకుడిగా నటించిన చిత్రం 'ఇండియన్ 2'. దీనికి కొనసాగింపుగా 'ఇండియన్ 3' తెరకెక్కనుంది. ఇప్పటికే షూటింగ్ చాలావరకూ పూర్తయ్యింది. ఈ చిత్రానుద్దేశించి దర్శకుడు శంకర్ మీడియాతో మాట్లాడారు. 'మరో ఆరునెలల్లో 'ఇండియన్ 3' పనులు పూర్తవుతాయి. ఆ సినిమాకు సంబంధించిన భారీ వీఎఫ్‌ఎక్స్ వర్క్స్ పెండింగ్‌లో ఉన్నాయి. కొన్ని కీలక సన్నివేశాలు చిత్రీకరించాల్సివుంది' అని అన్నారు. 1996లో విడుదలైన 'భారతీయుడు'కు సీక్వెల్స్‌గా 2, 3 భాగాలు సిద్ధమయ్యాయి. రెండో పార్టులో సిద్ధార్థ్, రకుల్‌ప్రీత్‌సింగ్, ఎస్‌జే సూర్య, బాబీ సింహా, వివేక్, ప్రియా భవానీశంకర్, సముద్రఖని కీలకపాత్రలు పోషించారు.

ఓటీటీలో 'సూక్ష్మదర్శిని'

మలయాళ హిట్‌మూవీ 'సూక్ష్మదర్శిని' హాట్‌స్టార్‌లో తెలుగు డబ్బింగ్ వెర్షన్ అందుబాటులోకి వచ్చింది. సినిమా ఆద్యంతం ఉత్కంఠభరితంగా సాగుతూ ఆఖరున వచ్చే అద్భుతమైన ట్విస్టులతో ప్రేక్షకులను అలరిస్తుంది. ఈ సినిమాకు దర్శకుడు ఎంసి జితిన్. ప్రముఖ మలయాళ నటులు నజరియా, బసిల్‌జోసెఫ్ వంటి వారు ప్రధాన పాత్రల్లో నటించి అలరించారు. 'ఇరుగుపొరుగు వారు మనతో కలిసి ఉంటే మంచిదే. అలాగే వాళ్లు మనల్ని ప్రత్యేకంగా గమనిస్తున్నారో లేదో కూడా తెలుసుకోవాలి. అప్పుడే మనల్ని ఏ సూక్ష్మదర్శిని ఏమీ చేయదు' అనే ఇతివృత్తంతో కథ సాగుతుంది. కథతో పాటు స్క్రీన్‌ప్లే కూడా అంతే వైవిధ్యంగా నడుస్తుంది.

'బ్రహ్మా ఆనందం' టీజర్ విడుదల

తండ్రీ కొడుకులైన బ్రహ్మానందం, రాజా గౌతమ్ తెరపై తాత, మనవడుగా సందడి చేయనున్నారు. 'బ్రహ్మా ఆనందం' పేరుతో రూపొందుతున్న ఓ సినిమాలో ఈ ఇద్దరూ కలిసి నటిస్తున్నారు. స్వధర్మ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై రాహుల్ యాదవ్ నక్కా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమాతో ఆర్.వి.ఎస్.నిఖిల్ దర్శకుడిగా పరిచయం కానున్నారు. ఫిబ్రవరి 14న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. తాజాగా ఈ చిత్రం టీజర్ రిలీజ్ ఈవెంట్ జరిగింది. ఈ సందర్భంగా గౌతమ్ మాట్లాడుతూ ఈ సినిమా తనకు ఎంతో ప్రత్యేకమన్నారు. తన తండ్రితో కలిసి కామెడీ చేయడం సవాలుగా అనిపించిందన్నారు. బ్రహ్మానందం మాట్లాడుతూ 'నిర్మాతలు ఎక్కడా రాజీ పడకుండా దీన్ని నిర్మించార'న్నారు. 'ఈ సినిమా దర్శకుడు ఆర్.వి.ఎస్.నిఖిల్ నేను అంగీకరిస్తేనే ఈ సినిమా తెరకెక్కిస్తానని చెప్పారు. నేను తాత, మా కుమారుడు మనవడు అంటే కొత్తగా ఉందనుకున్నాను. వెన్నెల కిశోర్‌ను చూస్తేనే నవ్వు వచ్చేది. ఈ సినిమాలో రాజీవ్ కనకాల, తనికెళ్ల భరణి, రఘుబాబు వంటి నటులెందరో ఉన్నారు. హీరోయిన్ దివిజ తన పాత్రలో జీవించింది' అని చెప్పారు.

ధృవ్ షోరే, యశ్ రాథోడ్ సెంచరీలు

- విజయ్ హజారే టోర్నీ ఫైనల్‌కు విదర్భ
- సెమీస్‌లో మహారాష్ట్రపై 69 పరుగుల తేడాతో గెలుపు

మహారాష్ట్రపై సెంచరీలతో కదం తొక్కిన ధృవ్ షోరే(114), యశ్ రాథోడ్(116)

వడోధర: విజయ్ హజారే వన్డే టోర్నమెంట్ ఫైనల్లోకి విదర్భ జట్టు దూసుకెళ్లింది. కోటాంబి స్టేడియంలో గురువారం జరిగిన రెండో సెమీఫైనల్లో విదర్భ జట్టు 69పరుగుల తేడాతో మహారాష్ట్రను చిత్తుచేసింది. టాస్ ఓడి తొలిగా బ్యాటింగ్‌కు దిగిన విదర్భ జట్టు 50ఓవర్లలో 3వికెట్ల నష్టానికి 380పరుగుల భారీస్కోర్‌ను నమోదు చేసింది. ఓపెనర్లు ధృవ్ షోరే(114), యశ్ రాథోడ్(116) సెంచరీలతో కదం తొక్కారు. భారీ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో మహారాష్ట్ర జట్టు నిర్ణీత ఓవర్లు పూర్తయ్యేసరికి 7వికెట్లు కోల్పోయి 311పరుగులే చేయగల్గింది. కులకర్ణి(90), అంకిత్(50) అర్ధసెంచరీలతో రాణించగా.. నికిల్ నాయక్(49) బ్యాటింగ్‌లో రాణించాడు. విదర్భ బౌలర్లు నీల్‌కండే, నఛికేట్ మూడేసి వికెట్లతో రాణించారు. అంతకుముందు బ్యాటింగ్‌కు దిగిన విదర్భ ఓపెనర్లు షోరే, రాథోడ్ సెంచరీలతో కదం తొక్కారు. వీరిద్దరూ తొలి వికెట్‌కు 224పరుగుల భారీ భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ఆ తర్వాత కెప్టెన్ కరణ్ నాయర్(88నాటౌట్; 44బంతుల్లో 9ఫోర్లు, 5సిక్సర్లు), జితేశ్ శర్మ(51; 33బంతుల్లో 3ఫోర్లు, 3సిక్సర్లు) ధనాధన్ ఇన్నింగ్స్‌తో చెలరేగారు. దీంతో ఆ జట్టు భారీస్కోర్‌ను నమోదు చేసింది. మహారాష్ట్ర బౌలర్లలో ముఖేశ్ చౌదరికి రెండు, బఛావ్‌కు ఒక వికెట్ దక్కాయి. బుధవారం జరిగిన తొలి సెమీస్‌లో కర్ణాటక జట్టు 5వికెట్ల తేడాతో హర్యానాను ఓడించి ఫైనల్‌కు చేరిన సంగతి తెలిసిందే. శనివారం జరిగే టైటిల్ పోరులో కర్ణాటకతో విదర్భ జట్టు తలపడనుంది.

మూడోరౌండ్‌కు సిన్నర్

ఆస్ట్రేలియన్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీ

మెల్‌బోర్న్: ఆస్ట్రేలియన్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీ పురుషుల సింగిల్స్‌లో టాప్‌సీడ్, ఇటలీకి చెందిన జెన్నిక్ సిన్నర్ హవా కొనసాగుతుంది. గురువారం జరిగిన రెండోరౌండ్ పోటీలో సిన్నర్ ఆస్ట్రేలియాకు చెందిన షూల్కేట్‌ను 4-6, 6-4, 6-1, 6-3తో చిత్తుచేశాడు. ఇక ఐదుసెట్ల హోరాహోరీ పోరులో 17వ సీడ్, అమెరికాకు చెందిన టఫీ అనూహ్యంగా రెండోరౌండ్‌లోనే ఓటమిపాలయ్యాడు. అన్‌సీడెడ్ మరోజస్మన్(హంగేరీ) 7-6(7-3), 4-6, 6-3, 4-6, 6-1తో టఫీని ఓడించాడు. ఇతర పోటీల్లో 4వ సీడ్, ఫ్రిట్జ్(అమెరికా) 6-2, 6-1, 6-0తో గారిన్(చిలీ)పై, 8వ సీడ్, డి మినర్(ఆస్ట్రేలియా) 6-2, 6-4, 6-3తో బోయర్(అమెరికా)ను చిత్తుచేసి ముందుకు దూసుకెళ్లారు. ఇక 16వ సీడ్ మసెట్టి(ఇటలీ) 7-6(7-3), 7-6(8-6), 6-2తో కెనడాకు చెందిన షపొవలోవ్‌ను, 21వ సీడ్ షెల్టన్(అమెరికా) 6-3, 6-3, 6-7(4-7), 6-4తో కారెనో(స్పెయిన్)ను చిత్తుచేసి మూడోరౌండ్‌కు చేరారు.

రెండోరౌండ్‌కు చేరిన బాలాజీ-రైయాస్ (మెక్సికో)

మహిళల సింగిల్స్‌లో సీడెడ్ల ముందంజ..

మహిళల సింగిల్స్‌లో సీడెడ్ క్రీడాకారిణులు మూడోరౌండ్‌లోకి దూసుకెళ్లారు. గురువారం జరిగిన రెండోరౌండ్ పోటీల్లో 4వ సీడ్, పోలిని(ఇటలీ), అమెరికాకు చెందిన 10వ సీడ్ కోలిన్స్, 19వ సీడ్ కీస్‌తోపాటు 28వ సీడ్ స్విటోలినా(ఉక్రెయిన్) మూడోరౌండ్‌కు చేరారు. పోలిని 6-2, 6-3తో జరాజు(మెక్సికో)ను, కోలిన్స్ 7-6(7-4), 4-6, 6-2తో ఐవా(ఆస్ట్రేలియా)ను ఓడించారు. ఇక కీస్ 7-6(7-1), 2-6, 7-5తో రూసే(జర్మనీ)ను ఓడించారు. ఏకపక్షపోరులో స్విటోలినా 6-1, 6-4తో డొలెహైడే(అమెరికా)ను ఓడించింది.

పురుషుల డబుల్స్‌లో భారత నిరాశ..

పురుషుల డబుల్స్‌లో ముగ్గురు భారత జోడీలు ఓటమిపాలయ్యారు. ప్రశాంత్-నెడుంఛేజియన్ 2-6, 6-2తో బ్రెజిల్-ఫ్రాన్స్ జంట చేతిలో, బల్లిపల్లి(భారత్)-సెగ్మన్(అమెరికా) జంట 6-7(5-7), 1-6తో 6వ సీడ్ చేతిలో ఓటమిపాలయ్యారు. ఇక చంద్రశేఖర్(భారత్), డ్రెవ్‌జెస్కీ(పోలండ్) జంట 6-7(1-7), 6-2, 6-7(6-10)తో సిట్సిపాస్(గ్రీక్)- జుంహర్(బోస్నియా) చేతిలో పోరాడి ఓడారు. ఇక బాలాజీ-రైయాస్ (మెక్సికో) జంట 6-4, 6-3తో కజకిస్తాన్-ఫ్రాన్స్ జంటను చిత్తుచేసి రెండోరౌండ్‌కు చేరారు.

క్వార్టర్స్‌కు కిరణ్ జార్జి

ఇండియా ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీ

న్యూఢిల్లీ: ఇండియా ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీ పురుషుల సింగిల్స్ క్వార్టర్‌ఫైనల్లోకి కిరన్ జార్జి ప్రవేశించాడు. గురువారం జరిగిన ప్రి క్వార్టర్స్‌లో కిరణ్ జార్జి 22-20, 21-13తో అలెక్స్(ఫ్రాన్స్)ను వరుససెట్లలో చిత్తుచేశాడు. మరో పోటీలో 6వ సీడ్ నరోకా(జపాన్) 17-21, 15-21తో అనూహ్యంగా అన్‌సీడెడ్, సింగపూర్‌కు చెందిన యో-లెహ్ చేతిలో ఓటమిపాలయ్యాడు. మరో ప్రి క్వార్టర్‌ఫైనల్లో 3వ సీడ్, డెన్మార్క్‌ు చెందిన విక్టర్ అక్సెల్సన్ 21-11, 21-14తో జాన్సెన్(సింగపూర్)ను ఓడించాడు. ఇక పురుషుల డబుల్స్‌లో 7వ సీడ్ సాత్విక్-చిరాగ్ జంట 20-22, 21-14, 21-16తో జపాన్ జంటను ఓడించి క్వార్టర్స్‌కు చేరారు.

సింధు ముందుకు..

మహిళల సింగిల్స్‌లో పివి సింధు క్వార్టర్స్‌ఫైనల్లోకి దూసుకెళ్లింది. ప్రి క్వార్టర్స్‌లో సింధు 21-15, 21-13తో మనామీ సుజు(జపాన్)ను ఓడించింది.

క్వార్టర్‌ఫైనల్స్(సింగిల్స్)...	
పురుషులు..	మహిళలు..
కిరణ్ జార్జి × హంగ్‌యాన్	సే-అన్ × జియా-మిన్-యో
ఛౌ టిన్ చెన్ × ఛో-యు-లీ	పివి సింధు × మరిస్కా
కెన్-యు-హో × అక్సెల్సన్	యు-హన్ × ఫంగ్-జియా
ఛున్-హి-లిన్ × జొనాథన్ క్రిస్టీ	మియాజాకి × జి-హి-వాంగ్

భారత జట్టు బ్యాటింగ్ కోచ్‌గా సీతాన్షు కోటక్

ముంబయి: ఇంగ్లండ్‌తో తలపడే భారత టి20 జట్టుకు బ్యాటింగ్‌కు కోచ్‌గా సౌరాష్ట్రకు చెందిన సీతాన్షు కోటక్ ఎంపికయ్యాడు. భారత క్రికెట్ కంట్రోల్‌బోర్డు(బిసిసిఐ) గురువారం ఓ ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించింది. ఇంగ్లండ్‌తో ఐదు టి20ల సిరీస్ జనవరి 22నుంచి ఈడెన్ గార్డెన్స్‌లో జరిగే తొలి మ్యాచ్‌తో ప్రారంభం కానుంది.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68